ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

బుధవారం, ఆగస్టు 20, 2025

సంపుటి - 21 | సంచిక 336 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రం

### వేల కథనాలకు సరిసాటి ఓ చిత్రం

### ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంలో ఆలపాటి




**విజయవాడ, (నినాదం):** ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రమని.. వేల కథనాలకు సరిసాటి అని.. చరిత్రలో ఎన్నో చిత్రాలు ఇప్పటికీ మన మనసుల్లో పదిలంగా ఒదిగాయని, ఫొటో జర్నలిస్టులు భావితరాలకు ఫొటోల రూపంలో విలువైన విజ్ఞానాన్ని అందించే కార్యసాధకులని ఆంధ్రప్రదేశ్ సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అన్నారు. 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ (ఏపీపీజేఏ) ఆధ్వర్యంలో నగరంలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది.

వివరాలు 2లో..

## కాంగోలో కిరాతకం

### కత్తులు, గొడ్డళ్లతో 52మంది నరికివేత



ఆఫ్రికా దేశమైన కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన తిరుగుబాటు-దారులు రెచ్చిపోయారు. కత్తులు, గొడ్డళ్లతో 52 మందిని నరికి చంపేశారు. ఈవిషయాన్ని స్థానిక అధికారులు తెలిపారు. కాంగో దళాల చేతిలో ఓటమి పాలవడంతో రగిలిపోయిన అలైట్ డెమొక్రటిక్ ఫోర్సెస్ (ఏడీఎఫ్) సభ్యులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అక్కడి అధికారి తెలిపారు. బెని, లుబెరో ప్రాంతాల్లోని పౌరులపై ఏడీఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడినట్లు వెల్లడిరచారు. నిద్రపోతున్న ప్రజలను లేపి.. తాళ్లతో చేతులు కట్టి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారన్నారు.

వివరాలు 2లో..



## పేదరిక నిర్మూలనే

# పి-4 లక్ష్యం

### సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ఆకాంక్ష

### గివ్ బ్యాక్ అన్నది సమాజ నినాదం కావాలి

### ఎదిగిన వారు పేదలను పైకి తీసుకురావాలన్న కార్యక్రమం ఇది

### మంగళగిరిలో పి-4 కార్యక్రమాన్ని ప్రారంభించిన సిఎం చంద్రబాబు

*పేదరికాన్ని సమూలంగా, శాశ్వతంగా నిర్మూలించాలనే బలమైన లక్ష్యంతో పీ4 విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పీ4ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తొలిదశలో 15 లక్షల బంగారు కుటుంబాల ఎంపికపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. పీ4 (4) (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని మంగళగిరిలో చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. మార్గదర్శుల ఎంపికపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. పీ4 సంబంధిత మార్గదర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు.*

**అమరావతి (నినాదం):** సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు.పీ4 చాలామంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని కోరుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటుబాలను ఇప్పడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటుబాలను టార్గెట్‌గా పెట్టుకున్నామని... ఇది మానవతా ధృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనస్సున్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ అన్నారు. అప్పట్లో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచింది. ప్రపంచం లోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ నాల్గోస్థానానికి వచ్చింది. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి

▸▸వివరాలు 2లో

## సోషల్ మీడియాలో

# దుష్ప్రచారంపై కఠిన చర్యలు

### అవసరమైతే చట్టం తేవడానికి వెనకాడం

### వైసిపి దుర్మార్గపు ప్రచారాలను అడ్డుకుంటాం

### హోంమంత్రి వంగలపూడి అనిత



**అమరావతి, (నినాదం):** సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండిరగ్ కమిటీ ఏర్పాటు చేసి నిజానిజాలు పరిశీలిస్తాం అని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తే చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. అనంతరం బాధ్యులపై

▸▸వివరాలు 2లో

## శక్తి యాప్ మహిళలకు

# రక్షణ కవచం

### ఆపదలో ఉంటే శక్తి యాప్‌లో సహాయం కోరవచ్చు

### మహిళలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

### మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్. రాయపాటి శైలజ



**విజయవాడ, (నినాదం):** శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్. రాయపాటి శైలజ అన్నారు. విజయవాడ వన్ టౌన్ లోని కేబీఎన్ కళాశాలలో మంగళవారం 'మహిళల సంక్షేమం, భద్రత, రక్షణ, సాధికారతపై జిల్లా స్థాయి అవగాహన సమావేశం' జరిగింది. ఎన్టీయార్ జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారత సంస్థ, ఉమెన్స్ స్టడీ సెంటర్ కేబీఎన్ కళాశాల సహకారంతో నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ మహిళలు ఎటు వంటి ఆపదలో ఉన్నా శక్తి యాప్‌లో సహాయం కోరవచ్చన్నారు. మహిళలు, బాలికలు శక్తి యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. ఇటీవల సైబర్ నేరాలు అనే కొత్త ముప్పు పొంచి ఉందని, మహిళలు డిజిటల్ భద్రతా చైతన్యం పెంచుకోవాలన్నారు. అవసరమైన సమయంలో ప్రభుత్వ హెల్ప్ లైన్స్, చట్టపరమైన రక్షణను ఉపయోగించుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని, నకిలీ అకౌంట్లు

▸▸వివరాలు 2లో

## అమెరికా చట్టాల ఉల్లంఘన ఆరోపణలు

### ఆరువేల విద్యార్థి వీసాల రద్దు



**వాషింగ్టన్:** సుమారు 6,000కు పైగా విద్యార్థుల వీసాలను అమెరికా విదేశాంగశాఖ రద్దు చేసినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వలసచట్టం అమలు జాతీయ భద్రతా ఇబ్బందులను తగ్గించడం వంటి ప్రయత్నాల్లో భాగంగా వీసా రద్దు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. తీవ్రమైన నేరాలు, ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలు సహా అమెరికా చట్టాలను ఉల్లంఘించడం, ఎక్కువకాలం దేశంలో ఉండటం వంటి కారణాలతో ఈ వీసాలను

▸▸వివరాలు 2లో

## భారీ వర్షాలకు గోదావరికి...

# వరద ఉధృతి

### పాపికొండల విహార యాత్రకు అధికారుల బ్రేక్

### వాగులు, వంకలతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



వివరాలు 2లో..

*ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలోని దాదాపుగా అన్ని నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. అలాగే పాపికొండల విహార యాత్రను సైతం తాత్కాలికంగా నిలిపివేశారు. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు నదిలో వరద నీటి ప్రవాహం పెరుగుతుంది.*

**విజయవాడ, (నినాదం):** అల్లూరి జిల్లాలోని విలీన మండలాల్లో సైతం భారీగా వర్షం కురుస్తుంది. దీంతో ఆ ప్రాంతాల్లోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శబరి, గోదావరితోపాటు దాని ఉప నది శబరిలో సైతం నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. కూనవరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి నది ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలతో చింతూరు వద్ద శబరి నది ప్రమాదకరంగా మారింది. కూనవరం మండలం కొండ్రాజుపేట వద్ద కాజ్ వేపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. వరరామచంద్రాపురం మండలం అన్నవరం వాగు, జల్లివారి గూడెం వాగులు పొంగడంతో ఆ ప్రాంతాలోని రహదారులు మునిగాయి. ఇక చింతూరు మండలంలో సోకు లేరు వాగు పొంగడంతో.. వీఆర్ పురం మండలం వైపునకు రాకపోకలు నిలిచి పోయాయి. మరో వైపు భారీ వర్షాలు, వరద నీరు పోటెత్తడంతో.. కృష్ణా నదికి వరద ప్రవాహం

## ఇండియా కూటమి

# పోటీ అభ్యర్థి

### ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి

### ఉదయం సమావేశమై ఖరారు చేసిన విపక్ష నేతలు



**న్యూఢిల్లీ, (నినాదం):** ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి నిలపాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఈ మేరకు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన విశ్రాంత జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు. 2007 నుంచి 2011 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా సైతం ఆయన పని చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం

▸▸వివరాలు 2లో

## బ్రిటన్‌లో జాత్యహంకార దాడి

### ఇద్దరు సిక్కుల ఊచకోత



**లండన్, (నినాదం):** బ్రిటన్‌లో ఇద్దరు వ్యక్తులపై జాత్యహంకార దాడి ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడులకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. శిరోమణి అకాలీదళ్‌కు నాయకత్వం వహిస్తున్న సుఖ్‌బీర్ సింగ్ బాదల్ తెలిపిన వివరాల ప్రకారం.. యూకేలోని వోల్వర్‌హాంప్టన్ రైల్వేస్టేషన్ వద్ద

▸▸వివరాలు 2లో

## హైదరాబాద్‌లో

# మరో దుర్ఘటన

### వినాయక విగ్రహం తరలిస్తుండగా విద్యుత్ షాక్

### హైటెన్షన్ వైర్ తగలడంతో ఇద్దరు యువకుల దుర్మరణం



2


## కాళేశ్వరం కమిషన్‌పై

# హైకోర్టులో సవాల్

### నివేదికపై స్టే ఇవ్వాలని కెసిఆర్, హరీష్ రావు పిటిషన్లు

### త్వరలో అసెంబ్లీలో చర్చకు రానున్న సమయంలో పిటిషన్లు

### హైకోర్టుకు ఎక్కడంతో మరోమారు కాళేశ్వరంపై సర్వత్రా చర్చ



**హైదరాబాద్, (నినాదం):** కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను

▸▸వివరాలు 2లో

## వివేకా హత్య కేసును

# లోతుగా దర్యాప్తు చేయాలి

### సుప్రీంలో సునీత లాయర్ వాదన

### సునీత, ఆమె భర్త, సిబిఐ అధికారిపై కేసుల క్వాష్



**న్యూఢిల్లీ, (నినాదం):** వివేకా హత్య కేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం ఉందని వివేకా కుమార్తె సునీత లాయర్ సిద్ధార్థ లూథ్రా పేర్కొన్నారు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రావాల్సి ఉందన్నారు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని లూథ్రా కోర్టుకు వెల్లడిరచారు. సునీత దంపతులతోపాటు రాంసింగ్‌పైనా కుట్రపూరితంగా

▸▸వివరాలు 2లో

## శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచం

సృష్టించి అపవాదులు వేయడం, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు దుర్వినియోగం చేయడం వంటి పై అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు ప్రత్యేక రక్షణ కోసం 181 హెల్ప్ లైన్ ద్వారా తక్షణ సహాయం పొందాలని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. మహిళల భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చట్టాలు, కార్యక్రమాలు నిర్వహిస్తుందని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. ఇప్పటికీ అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరుగుతున్నాయని, వాటి నివారణకు క్షేత్రస్థాయి నుండి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆడపిల్లలు, మహిళలపై అన్యాయాలు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పది మందికిపైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో ఐసీసీ ఉండాలని డాక్టర్ రాయపాటి అన్నారు. పని ప్రదేశంలో మహిళా ఉద్యోగులు గౌరవంగా, భద్రంగా పని చేసే వాతావరణం కల్పించడం ఆయా సంస్థల యాజమాన్యల బాధ్యత అని తెలిపారు. మహిళల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. మహిళలు, బాలికల కష్ట సమయంలో సురక్షిత ఆశ్రయం, సహాయం పొందడానికి ఆశ్రయ గృహాలు, శక్తి సదన్ లు, సఖి సెంటర్లు, చైల్డ్ హోమ్స్ ఉపయోగపడుతున్నాయన్నారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ లో అన్ని సేవలు ఒకే చోట లభిస్తాయన్నారు. విద్యార్థులు తమ చదువు, లక్ష్యాలపై దృష్టి పెట్టాలని ప్రేరణనిచ్చారు. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, తాజాగా ప్రారంభించిన 'స్త్రీశక్తి పథకం' వాటిలో ముఖ్యమైనదన్నారు. అనంతరం వన్ స్టాప్ సెంటర్, మహిళ పథకాలపై అవగాహన పెంచేలా రూపొందించిన పోస్టర్ ను డాక్టర్ రాయపాటి శైలజ విడుదల చేశారు. కార్యక్రమంలో రాధాకుమారి, జిల్లా మహిళా,శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి షేక్ రుఖ్సానా సుల్తాన్ బేగమ్, మహిళా కమిషన్ కార్యదర్శి అనురాధ, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, కార్యదర్శి,ప్రతినిధి టీ–.శ్రీనివాస్, మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అమెరికా చట్టాల ఉల్లంఘన ఆరోపణలు

తిరస్కరించినట్లు సమాచారం. ఫాక్స్ న్యూస్ కథనం ప్రకారం.. స్టేట్ డిపార్ట్‌మెంట్ 6,000 కంటే ఎక్కువ మంది విద్యార్థుల వీసాలను రద్దు చేసిందని ఫాక్స్ న్యూస్ కథనాన్ని మేము ధృవీకరించాము. వాటిలో అధిక భాగం దాడి, దోపిడీ, మద్యం లేదా మాదకద్రవ్యాలను వినియోగించి వాహనాలు నడపడం (డియుఐ), ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం వంటివి ఉన్నాయి' అని ఆ అధికారి చెప్పారు. మొత్తం రద్దైన వీసాల్లో మూడిరట రెండొంతులు నేరాలకు సంబంధించినవని అన్నారు. ఆ 6,000 వీసాల్లో సుమారు 4,000 సందర్శకుల చట్టాన్ని ఉల్లంఘించాయని ఆ అధికారి తెలిపారు. ఉగ్రవాదం మరియు భద్రతా కారణాలకు సంబంధించిన ఇమ్మిగ్రేషన్ మరియు జాతీయ భద్రతా చట్టంలోని విభాగాన్ని ఉటంకిస్తూ.. స్వల్ప సంఖ్య అయినప్పటికీ గణనీయంగా 200 నుండి 300 మధ్య వీసాలు ఐఎన్ఏ 3బి కింద రద్దు చేసినట్లు– తెలిపారు. వీసాలు రద్దు చేయబడిన విద్యార్థులు ఏ దేశాలకు చెందినవారు, వారు ఇప్పటికీ అమెరికాలోనే ఉన్నారా అన్న వివరాలను ఆ అధికారి వెల్లడిరచలేదు.

## కాంగోలో తిరుగబాటు దారుల కిరాతకం

కాంగో: మెలియా గ్రామంలోనే దాదాపు 30 మంది ప్రాణాలు తీశారన్నారు. ఎనిమిది మంది మహిళలు, ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం 52 మంది ప్రాణాలు కోల్పోయినట్లు– వివరించారు. ఇళ్లకు కూడా నిప్పంటించారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల ఓ క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో తిరుగుబాటు దారులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇస్లామిక్ స్టేట్‌తో ముడిపడి ఉన్న తిరుగుబాటు– సంస్థ ఏడీఎఫ్. ఈ సంస్థ ఉగాండా, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. పౌరులే లక్ష్యంగా కొన్నేళ్లుగా దాడులకు పాల్పడుతోంది. 2013 నుంచి ఇప్పటివరకు దాదాపు 6వేల మందికి పైగా బలిగొన్నట్లు– నివేదికలు ఉన్నాయి. ఏడీఎఫ్‌పై అమెరికా, ఐరాస భద్రతామండలిలు ఆంక్షలు విధించాయి.

## బ్రిటన్‌లో జాత్యహంకార దాడి

ఈనెల 15న ఈ ఘటన జరిగింది. ఇద్దరు సిక్కు వ్యక్తులపై ముగ్గురు యువకులు దాడి చేశారు. ఈ జాత్యహంకార దాడిని తాను పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా యూకేలోని సిక్కు ప్రవాసుల భద్రత గురించి అధికార ప్రభుత్వం వద్ద లేవనెత్తాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను ఆయన కోరారు. బాధితులకు న్యాయం చేయాలని అక్కడి పోలీసులను అభ్యర్థించారు. ఇలాంటి ప్రవర్తనను సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనకు సంబంధించిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నామని, దీనిపై విచారణ కొనసాగుతుందన్నారు. అయితే, ఆ తర్వాత బెయిల్‌పై నిందితులు విడుదలైనట్లు– తెలుస్తోంది. యూకే ఎంపీ సురీనా బ్రాకెన్‌రిడ్జ్ కూడా ఈ దాడిని ఖండిరచారు. ఘటనకు సంబంధించిన నివేదికలను తనకు అందజేయాలని పోలీసులను ఆదేశించారు. ఈసందర్భంగా వోల్వర్‌హాంప్టన్‌లోని ప్రజలంతా ఐక్యంగా ఉండాలని ఎంపీ పిలుపునిచ్చారు.

## వివేకా హత్య కేసును లోతుగా దర్యాప్తు చేయాలి

కేసులు నమోదు చేశారని వివరించారు. వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. వివేకా కుమార్తె సునీతతోపాటు, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అప్పటి సీబీఐ విచారణాధికారి రాంసింగ్‌పై పెట్టిన కేసులను క్వాష్ చేస్తామని ధర్మాసనం పేర్కొంది. వివేకా కుమార్తె సునీత తరఫున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. అవినాష్ సహా ప్రధాన నిందితుల బెయిల్ రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు గడువు వల్లే దర్యాప్తు ముగించినట్లు– సీబీఐ చెబుతోందని లూథ్రా వివరించారు. దీంతో ఆ కేసులను సుప్రీంకోర్టు క్వాష్ చేసింది. సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. నిందితులను కాల పరిమితి లేకుండా జైలులో ఉంచడం మంచిది కాదు. కానీ.. హత్య తీరు చూస్తే నిందితులకు 2, 5 ఏళ్లు చాలా తక్కువే అనిపిస్తోంది. ఆధారాలు చెరిపేయడం, సాక్ష్యాధారాలు లేకుండా చేయడం నిరూపితమైంది. ముందు గుండెపోటు– అని.. తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేశారు. హత్య అని తెలియకుండా అన్ని విధాలా ప్రయత్నం చేశారు. అన్ని వివరాలు దర్యాప్తులో పూర్తిగా బయటపడ్డాయని ఎస్వీ రాజు కోర్టుకు వివరించారు. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదనలు వినిపిస్తూ..నిందితుడు శివశంకర్ రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు ఫొటోలతో సహా ఉన్నాయి. జైలుకెళ్లి అప్రూవర్ దస్తగిరిని బెదిరించినట్లు– సాక్ష్యాలున్నాయని పేర్కొన్నారు. ఇక ఈ కేసులో కోర్టు మరణశిక్ష విధించే అవకాశం కూడా ఉందని సీబీఐ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

## రామంతాపూర్ విద్యుత్ దుర్ఘటనపై హెచ్ఆర్‌సి సీరియస్

### నివేదిక సమర్పించాలని ఆదేశం

హైదరాబాద్: హైదరాబాద్ రామంతపూర్‌లో శ్రీ కృష్ణుని శోభాయాత్రలో రథానికి కరెంట్‌తీగలు తగిలి షాక్ కొట్టడంతో ఆరుగురు మృతి చెందిన ఘటనపై హ్యూమన్ రైట్స్ కమిషన్ సీరియస్ అయింది. సుమోటోగా కేసును స్వీకరించింది. హైదరాబాద్ రామంతపూర్‌లో కృష్ణ జన్మాష్టమి శోభ యాత్రలో ఆరుగురి ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర విషాదకరమని ఐఈ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనకు కారణం, అధికారుల నిర్లక్ష్యం, తక్షణ పరిష్కార చర్యలు, బాధితుల కుటుంబాలకు పరిహారం.. భద్రతా చర్యలపై సెప్టెంబర్ 22వ తేదీ లోపు సమగ్ర నివేదిక సమర్పించాలని సీఎండీకి ఆదేశాలు జారీ చేసింది. రామంతాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా రాత్రివేళ గోకుల్ నగర్ యాదవ సంఘం దగ్గర శోభాయాత్ర వేడుకలు నిర్వహించారు. ఈ యాత్ర గోకుల్ నగర్ యాదవ సంఘం నుంచి ప్రారంభమై ఓల్డ్ రామంతాపూర్, ఆర్టీసీ కాలనీ, శారదనగర్ మీదుగా సాగింది. రాత్రి 12.15 గంటలకు గోకుల్ నగర్ యాదవ సంఘానికి చేరే క్రమంలో రథాన్ని లాగే వెహికల్ మొరాయించింది. ఎంతకీ స్టార్ట్ అవ్వకపోవడంతో దగ్గరలోనే ఉంది కదా అని సుమారు15 మంది రథాన్ని మండపానికి లాగే ప్రయత్నం చేశారు.

# ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రం

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీ–లకు మొత్తం తొమ్మిది రాష్ట్రాల నుంచి స్పాట్ న్యూస్, జనరల్ కేటగిరీలో 552 ఫొటోలు రాగా 50 ఫొటోలకు బహుమతులు లభించాయి. వీటికి సంబంధించిన ఫొటోగ్రాఫర్లకు సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జర్నలిస్టు, ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ల ప్రతినిధులతో కలిసి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ తన బాల్యం నుంచి ఫొటోగ్రఫీ అంటే ప్రత్యేక ఆసక్తి అని.. ఫొటోగ్రఫీ పోటీ–ల్లో గెలుపొందిన ప్రతి చిత్రం స్ఫూర్తిదాయకం, సందేశాత్మకమని పేర్కొన్నారు. ప్రతి సందర్భంలోనూ ఓ ప్రత్యేక కోణం తారసపడుతుందని.. ఆ సందర్భాన్ని పదునైన ఆలోచనలతో పట్టు–కొని దృశ్య రూపం ఇవ్వడంలోనే ఫొటోగ్రాఫర్ల చతురత ఉంటు–ందన్నారు. ది టెర్రర్ ఆఫ్ ది వార్, ది వల్చర్ అండ్ ది లిటిల్ గర్ల్ వంటి ఫొటోలు సృష్టించిన సంచలనాన్ని వివరించారు. ఫొటోగ్రఫీ పోటీ–ల్లో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు– తెలిపారు. ప్రపంచ వ్యాప్త ఫొటోగ్రాఫర్ల ఐక్యతను, వారి ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా జరుపుకుంటు–న్న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం దోహదం చేస్తోందని సురేష్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ.. లోటుపాట్లు– ఉంటే సరిదిద్దడంలోనూ ఫొటో జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్నారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ఎన్నో వర్గాలు భాగస్వాములవుతున్నాయని.. ఈ క్రమంలో ఫొటో జర్నలిస్టులు కూడా కీలక భాగస్వాములే అని పేర్కొన్నారు. ఎంతో ఓపికతో నిబద్ధతతో ఫొటోగ్రాఫర్లు తీసిన చిత్రాలు మనిషి మెదళ్లను కదిలిస్తాయని, అంతటి మహత్తర శక్తి చిత్రానికి ఉంటు–ందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీ–ల్లో విజేతలుగా నిలిచిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు– కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన సీనియర్ జర్నలిస్టు పీవీ కృష్ణారావు, సీనియర్ ఫొటో జర్నలిస్టులు సీహెచ్‌వీ మస్తాన్, సీహెచ్ నారాయణరావు, ఐ అండ్ పీఆర్ శాఖలో సీనియర్ ఫొటోగ్రాఫర్‌గా సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న వీవీ ప్రసాద్‌లను సత్కరించారు.

# భారీ వర్షాలకు గోదావరికి వరద ఉధృతి

పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ స్పందించింది. దీంతో ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆ క్రమంలో కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అలాగే లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కోరింది. అందులోభాగంగా వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయ వద్దని సూచించింది. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులు జల కళను సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్‌ల నుంచి నీటిని ఉన్నతాధికారులు కిందికి విడుదల చేస్తున్నారు. ఆ క్రమంలో పలు జలాశయాల్లోని నీటి వివరాలు మంగళవారం అధికారులు వివరించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ వద్ద నీటి వరద ఉధృతి పెరుగుతొంది. ఉదయం 6.00 గంటలకు ప్రకాశం బ్యారేజీ నుంచి 3,22 000 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేసినట్లు– అధికారులు తెలిపారు. అలాగే కృష్ణ తూర్పు, పశ్చిమ కాలువలకు 3,837 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు– వివరించారు. ఇక బ్యారేజ్ వద్ద 10.5 అడుగుల నీటిమట్టాన్ని మెయింటైన్ చేస్తున్నట్లు– అధికారులు స్పష్టం చేశారు.

శ్రీశైలం జలాశయానికి మరోసారి వరద ఉధృతి పెరిగింది. దీంతో జలాశయం 10 రేడియల్ క్రస్ట్ గేట్లు–.. 12 అడుగులు మేర ఎత్తివేశారు. ఇన్ ఫ్లో: 3,73,024 క్యూసెక్కులు.. ఔట్ ఎఫ్లో : 3,70,158 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్దాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.70 అడుగుల వరకు నీరు చేరుకుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ: 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం: 197.4617 టీఎంసీలు ఉంది. అలాగే కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. కర్నూలు జిల్లాలోని సుంకేశుల డ్యామ్‌కు వరద నీరు భారీగా చేరుకుంది. దీంతో డ్యామ్‌లోని 20 గేట్లను అధికారులు ఎత్తివేశారు. ఇన్ ఎఫ్లో 1, 40, 00 క్యూసెక్కులు కాగా.. అవుట్ ఎఫ్లో 1, 36, 587 క్యూసెక్కులుగా ఉంది. డ్యామ్‌లో పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం 0. 8608 టీ–ఎంసీలు. ఇక కేసీ కెనాల్‌కు 2180 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు. ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్ట్ వద్ద క్రమంగా వరద ఉధృతి పెరుగుతోంది.

స్పిల్ వే వద్ద 31.680 మీ.. అలాగే అప్పర్ కాపర్ డ్యామ్ వద్ద 32.310మీ మేరకు నీటి మట్టం చేరింది. ఇక స్పిల్ వే ద్వారా 7,92,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. రాజమండ్రి సమీపంలోని ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరి నది వరద ప్రవాహం స్వల్పంగా పెరుగుతోంది. ఇప్పటికే 10.50 అడుగులకు నదిలో నీటిమట్టం పెరిగింది. దీంతో బ్యారేజ్‌లోని 175 గేట్లు– అధికారులు స్వల్పంగా ఎత్తారు. బ్యారేజ్ నుంచి 8.23 లక్షల క్యూసెక్కులు వరద నీరు దిగువకు విడుదల చేశారు. కర్నూలు జిల్లా మంత్రాలయంలోని తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తోంది. మంత్రాలయం ఆలయం సమీపంలోని గంగమ్మ గుడి మెట్ల మీద వరకు వరద నీటి ప్రవాహం వచ్చి చేరింది. దీంతో తుంగభద్రకు తరలి వచ్చిన భక్తులను శ్రీరాఘవేంద్ర స్వామి దేవాలయం అధికారులు అప్రమత్తం చేశారు. ఆ క్రమంలో తుంగభద్రలో నదిలోకి స్నానాలకు వెళ్లొద్దని భక్తులను శ్రీమఠం అధికారులు హెచ్చరించారు. అలాగే తుంగభద్ర నది వద్ద ప్రత్యేక సిబ్బందిని మంత్రాలయం మఠం అధికారులు ఏర్పాటు చేశారు.

# సోషల్ మీడియాలో దుష్ప్రచారంపై కఠిన చర్యలు


చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపానేతల్లో మార్పు రాలేదని అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత మీడియాలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలన్నారు. ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనే దానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసుకుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసని హోం మంత్రి అన్నారు. 14 నెలల కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు చేపట్టామని..

రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారామె. వీటిని చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలతో ఎదురుదాడి చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ వైసీపీపై హోంమంత్రి అనిత తీవ్ర విమర్శలు చేశారు. అబద్ధాలు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. వైసీపీ హయాంలోనూ అవే అవాస్తవాలను ప్రచారం చేశారని దుయ్యబట్టారు. ఉదయం లేచింది మొదలుకొని అమరావతి మునిగిపోయింది అని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో నిర్మాణాల వద్ద పునాదుల వద్ద కాస్త నీరు చేరవా అని ఆమె ప్రశ్నించారు. నెగెటివ్ యాంగిల్‌లో సోషల్ మీడియాలో ప్రొజెక్ట్ చేయడం దారుణమన్నారు. అమరావతి మహిళా రైతులు నాడు బయటకు వచ్చి పాదయాత్రలు చేసి అమరావతిని నిలబెట్టారని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ అమరావతిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారంటూ హోంమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మునిగిపోతుంది.. పొన్నూరు వైపు నీటిని డైవర్ట్ చేశారని అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని అనిత ఫైర్ అయ్యారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# పెట్రో, డీజిల్ పైపన్నులు ఎత్తేయాలి

**గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి - చేనేతపై 5శాతం జీఎస్టీ పూర్తిగా ఎత్తేయాలి - జీఎస్టీ కౌన్సిల్ భేటీ సందర్భంగా కెటిఆర్ బహిరంగ లేఖ**

**హైదరాబాద్:** ఈ నెల 20న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రానికి బహిరంగ లేఖ రాశారు. జీఎస్టీ స్లాబ్ రద్దు లేదా మార్పు అంటూ కేంద్రం గత వారం రోజులుగా ప్రచారం చేసుకుంటుంది. వీటి ద్వారానే ప్రజల జీవితాల్లో నిజమైన దీపావళి వస్తుంది అంటూ ప్రాపగాండ చేస్తుంది. గత పుష్కర కాలంగా లక్షల కోట్ల రూపాయలు పెంచిన పెట్రోల్, డీజిల్, ఎల్పిజి రేట్ల రూపంలో ప్రజల నుంచి దోచుకుంది. ఒక వైపు ప్రతి నెల వేలాది రూపాయాలు పెట్రోల్, ఎల్పిజి, డీజిల్ రూపంలో భారం మోపుతూ.. జీఎస్టి స్లాబ్ మార్పు వలన కేవలం పదుల రూపాయల భారం తగ్గిస్తామంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ధరల తగ్గింపుపైన చిత్తశుద్ధి ఉంటే.. దానికి ప్రాథమిక కారణమైన పెట్రో ధరలను తగ్గించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ తగ్గితే రవాణా భారం తగ్గి.. దాదాపు అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయి. పెట్రోల్, డీజిల్, ఎల్పిజిపైన పన్నులు తగ్గించి.. సెస్సులను పూర్తిగా ఎత్తివేసి మీ చిత్తశుద్ధి నిరూపించుకోండని అన్నారు. చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశం సందర్భంగా కొన్ని కీలకమైన ప్రజా సమస్యలను మీ దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో ఈ బహిరంగ లేఖ రాస్తున్నానని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర మంత్రిగా, ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రజల పక్షాన మా వాదనను వినిపించడం మా కర్తవ్యంగా భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేతన్నల సంక్షేమానికి కేసీఆర్ గారి నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇచ్చింది. ప్రజల అభిప్రాయాలను ఏ కోశానా పట్టించుకోని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై 5శాతం జీఎస్టీ విధించింది. చేనేత వస్త్రాలపై ఇప్పుడున్న 5 శాతం జీఎస్టీని కూడా పూర్తిగా రద్దు చేయాలని మరోసారి నేను బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాను.జీఎస్టీలోని 12 శాతం స్లాబ్‌ను రద్దు చేసి, పేద, మధ్యతరగతి ప్రజలకు ఏదో మేలు చేస్తున్నట్లు– కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇది ప్రజలను మభ్యపెట్టే మరో 'జుమ్లా' తప్ప మరొకటి కాదు. మొత్తం జీఎస్టీ పరిధిలోని 22 లక్షలకోట్లకు పైగా వచ్చే ఆదాయంలో ఈ 12 శాతం స్లాబ్ వాటా కేవలం 5 శాతం మాత్రమే. ఇంత నామమాత్రపు వాటా



ఉన్న స్లాబ్‌ను రద్దు చేసి,అందులోని వస్తువులను వేరే స్లాబుల్లోకి మార్చి దేశ ప్రజలందరినీ ఉద్ధరించినట్లు మోడీ ప్రభుత్వం చెప్పుకోవడం హాస్యాస్పదంగా కనిపిస్తుంది. గత దశాబ్ద కాలంగా పాలు, పెరుగు, పప్పు, ఉప్పు లాంటి నిత్యావసరాలపై కూడా జీఎస్టీ విధించి సామాన్యుడి నడ్డి విరిచింది మీ బీజేపీ ప్రభుత్వం. ఇంతేకాదు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను అడ్డగోలుగా పెంచి లక్షల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపింది. ఈ పాపాలను కప్పిపుచ్చుకోవడానికే ఇప్పుడు స్లాబ్ రద్దు అంటూ లీకులు ఇస్తూ ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. గత పన్నెండేళ్లుగా బీజేపీ పాలనలో విపరీతంగా పెరిగిన ధరలతో దేశ ప్రజలు అల్లాడిపోతున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజల సంపదను లూటీ చేస్తున్న ఈ భారాన్ని తగ్గించకుండా, జీఎస్టీలో నామమాత్రపు మార్పులు చేయడంతో ప్రజలకు ఒరిగే ప్రయోజనం శూన్యం. పెంచిన పెట్రో, ఎల్పీజీ ధరలను తగ్గిస్తేనే రవాణా భారం తగ్గి ఆటోమెటిక్ గా ధరాభారం తగ్గుతుంది. ఇక పెట్రో ధరలను పన్ను రూపంలో కాకుండా సెస్సుల రూపంలో పెంచడం మీరు తీసుకున్న మరో అప్రజాస్వామిక నిర్ణయం అనడంలో ఎలాంటి సందేహం లేదు. పన్నుల రూపంలో పెంచితే వచ్చిన ఆదాయంలో రాష్ట్రాలకు వాటా ఇవ్వాల్సి వస్తుందన్న అక్కసుతో పెట్రో రేట్లను సెస్సుల రూపంలో పెంచి మీరు రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బకొట్టాలని చూశారు. బలమైన రాష్ట్రాలు ఉంటేనే బలమైన కేంద్రం ఉంటుందన్న సమాఖ్య స్ఫూర్తిని మరిచి మీరు వ్యవహరించారు. అందుకే పెట్రో, ఎల్పీజీ రేట్లను తక్షణమే తగ్గించడంతో పాటు సెస్సులను పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## పేదరిక నిర్మూలనే పి-4 లక్ష్యం

నరేంద్రమోదీ నాయకత్వంలో మూడో స్థానానికి రానుంది. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతీ ఏడాది రైతులకు రూ.20 వేల చొప్పున పెట్టుబడి సహాయం చేస్తున్నాం. కుటు–ంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. గ్యాస్ ధరలు పెరిగాయని మళ్లీ కొందరు క–టటె–ల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఒకప్పుడు ఆడబిడ్డలను చదివించే వారు కాదు. కాలేజీలు, ఉద్యోగాల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించాం. ఫలితంగా చదువుకునే ఆడవారి సంఖ్య పెరిగింది. ఇప్పుడు భర్తల కంటే భార్యలే ఎక్కువగా సంపాదిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు వెల్లడిరచారు.

## హైదరాబాద్‌లో మరో దుర్ఘటన

**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్ రామంతాపూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకుల్లో విషాదం మరువకముందే బండ్లగూడలో మరో ఘటన చోటుచేసుకున్నది. వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తుండగా విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతిచెందారు. కొందరు యువకులు భారీ వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో బండ్లగూడ వద్ద లంబోదరుడి విగ్రహానికి హై టెన్షన్ వైరు తరగలడంతో ట్రాక్టర్‌కు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిని అఖిల్ అనే యువకుడిని దవాఖానకు తరలించారు. మృతులను టోని (21), వికాస్ (20)గా గుర్తించారు. కరెంటు షాక్‌తో ట్రాక్టర్ –టైర్లు పూర్తిగా కాలిపోయాయి. దీంతో క్రేన్ సహాయంతో వినాయక విగ్రహాన్ని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా రథంపై శ్రీకృష్ణుడి ఉరేగింపు కోసం ప్రత్యేక రథాన్ని తయారు చేశారు. ఆదివారం రాత్రి స్థానిక వీధుల్లో యాదవ సంఘం భవనం నుంచి శ్రీకృష్ణుడి ఉరేగింపు చేపట్టారు. ఓవైపు వర్షం పడుతుండగా మరోవైపు భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుడి రథయాత్ర కొనసాగింది. ఉరేగింపు దాదాపు పూర్తయి తిరిగి రథాన్ని యాదవ సంఘ భవనం వద్ద పెట్టేందుకు వెళ్తుండగా రథాన్ని ముందుకు లాగుతున్న జీపు ఆగిపోయింది. మరో వంద అడుగుల దూరం ఉండటంతో చేతులతో తోస్తూ వెళ్లారు. మరో 50 అడుగుల దూరం ఉండగానే ఆకస్మాత్తుగా రథాన్ని లాగుతున్న వాళ్లు గట్టిగా అరుస్తూ కిందపడి పోయారు. అప్పటికే రథంపై ఉన్న వాళ్లు ఏం జరిగిందో అర్థం కాక పరుగులు పెట్టారు. వేలాడుతున్న విద్యుత్తు తీగ రథానికి తగిలి షాక్ కొట్టింది. దీంతో వెనుక నుంచి తోస్తున్న వాళ్లు 9 మంది అపస్మార స్థితిలో పడిపోయారు. వారిని రక్షించేందుకు స్థానికులు కొందరికి సీపీఆర్ కూడా చేసినా ఫలితం లేకుండాపోయింది. ఐదుగురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మరో నలుగురిని చికిత్స కోసం వివిధ దవాఖానాలకు తరలించారు.

## ఇండియా కూటమి పోటీ అభ్యర్థి

తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని మోదీ ప్రభుత్వంలోని పలువురు కేంద్ర మంత్రులు పిలుపునివ్వగా, ఇండియా కూటమి నీళ్లు చల్లింది. ఆ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తీసుకువచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాదికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఇండియా కూటమి సైతం ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన వ్యక్తినే ఎంపిక చేయాలని భావించింది. అందులోభాగంగా తెలంగాణకు చెందిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును ఎవరూ ఊహించని విధంగా తెరపైకి తీసుకు వచ్చింది. మంగళవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాల పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలపాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఇండియా కూటమి నుంచి డీఎంకే ఎంపీ తిరుచ్చి శివను రంగంలోకి దింపుతారంటూ ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ అకస్మాతుగా రాజీనామా చేశారు. అనారోగ్య కారణంగానే తాను ఈ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. కానీ ఆయనకు ఇంకా రెండేళ్లకు పైగా పదవి కాలం ఉన్నప్పటికీ ఎందుకు రాజీనామా చేశారంటూ మోదీ ప్రభుత్వంపై ఇండియా కూటమిలోని పలు రాజకీయ పార్టీల నేతలు విమర్శలు సంధించారు.

ఇక జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేయ డంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఇక ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో దిగుతారంటూ.. పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయినా చివరకు ఆ పదవి ప్రస్తుత మహా రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వరించింది. దీంతో ఆయన ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి పదవులకు వివిధ రాష్ట్రాల గవర్నర్లను ఎన్డీయే ఎంపిక చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రపతిగా ద్రౌపది ముర్మతోపాటు ఇటీవల ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ దన్‌ఖన్ సైతం ఈ పదవి చేపట్టేముందు గవర్నర్‌గా విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అలా గే సీపీ రాధాకృష్ణను సైతం మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఈ క్రమంలో దక్షిణాదికే చెందిన మాజీ సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం ద్వారా ఇండియా కూటమి అధికారఎన్‌డిఎకు షాక్ ఇచ్చింది.

## కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో సవాల్

పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విచారణకు నియమించింది. దాదాపు 16 నెలలు ఘోష్ కమిషన్.. నాటి ముఖ్యమంత్రి, అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు.. ఐఏఎస్, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందుకొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్ రావు, ఈటలను ప్రశ్నించి... వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. కమిషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టుకు వెళ్లారు. ఈ మేరకు ఇద్దరు హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ వేసిందని.. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ రకంగా ఉందని ఆరోపించారు. వీరి పిటిషన్లు 2025, ఆగస్ట్ 20న విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది. కేసీఆర్, హరీష్ రావు పిటిషన్లపై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందని ఉత్కంఠ నెలకొంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బారాజ్‌ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు– చేసిన సంగతి తెలిసిందే. 2024, మార్చి 14న జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పా–టైన ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ దాదాపు 15 నెలల పాటు విచారణ జరిపింది. వీటికి సంబంధించిన డీపీఆర్, డిజైన్లను పరిశీలించిన కమిషన్.. విజిలెన్స్ రిపోర్ట్ ఆధారంగా ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులను విచారించింది. విచారణలో భాగంగా అప్పటి సీఎం కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఇరిగేషన్ మినిస్టర్ హరీష్ రావును కూడా కమిషన్ విచారించింది. కాళేశ్వరం ఫైనల్ రిపోర్ట్ ప్రభుత్వానికి చేరడంతో అందులో ఏముందనే దానిపై ఉత్కంఠ నెలకొంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాపీ ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వానికి కోరగా.. అందుకు సర్కార్ నో చెప్పింది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టును నేరుగా అసెంబ్లీలోనే టేబుల్ చేసి చర్చ జరుపుతామని స్పష్టం చేసింది. ఈ తరుణంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై స్టే ఇవ్వాలని కోరుతూ కేసీఆర్, హరీష్ రావు కోర్టు మెట్లు ఎక్కడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## ఎన్నిక ఏదైనా పోటీకి సిద్దంగా ఉండాలి

### పార్టీ కార్యకర్తలకు బిజెపి అధ్యక్షుడు మాధవ్ పిలుపు

పార్వతీపురం:సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ.. పోటీ ఏదైనా భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పోటీ– చేసేందుకు సిద్ధమవ్వాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో మంగళవారం ఆయన పర్యటించారు. ముందుగా ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో మాధవ్ మాట్లాడారు. జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉగ్రవాద కార్యకలాపాలను అణచివేస్తుందని మాధవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ...విజయనగరంతో పాటు– అన్నమయ్య, సత్యసాయి జిల్లాల్లో ఉగ్రవాద కార్యకలాపాలు వెలుగు చూడడం ఆందోళన కలిగిస్తోంది. నిఘా వ్యవస్థలు మరింత జాగృతితో వ్యవహరించాలి. బోగస్ ఓటర్ల విషయంలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు ఆధారాలుంటే చూపాలి. లేదంటే ఆయన జాతికి క్షమాపణ చెప్పాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్తాం. కడప జిల్లాలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో జగన్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE, R. R. DISTRICT, AT: HAYATH NAGAR
O.S. No. 612 OF 2025
Between:
Emmidi Lakshmamma and others ..... Plaintiffs
AND
1.Thasildhar, Hayathnagar Mandal
2. All Concerned ....Defendants
To, All Concerned
It is hereby take notice that the plaintiff's herein have filed the above suit in the above mentioned court for declaration of legal heirs and successors of deceased Late Emmidi Beerappa who was died on 19-11-2022. The said matter is posted to 26-08-2025 for appearance of any objectionable persons. Therefore it hereby informed that if anybody having interest or claim on the legal heirs of said deceased person may appear in the above-mentioned court by 10: 30 A.M., either in person or through an advocate on the above-mentioned date. If you failed to appear before the court, the Hon'ble Court would be decided the matter in your absence.
(BY ORDER OF THE COURT)
BANDI NARESH
ADVOCATE
4-2-86, Old Road, Hayathnagar Ranga Reddy District Cell No. 9985771982

# ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**జిన్నారం/పటాన్‌చెరు, ఆగస్టు 19 (నినాదం):** నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్ చెరు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని.. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ పటాన్ చెరు వారి ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఫోటోగ్రాఫర్లకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అనిల్, ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, ప్రతినిధులు శంకర్, మహిపాల్ రెడ్డి, పవన్, సునీల్, అనిల్, సాగర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఇ), ముంబయి- 400051. రిజిస్టర్డ్ కార్యాలయం: కమర్షియల్‌జోన్, ఐటి పార్క్ టవర్-బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లీ రోడ్, పోరూర్ చెన్నై-600116, TN

**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) లోని నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తు (సెక్యూర్డ్ ఆస్తులు)లను SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకమీదట SMHFC గా రిఫర్ చేయబడును) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి SMHFC/ సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో వసూలు చేసుకొనేందుకు దిగువ తెలిపిన తేది మరియు సమయమున "ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు (లు) పేరు రుణ ఖాతా నెం. | ఆస్తుల వివరణ | రిజర్వు ధర : / ధరావత్తు సొమ్ము : | ఇ-వేలము తేది & సమయం | బయానా దాఖలు తేది |
|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం.605639511155302 1. మొహమ్మద్ అబ్దుల్ వహీద్ తండ్రి హలీమ్ అబ్దుల్ మొహమ్మద్, 2. ఫహీన్ సుల్తానా తండ్రి మన్సూర్ అహ్మద్ మొహమ్మద్ 3. ఆయుర్వేద కన్సల్టేషన్ సెంటర్ | వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో వరంగల్ సిటీ మరియు జిల్లా, గిర్మాజీపేట్, చార్‌బౌలి వద్ద 134 చ.గ.లు లేదా 112.02 చ.మీ.ల ఒక మొత్తం విస్తీర్ణము నుండి 67 చ.గ.లు లేదా 56/01 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి యొక్క అవిభాజ్యవాటాతో పాటుగా కామన్ ఏరియా మరియు బాల్కనీలు కలిపి 960 చ.అ.ల ఆర్‌సిసి పై కప్పుతో 1వ అంతస్తు ప్లింత్ ఏరియాతో మాత్రమే మరియు ఆర్‌సిసి పై కప్పు కలిగిన 1వ మరియు 2వ అంతస్తు నందు జిడబ్ల్యూఎంసి ఇ.నెం. 9-2-174 (పాతది) కరస్పాండింగ్ న్యూ నెం. 9-2-174/1, 9/197 (పాతది) గల ఒకటి మరియు రెండవ అంతస్తులకు మాత్రమే చెందిన ఆర్‌సిసి పై కప్పు కలిగిన ఇంటికి చెందిన ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశము, దక్షిణం: ఖాళీ ప్రదేశము, తూర్పు: మెట్లు, పడమర: ఖాళీ ప్రదేశము. | రూ. 30,70,000/- / రూ. 3,07,000/- | 20.09.2025 న ఉ.11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల వరకు | 19.09.2025 |
| 2. | రుణ ఖాతా నెం.607407510553318 1) పెర్యాల నిశీషా తండ్రి భర్త తిరుపతి రావు పొలినేని 2) పెర్యాల సందీప్ రావు తండ్రి పెర్యాల కాంతారావు 3) ఆర్ట్ ఇంటీరియర్ స్టూడియో | కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కరీంనగర్ పట్టణ ప్రాంతం కోతిరాంపూర్ (అలకపురి కాలనీ) వద్ద గల సర్వే నెం.848లో 256 చ.గ.లు లేదా 215 చ.మీ.ల విస్తీర్ణం భూమిలో ఖాళీ ప్లాట్ నెం.28 యావత్తు. సరిహద్దులు : తూర్పు : ప్లాట్ నెం.29, పడమర : పులి మధుసూదన్ రెడ్డి ప్లాట్ నెం.27, ఉత్తరం : 30' వెడల్పు రోడ్, దక్షిణం : ప్లాట్ నెం.17. | రూ. 40,30,000/- / రూ. 4,03,000/- | 20.09.2025 న ఉ.11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల వరకు | 19.09.2025 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్‌లో ఏర్పాటు చేసిన లింక్/వెబ్ సైట్ చిరునామా: (https://BidDeal.in and https://www.grihashakti.com/pdf/E-Auction.pdf)కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు గిరీష్ కుమార్, మొబైల్ నెం.9176914699, ఇ-మెయిల్ girish.kumar2@grihashakti.com మరియు శ్రీ నిలోయ్ దేయ్, మొబైల్ నెం.9920697801, ఇ-మెయిల్: Niloy.dey@grihashakti.com కు సంప్రదించవచ్చును.
ప్రదేశం: వరంగల్, కరీంనగర్, తెలంగాణ
తేది: 19.08.2025
సం/-
అధీకృత అధికారి,
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
**మహబూబ్‌నగర్-2 బ్రాంచ్-03501,**
పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదురుగా,
మహబూబ్‌నగర్ -509001, ఫోన్: 9490501008.

REF: 03501/SARFAESIA/SALE NOTICE/51922012/4/2025-26 DATE: 14-08-2025

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6)**

దిగువవారికి: రుణగ్రహీత: మెస్సర్స్ వేదాంత కాస్మెస్యూటికల్స్, ప్లాట్ నెం. 13, రోడ్ నెం. 18, 5-3-60/1, గౌతమి నగర్, వనస్థలీపురం, హైదరాబాద్-500070, తెలంగాణ. బుద్దిరాజు వెంకట వినయ రవి తేజ, ప్లాట్ నెం. 13, రోడ్ నెం. 18, 5-3-60/1, గౌతమి నగర్, వనస్థలీపురం, హైదరాబాద్-500070, తెలంగాణ. బుద్దిరాజు వినూకాంత్, ప్లాట్ నెం. 13, రోడ్ నెం. 18, 5-3-60/1, గౌతమి నగర్, వనస్థలీపురం, హైదరాబాద్-500070, తెలంగాణ. శ్రీమతిసూర్యకాంత రత్న భర్త బి గురు ప్రసాద్, ప్లాట్ నెం. 13, రోడ్ నెం. 18, 5-3-60/1, గౌతమి నగర్, వనస్థలీపురం, హైదరాబాద్-500070, తెలంగాణ. హామీదారులు: బి గురుప్రసాద్, ప్లాట్ నెం. 13, రోడ్ నెం. 18, 5-3-60/1, గౌతమి నగర్, వనస్థలీపురం, హైదరాబాద్-500070, తెలంగాణ.
సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీ బుద్దిరాజు గురుప్రసాద్‌కు చెందిన ఆస్తి అమ్మకము.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 03501 - మహబూబ్‌నగర్ -2 (పూర్వము ఆంధ్రా బ్యాంకు), జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదురుగా, మహబూబ్‌నగర్-509001 వారు తేది: 06.07.2022 తో డిమాండ్ నోటీస్ జారీ చేసి నిర్ణీత గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను తేది: 18.10.2022న స్వాధీనం చేసుకోవడమైనది.
సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనముగా స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.
ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

**ఆస్తి యొక్క షెడ్యూల్**
శ్రీ బుద్దిరాజు గురుప్రసాద్ యజమానిగా ఉన్న రంగారెడ్డి జిల్లా, ఎల్ బి నగర్ మున్సిపాలిటీ, హయత్‌నగర్, సాహెబ్ నగర కలాన్‌గ్రా।।, గౌతమి నగర్ కాలనీ, బ్లాక్ నెం. 3, వార్డు నెం. 5, సర్వే నెం. 233లో ఉన్న 242 చ।।గ।।ల విస్తీర్ణములోని ఖాళీ నివాస ప్లాట్ నెం. 106 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 25 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి భూమి, ఉత్తరం: ప్లాట్ నెం. 107, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు.
ప్రదేశం: మహబూబ్‌నగర్
తేది: 14.08.2025
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
మహబూబ్‌నగర్-2 (03501)
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# గుంతలమయంగా ప్రధాన రహదారి

**నరకయాతన పడుతున్న విద్యార్థులు**
**ఆవేదన వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు**
**పట్టించుకోని అధికారులు**





**దమ్మపేట, ఆగస్టు 19(నినాదం):** మండల కేంద్రంలోని మల్లారం కాలనీకి వెళ్లే రోడ్డు పెద్ద పెద్ద గుంతలతో బురదమయంగా మారిందని ఆ రోడ్డున నడవాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం జోరు వాన సైతం లెక్కచేయకుండా రోడ్డెక్కిన కాలనీ మహిళలు ప్రతిరోజు తమ పిల్లలు ఈ రోడ్డు మార్గంలోనే అనేక ఇబ్బందులు పడుతూ స్కూల్ కు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సమయంలో రాత్రిపూట ఏదైనా అవసరం నిమిత్తం సెంటర్ కి వెళ్లాలన్నా ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని వెళ్తున్నామని, కనీసం వీధి లైట్లు కూడా వెలగడం లేదని తమ గోడును వెల్లబుచ్చారు. ఎన్నోసార్లు తమ సమస్యను స్థానిక నాయకులకు, ప్రజా ప్రతినిధులకు చెప్పిన పట్టించుకోవడం లేదని, స్థానిక నాయకులు కేవలం ఫోటోలకే పరిమితం అయ్యారని గ్రామస్తులు మండిపడ్డారు. గత నెలలో మాకు దగ్గర్లో ఉన్న కార్పెంటర్ కాలనీ లోని ఒక బీటీ రోడ్డుకు స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారని, అలాగే రెండు వారాల క్రితం ఇదే రోడ్డు మార్గంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మా కాలనీకి వచ్చారని, అప్పుడు వారి వెంట ఉన్న స్థానిక నాయకులు మా సమస్యను వారికి ఎందుకు వివరించలేదను ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక నాయకులకు మా సమస్య తెలియదా..? లేక మా కాలనీ పై వివక్షత చూపించారా..? అంటూ ప్రశ్నించారు. కనీసం ఈ రోడ్డు మార్గంలో వీధిలైట్లు కూడా లేవని కాలనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి మా కాలనీ రోడ్డు సమస్యను పరిష్కరించాలని మల్లారం ప్రజలు కోరారు.

**గుంతలమయంగా మండల ప్రధాన రహదారి.....**
మండల కేంద్రంలోని ఉన్న పలు రోడ్లు అధ్వానంగా



మారాయి. ప్రధానంగా స్థానిక జయలక్ష్మి టాకీస్ దగ్గర్లో ఉన్న బ్రిడ్జి వద్ద రోడ్డు పెద్ద పెద్ద గుంతలతో దర్శనమిస్తుంది. రోడ్డుపై ఎన్నిసార్లు మరమ్మత్తులు చేసినా ఎన్ని లక్షల రూపాయలు ఖర్చు చేసిన గుంతలు గుంతలు గానే ఉన్నాయని వాహనదారులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి మరమ్మతులు చేయాలని ఆదేశాల ఇచ్చినప్పటికీ కొందరు గుత్తేదారులు సొమ్ము చేసుకుంటున్నారే తప్ప పనిలో నాణ్యత కనిపించట్లేదని, తూతూ మంత్రంగా గుంతలు పూడ్చించి చేతులు దులుపుకుంటున్నారు. వర్షాలు పడటంతో మరలా గుంతలు బయటపడటం పట్ల గుత్తేదారుల పనితీరు కంటికి కొట్టొచ్చినట్లుగా కనపడుతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీకి వెళ్లే దారి భయంకరమైన మూలమలుపు వద్ద పెద్ద గుంతలు ఏర్పడి నిత్యం వందల సంఖ్యలో వాహనదారులు, పామాయిల్ గెలలు రవాణా చేసే వాహనదారులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్న చూసి చూడనట్టుగా అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కానీ పామాయిల్ అధికారులు కానీ స్పందించి గుంతలను పూడ్చి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# ఏటీఎం సెంటర్‌లో చోరీ

## ఘటన స్థలాన్ని పరిశీలించిన సీపీ సాయిచైతన్య



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 19 (నినాదం) :** నిజామాబాద్ నగరంలోని 3వ టౌన్ పరిధిలో గల చంద్రశేఖర్ కాలనీలో గల ఎస్ బిఐ ఏటీఎం సెంటర్ లో చోరి యత్నం జరిగింది. ఏటీఎంలో చోరి చేసేందుకు గుర్తు తెలియని వ్యక్తులు గ్యాస్ కట్టర్ లతో మంగళవారం తెల్లవారుజామున ఏటీఎం సెంటర్ లోకి ప్రవేశించారు. గ్యాస్ కట్టర్ లతో ఏటీఎం మిషన్ ను కట్ చేసేందుకు యత్నించగా ఏటీఎం అలరాం అలర్ట్ మేసెజ్ స్థానిక పోలీసులకు అందింది. దీంతో హుటాహుటిన పోలీసులు అక్కడికి చేరుకోగానే అగంతకులు వ్యాన్‌లో పరారీ అయ్యారు. సంబంధిత వ్యాన్ ను పాల్దా గ్రామ శివారులో వదిలేసి పారిపోయారు. పారిపోయిన అగంతకుల కోసం పోలీసు శాఖ ముమ్మరంగా తనిఖీలు చేపట్టింది. అంతర్ రాష్ట్ర ఏటీఎంల చోరి మూఠనే ఉంటుందనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. అయితే చోరి జరిగిన ఏటీఎంను నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య పరిశీలించారు. స్థానికంగా సీసీ కెమెరాల పుటేజిలను పరిశీలించారు. సీసీఎస్ టీం ద్వారా దొంగలను పట్టుకునేందుకు కేసు పరిశోధనకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలసు కమిషనర్ తో పాటు నగర సిఐ శ్రీనివాస్ రాజు, 3వ టౌన్ ఎస్సై హరిబాబు తదితరులున్నారు.

# ఈత చెట్ల పెంపకంతో కల్లు గీత కార్మికులకు ఉపాధి

## అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి



**చేవెళ్ల ఆగస్టు 19( నినాదం):** ఈత చెట్లు పెంపకం ద్వారా గీత కార్మికులకు ఉపాధి పెరుగుతుందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి వార్డులో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రైతు రవీందర్ గౌడ్ పొలంలో 500లకుపైగా ఈత, ఖర్జూర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నాటిన ఈత మొక్కలను సంరక్షించుకోవాలని సూచించారు. ఈత, ఖర్జూర మొక్కలతో ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. వన మహోత్సవం ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. ఆబ్కారి సీఐ శ్రీలత, ఎస్ఐలు ఖాజామోయినుద్దీన్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాసులు, చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు దర్శన్, వెంకట్ రెడ్డి, మల్లేష్, ఖలీమ్, సత్యనారాయణ, జంగయ్య, కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
(ఇంతకుముందు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా పిలువబడేది)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టీటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.
అధీకృత అధికారి చిరునామా: ఇం.నెం. 11-4-12/15, 2వ అంతస్తు, ఎస్‌బిఐ బిల్డింగ్, వైరా రోడ్, ఖమ్మం-507002.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించమని దిగువ పట్టికలో తెలిపిన రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని 19 ఆగస్టు, 2025న లాంఛనముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) సలీమ్ షేక్, తండ్రి: మౌలా సాహెబ్, వయస్సు: 46 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 7-26, సిద్దారం రోడ్, సత్తుపల్లి, ఖమ్మం (జిల్లా), పిన్ కోడ్: 507303, సెల్ నెం. 9133169950 ....రుణగ్రహీత నెం. 1. (2) షేక్ మౌలా బీ భర్త సలీమ్, వయస్సు: 43 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 7-26, సిద్దారం రోడ్, సత్తుపల్లి, ఖమ్మం (జిల్లా), పిన్ కోడ్: 507303 ...సహ-రుణగ్రహీత/హామీదారు నెం. 1. (3) షేక్ సైదులు, తండ్రి: అస్సాన్, వయస్సు: 37 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 7-26, సిద్దారం రోడ్, పాలవాడ, సత్తుపల్లి, ఖమ్మం (డి), పిన్ కోడ్: 507303, సెల్ నెం: 8985359490 ....సహ-రుణగ్రహీత/హామీదారు నెం. 2. | రూ. 39,99,546/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల తొంభై తొమ్మిది వేల ఐదు వందల నలభై ఆరు మాత్రమే) |

STPLITF2308270001 - స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి యజమాని పేరు: డాక్యుమెంట్ నెం. 1691/2023తో షేక్ సలీమ్. సబ్ రిజిస్ట్రార్ సత్తుపల్లి, ఖమ్మం జిల్లా, వేంసూర్ మం।।, మార్లపాడు గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 1751/1/ఇలో 168.00 చ।।గ।।లు లేదా దానికి సమానమైన 140.468 చ।।అ।।ల విస్తీర్ణములోని ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణ ప్లింత్ ఏరియా: 472.00 చ।।అ।।లు, ఆర్‌సిసి మొదటి అంతస్తు నిర్మాణ ప్లింత్ ఏరియా: 472.00 చ।।అ।।లు మరియు ఆర్‌సిసి టాయిలెట్ల నిర్మాణ ప్లింత్ ఏరియా: 30.00 చ।।అ।।లు, గ్రామపంచాయతీ వాటర్ పంప్ కనెక్షన్ యొక్క విద్యుత్ కనెక్షన్ సర్వీస్ నెం. 34302-01084, 34302-01234 గల నివాస ఖాళీ స్థలం ఇం.నెం. 1-61 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు వైపు: చర్చికి చెందిన భూమి, పడమర వైపు: వేంసూర్ నుండి విస్సన్న పేట వరకు ఆర్ & బి రోడ్డు (సత్తుపల్లి-విజయవాడ), ఉత్తరం వైపు: గంద్ర శ్రీనివాస్ రెడ్డి భూమి (135 అడుగులు), దక్షిణం వైపు: 8 అడుగుల వెడల్పు మార్గం (123 అడుగులు).

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.
ప్రదేశం: ఖమ్మం
తేది: 19.08.2025
సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,

# 108 ఆకస్మిక తనిఖీ

**జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించిన వైద్యాధికారి, వారి వైద్య బృందం**



**కీసర, ఆగస్టు 19, (నినాదం):** మేడ్చల్ జిల్లా, కీసర ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో ఉంటున్న కీసర 108 వాహనాన్ని మేడ్చల్ జిల్లా డిప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ డాక్టర్ సత్యవతి తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి ఆదేశానుసారంగా మేడ్చల్ జిల్లాలో ఉన్న అన్ని 108 వాహనాల తనిఖీ కార్యక్రమంలో భాగంగా కీసర 108 వాహనాన్ని ఆకస్మిక తనిఖీ చేసారు. వాహన పనితీరు సక్రమంగా ఉందా లేదా అని ఆమె ఆరా తీశారు, అలాగే 108 వాహనంలో వైద్య పరికరాలు అన్ని పని చేస్తున్నాయా లేదా అని పరిశీలించారు, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే వైద్య పరికరాలు ఏ.ఈ.డి (కార్డియాక్ అరెస్ట్ అయి, ఆగిన గుండెను షాక్ ఇచ్చి మరల కొట్టుకునేటట్లు చేసే పరికరం), సక్షన్ ఆపరేటర్ (శ్వాస నాళంలో శ్వాసకు అడ్డుగా ఉన్న ద్రవాలను తొలగించే పరికరం) మల్టిపుల్ పారా మానిటర్ (రోగి యొక్క నాడి వేగం, శ్వాస వేగం, బి.పి ని కొలిచే పరికరాలు) అంబు బ్యాగ్స్ (శ్వాస తీసుకోవటంలో బాగా ఇబ్బంది ఉన్నప్పుడు, శ్వాస ఆగి పోయినప్పుడు కృత్రిమంగా శ్వాస అందించే పరికరాలు) మొదలైన వైద్య పరికరాలు సక్రమంగా పని చేస్తున్నాయా లేదా అని, వారు అన్ని రకాల వైద్య పరికరాలను పరిశీలించి వాటి పనితీరును తెలుసుకున్నారు. కీసర 108 అంబులెన్స్ వాహనంలో అన్ని వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి, వాటి పనితీరు కూడా సమర్ధవంతంగా ఉంది అని వారు తెలిపారు. కీసర ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో మూడు 108 వాహనాలు కీసర, బండ్లగూడ, ఈ.సి.ఐ.ఎల్ వాహనాలు, తనిఖీ చేసినట్లు వారు తెలిపారు. 108 వాహన తనిఖీలు చేసి, సంతృప్తి పొందినట్టు వారు తెలిపారు. 108 అంబులెన్స్ వాహనాల్లో అన్ని వైద్య పరికరాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయి అని వారు సంతృప్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ సత్యవతి, కీసర ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్, మనుజ రెడ్డి, మేడ్చల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, మేడ్చల్ జిల్లా 108 కోఆర్డినేటర్ తిరుపతి, కీసర 108 సిబ్బంది ఈ.ఎం.టి. చిత్రం రవి, పైలట్ రాంబాబు, ఈ.సి.ఐ.ఎల్ 108 అంబులెన్స్ సిబ్బంది నాగరాజు, పైలట్ కామరాజు, బద్దగూడ 108 సిబ్బంది రాకేష్, పైలట్ వరప్రసాద్ పాల్గొన్నారు.

# పార్కలగండి ఆశ్రమ పాఠశాలలో ఇన్స్పైర్ ఇగ్నైట్ కార్యక్రమం



**దమ్మపేట, ఆగస్టు 19(నినాదం):** మండల పరిధిలోని పార్కలగండి బాలుర ఆశ్రమ పాఠశాలలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ చొరవతో విద్యార్థులకు విద్యతో పాటు విలువైన పరిజ్ఞానం, మెలుకువలు అందించే దిశగా ఇన్స్పైర్ ఇగ్నైట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ చంద్రమోహన్ పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విలువైన పరిజ్ఞానం మేధస్సును పెంపొందించే దిశగా స్థానిక ఎమ్మెల్యే చొరవతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో సామర్థ్యాన్ని పెంపుకుని మెలుకువలు నేర్చుకునేలా నిర్వహించే గొప్ప కార్యక్రమాని శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. విద్యలో కృషి సమయాన్ని సద్వినియోగం చేసుకొని లక్ష్యాన్ని సాధించాలని, చదువులోనే కాకుండా జీవితంలో కూడా ఆత్మవిశ్వాసం ఎంతో ప్రాముఖ్యమైనదని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు పెద్ద కలలు కనాలి వాటిని నెరవేర్చుకోవాలని విద్యార్థులను సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


# వేతనాలు అందక... ఆశాల 'నిరాశ'



**జవహర్‌నగర్, ఆగస్టు 19(నినాదం):** సకాలంలో ప్రభుత్వం వేతనాలు ఇవ్వకపోవడంతో ఆశాకార్యకర్తలు నిరాశను వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఆశా కార్యకర్తలకు వేతనాలు అందడంలేదని జవహర్ నగర్ కార్పొరేషన్ ప్రభుత్వ దవాఖానా ముందు మంగళవారం ఆశాలు నిరవధిక సమ్మె కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పిన మాటలు నీటిమూటలుగా మిగులుతున్నాయని ప్రభుత్వంపై దుమ్మెత్తిపోశారు. వెంటనే డిమాండ్లు నెరవేర్చాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.

# ముస్లింల ప్రార్థన కోసం

## ఎకరం ప్రభుత్వ భూమిని కేటాయింపు



**వైరా, ఆగస్టు 19 (నినాదం):** వైరా మున్సిపాలిటీ పరిధిలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ సమయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుటకు వారు ఎన్నాళ్ళ నుంచో సరైన ప్లేస్ లేక ఇబ్బందులు పడుతున్నారు. ముస్లిం సోదరులు అందరూ కలిసి శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, దృష్టికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, దృష్టికి తీసుకెళ్లడంతో మంగళవారం చెరువు బజార్ లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి పరిశీలించిన స్థలంలో ఏ అయితే ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉంటున్నాయో వాటన్నిటిని ఈ ప్రభుత్వ స్థలంలో నిర్మించి ఒక ఎకరం భూమిలో ముస్లిం సోదరులకు ఈద్గా కు కేటాయించడం జరిగింది. మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ సమక్షంలో స్థల పరిశీలించి ఈద్గాకు ఒక ఎకరం భూమి కేటాయించినారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, దాసరి దానియేలు, వేముల కృష్ణ ప్రసాద్, పమ్మి అశోక్, ఆది ఆనందరావు, షేక్ సొందు సాహెబ్, షేక్ బాబు జానీ, షేక్ కౌసర్, షేక్ మీరా, మరియు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టీటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని 18 ఆగస్టు, 2025న లాంఛనముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) కనక దుర్గ ఎంటర్‌ప్రైజెస్, ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ చింత సుమధుర, నివాసం: ఇం.నెం. 2-2-122/3, నాగోల్ చౌరస్తా, వెంకట రమణ కాలనీ, నాగోల్-500063, 9704231839. 2) సిహెచ్ సుమధుర, తండ్రి: చింత భువనేశ్వర రావ్, వయస్సు: 37 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. విల్లా నెం. 34, రుహానియా అపార్ట్‌మెంట్స్, భవ్య అల్లూరి మెడోస్ వైట్ ఫీల్డ్స్ రోడ్, శేరిలింగంపల్లి మం।।, కొండాపూర్, రంగారెడ్డి-500084. బి/ఓ: "కనక దుర్గ ఎంటర్‌ప్రైజెస్" యొక్క యజమాని, 2-2-122/3, వెంకట రమణ కాలనీ, నాగోల్, హైదరాబాద్-500068, 9704231839. 3) చింత మహాలక్ష్మి @అలియాస్ మహాలక్ష్మి చింత, భర్త: చింత భువనేశ్వర రావ్, వయస్సు: 64 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఇం.నెం. 34, భవ్య అల్లూరి మెడోస్ వైట్ ఫీల్డ్స్ రోడ్, శేరిలింగంపల్లి, కొండాపూర్, హైదరాబాద్-500084. చిరునామా-2: నివాసం: 12-5-28/29/2, విజయపురి కాలనీ, ఎస్‌బిఐ ఎదురుగా, సౌత్ లాల్లాగూడ, సికింద్రాబాద్-500017, బి/ఓ: "మెస్సర్స్ సాయి శ్రీ ఎంటర్‌ప్రైజెస్" యొక్క యజమాని, ఫ్లాట్ నెం. 202, రుహానియా అపార్ట్‌మెంట్స్, సెయింట్ ఆన్స్ స్కూల్ పక్కన, తార్నాక, సికింద్రాబాద్. 4) చింత భువనేశ్వర రావ్, తండ్రి: వెంకట భాస్కర రావ్, వయస్సు: 66 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 34, భవ్య అల్లూరి మెడోస్ వైట్ ఫీల్డ్స్ రోడ్, శేరిలింగంపల్లి, కొండాపూర్, రంగారెడ్డి-500084. బి/ఓ: "మెస్సర్స్ లాస్విస్ ఫార్మ" యొక్క యజమాని, ఇం.నెం. గ్రౌండ్ ఫ్లోర్, 1-57/160ఎ, శ్రీరాం నగర్ కాలనీ, కొండాపూర్, రంగారెడ్డి-500084, 9849845567. 5) చింత తిరుమల రావ్, తండ్రి: చింత వెంకట భాస్కర రావ్, వయస్సు: 69 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఫ్లాట్ నెం. డి-102, రుహానియా అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం. 9, సెయింట్ ఆన్స్ స్కూల్ పక్కన, తార్నాక, సికింద్రాబాద్-500017, 9246570092. 6) చింత సత్యలక్ష్మి, భర్త: చింత తిరుమల రావ్, వయస్సు: 66 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఫ్లాట్ నెం. డి-102, రుహానియా అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం. 9, తార్నాక, సికింద్రాబాద్-500017, 9247200082. 7) రొడ్డ రమా దేవి భర్త: రొడ్డ రామి రెడ్డి, వయస్సు: 58 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 13-13-94, పి & టి కాలనీ, గడ్డిఅన్నారం, సరూర్‌నగర్, రంగారెడ్డి-500060. ఓ/ఓ: "ఎస్ఇఓ అనలిస్ట్", మెస్సర్స్ గ్లోబల్ ఐ-మ్యాక్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇం.నెం. 9-118, మొదటి అంతస్తు, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, 9618216912, 9618421692 ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధవారసులు. | రూ. 29,90,273/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల తొంభై వేల రెండు వందల డెబ్బై మూడు మాత్రమే) |

BSRBGTF2102270003 - స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి యజమాని పేరు చింత మహాలక్ష్మి @ మహాలక్ష్మి చింత, చింత తిరుమల రావ్ & చింత సత్యలక్ష్మి, తనఖాపెట్టిన దస్తావేజు తేది: 01.03.2021, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 917/2021, మారేడ్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. ఐటం నెం. 1: చింత లక్ష్మి కి చెందియుండి సికింద్రాబాద్, తార్నాక వద్ద సర్వే నెం. 17లో మొత్తం భూమి విస్తీర్ణము 2962 చ।।గ।।లలో ప్లాట్ నెం. 7లో నిర్మించబడిన "రుహానియా అపార్ట్‌మెంట్స్" నందు మొత్తం భూమి నుండి 29.66 చ।।గ।।లు లేదా 24.8 చ।।మీ।।ల భూమి అవిభాజ్యవాటాతో పాటు ప్లింత్ ఏరియా 1068 చ।।అ।।ల విస్తీర్ణము, కామన్ ఏరియాలతో కలుపుకొని మరియు సెల్లార్‌లో నెం. 7 కలిగిన 100 చ।।అ।।ల ప్లింత్ ఏరియా ఒక కార్ పార్కింగ్ కలిగిన మొదటి అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. ఎఫ్-202 గల మున్సిపల్ నెం. 12-13-1236/ఎఫ్/202 యావదాస్తి. సరిహద్దులు: మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30 వెడల్పు రోడ్డు, ప్రస్తుతం: 30 వెడల్పు సిసి రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఆస్తి, ప్రస్తుతం: పొరుగువారి అపార్ట్‌మెంట్, తూర్పు: పొరుగువారి ఆస్తి, ప్రస్తుతం: పొరుగువారి అపార్ట్‌మెంట్, పడమర: 80 వెడల్పు రోడ్డు, ప్రస్తుతం: 80 వెడల్పు సిసి రోడ్డు, ఫ్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: స్టెయిర్ కేస్ మరియు ఫ్లాట్ నెం. ఎఫ్-201, ప్రస్తుతం: కారిడార్, దక్షిణం: 16 వెడల్పు ఖాళీ, ప్రస్తుతం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఫ్లాట్ నెం. జి-202, ప్రస్తుతం: ఖాళీ ప్రదేశం, పడమర: ఫ్లాట్ నెం. ఇ-202, ప్రస్తుతం: ప్రవేశము.
ఐటం నెం. 2: (చింత (1) చింత తిరుమల రావ్ మరియు (2) చింత సత్య లక్ష్మి): సికింద్రాబాద్, తార్నాక వద్ద సర్వే నెం. 17లో మొత్తం భూమి విస్తీర్ణము 2962 చ।।గ।।లలో ప్లాట్ నెం. 7లో నిర్మించబడిన "రుహానియా అపార్ట్‌మెంట్స్" నందు మొత్తం భూమి నుండి 29.66 చ।।గ।।లు లేదా 24.8 చ।।మీ।।ల భూమి అవిభాజ్యవాటా మరియు 1068 చ।।అ।।ల విస్తీర్ణము గల బిల్టప్ ఏరియా, కామన్ ఏరియాలతో కలుపుకొని గ్రౌండ్ ఫ్లోర్‌లోని నివాస ఫ్లాట్ నెం. డి-102 గల మున్సిపల్ నెం. 12-13-1236/డి/102 (పిటిఐఎన్ నెం. 1181220974) యావదాస్తి. సరిహద్దులు: మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: 80 వెడల్పు రోడ్డు, ఫ్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. డి-101, దక్షిణం: 16 వెడల్పు ఖాళీ, తూర్పు: ఫ్లాట్ నెం. ఇ-102, పడమర: 10-0 వెడల్పు ఖాళీ మరియు ఫ్లాట్ నెం. సి-102.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.
ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 19.08.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ప్రతి పాడి పశువుకు బీమా సౌకర్యం కల్పించాలి**

**ఇందిరా మహిళా డైయిరీపై**

**సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం, ప్రతినిధి ఆగస్టు19 (నినాదం):** పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్లో ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్‌పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారుకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాల్సి ఉంటుందని, పాడి పశువుల కొనుగోలు కోసం ఒక కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందని వారి సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు. పాడి పశువుల పంపిణీతో పాటు అవకాశం ఉన్న చోట ఉపాధి హామీ పథకం నిధులు వినియోగించుకుంటూ పశువుల షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఉన్న వాతావరణంకు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తూచా తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకుల వారీగా లబ్ధిదారుల కేటాయింపు, జాయింట్ ఖాతా ప్రారంభం నిర్దేశిత లక్ష్యం ప్రకారం పూర్తి కావాలని అన్నారు. పశువుల కొనుగోలు పూర్తయిన తర్వాత బ్యాంకు ఖాతా ద్వారా చెల్లింపులు చేయాలని, ప్రతి మండలంలో లబ్ధిదారులకు ఎక్కడి నుంచి పాడి పశువులు కొనుగోలు చేయాలి అనే అంశం ఫైనల్ చేయాలని అన్నారు. రాబోయే శుక్రవారం నుంచి పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కావాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాడి పశువులు ఫైనల్ చేయడానికి లబ్ధిదారులను కూడా తీసుకొని వెళ్ళాలని, వారి ఆమోదంతోనే తుది పశువుల ఎంపిక ఉంటుందని అన్నారు. ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. పాడి పశువుల కొనుగోలు 2 నుంచి 3 రోజులు పట్టే అవకాశం ఉన్నందున, అక్కడ వసతి సౌకర్యాలను ముందస్తుగానే ప్లాన్ చేసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు జియో ట్యాగ్ వేయాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని, కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఎస్సీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ పంటలకు మద్దతు ధర పెంపు

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు పంటను విక్రయించాలి**



**ఖమ్మం,ప్రతినిధి ఆగస్టు 19: (నినాదం):** భారత ప్రభుత్వం ఖరీఫ్ 2025-26 సీజన్ కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంచడం జరిగిందని, నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు తమ పంటను విక్రయించాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్వింటాకు వరి కామన్ గ్రేడ్ రూ. 2369, గ్రేడ్ ఏ రూ. 2389, జొన్నలు హైబ్రిడ్ రూ. 3699, మాల్దండి రూ. 3749, సజ్జలు రూ. 2775, రాగులు రూ. 4886, మొక్కజొన్న రూ. 2400, కందులు రూ. 8000, పెసర్లు రూ. 8768, మినుములు రూ. 7800, పల్లికాయ రూ. 7263, పొద్దు తిరుగుడు గింజలు రూ. 7721, సోయాబీన్ ఎల్లో రూ. 5328, నువ్వులు రూ. 9846, నైజర్ సీడ్ రూ. 9537, పత్తి పొడగాటి మధ్య రకం (29.5-30.5) రూ. 8110, మధ్య రకం (24.5- 25.5) రూ. 7710 రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మద్దతు ధర అంశాన్ని రైతులు గమనించి తమ పంట ఉత్పత్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని కనీస మద్దతు ధర పొందాలని, అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

# ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న విషజ్వరాలు

**పారిశుధ్యంపై దృష్టి పెట్టండి**

**బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి**

**వినతిపత్రం అందజేత**



**ఖమ్మం, ఆగస్ట్ 19(నినాదం):** ఖమ్మం జిల్లాలో విషజ్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వందల సంఖ్యలో జ్వర బాధితులు ఆస్పత్రులకు తరలించబడుతుండగా, గత పది రోజులలోనే 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం జిల్లావాసుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి విజయభాయ్ కి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో ఆయన జిల్లాలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను ప్రస్తావిస్తూ, భారీ వర్షాల ప్రభావంతో గ్రామాలు, పట్టణాల్లో మురుగు నీరు పేరుకుపోయి పారిశుద్ధ సమస్యలు అధికమయ్యాయని, దోమల ఉద్ధృతి పెరగడంతో ప్రజలు విషజ్వరాలు, వైరల్ జ్వరాలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే వందల సంఖ్యలో కేసులు నమోదు కావడం, పలువురి ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. ఈ సందర్భంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ పనులను అత్యవసరంగా చేపట్టడంతో పాటు దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రే కార్యక్రమాలు వెంటనే ప్రారంభించాల్సిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , మండల ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామాల వారీగా ప్రజలకు సేవలు అందించాలనీ, మందులు మరియు రక్తపరీక్షా సదుపాయాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ గత పది రోజుల వర్షాల కారణంగా జిల్లా అంతటా జలమునిగిన వాతావరణం ఏర్పడిందని, దాని ప్రభావం ఆరోగ్యరంగంపై తీవ్రంగా పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పరిస్థితిని గమనించి కఠిన చర్యలు తీసుకుంటే మరిన్ని ప్రాణ నష్టం జరగకుండా నివారించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు ఆందోళనలో ఉన్నప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయభాయ్ ఆధ్వర్యంలో తగిన చర్యలు త్వరితగతిన ప్రారంభమవుతాయని, ప్రజల ఆరోగ్య రక్షణ కోసం అధికారులు కృషి చేస్తారనే నమ్మకం ఉందని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బిజెపి నాయకులు గంటేల విద్యాసాగర్, అల్లిక అంజయ్య, నల్లగట్టు ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# మార్వాడి గో బ్యాక్..

**ఆగస్టు 20న హైదరాబాద్‌లో ఆవిర్భావం**

**డా. పిడమర్తి రవి ఆధ్వర్యంలో సభ**

**మాదిగ జేఏసీ నాగర్ కర్నూల్**

**జిల్లా అధ్యక్షుడు వంగూరి జయశంకర్**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 19 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో పెత్తనం ఎవరిది కాదు బతుకుదెరువు కోసం వచ్చి స్థానికులపై ఆధిపత్యం చెలాయించే వారికి చెక్ పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని కొత్త ఉద్యమానికి నాంది పలకను ందని. ఉత్తరాది మార్వాడీల పెత్తనాన్ని ప్రశ్నిస్తూ వారి చేత తెలుగు వ్యాపారులు ఎదుర్కొంటున్న దాడులపై గళమెత్తుతూ రాష్ట్రంలో మరో కొత్త ఉద్యమ శంఖారావ మోగనుందని వంగూరు జయశంకర్ అన్నారు. పానీ పూరి గో బ్యాక్ పేరుతో రూపొందిన ఈ సమస్త ఆవిర్భావ సభ ఈనెల 20న మధ్యాహ్నం రెండు గంటలకు హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరుగుతుందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నేత. తెలంగాణ సాధించిన ఉద్యమ వీరుడు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా పిడమర్తి రవి నాయకత్వంలో ఉద్యమం రూపుదిద్దుకోబోతుందని తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవానికి నాంది పలకబోతుందని ఆయన స్పష్టం చేశారు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాపార సంస్థలు ప్రజాసంఘాల నాయకులు తెలంగాణ వర్తక వర్గాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని వంగూరి జయశంకర్ పిలుపునిచ్చారు.

# యూరియాపై యుద్ధభేరి

**పార్లమెంట్ వద్ద నిరసన గళమెత్తిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**మద్దతు తెలిపిన కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్ర**



**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 19 (నినాదం):** కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరితో తెలంగాణకు యూరియా కేటాయింపులో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ ఆవరణలో నిరసన గళమెత్తారు. తెలంగాణకు చెందిన ఇతర కాంగ్రెస్ ఎంపీలతో కలిసి మా రాష్ట్రానికి యూరియా నిల్వలు కేటాయించండని మా రైతుల ఇబ్బందులు తీర్చండి అంటూ నినాదాలతో హోరెత్తించారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హాజరై వీరి నిరసనకు మద్దతు తెలిపారు. కేంద్రం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఇంకా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణకు సంబంధించిన ఎంపీలు పాల్గొన్నారు.

# 42 డివిజన్‌లో మేయర్ స్పెషల్ డ్రైవ్



**ఖమ్మం, ఆగష్టు 19(నినాదం):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో మేయర్ పునకొల్లు నీరజ స్థానిక కార్పొరేటర్ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి ఆధ్వర్యంలో వైరా రోడ్‌లోని 42 వా డివిజన్ డ్రైనేజీ లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్ , శానిటరీ సూపర్వైజర్,శానిటరీ ఇన్స్పెక్టర్,మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీ జంతర్ మంతర్‌లో నిరసనలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం, ఆగష్టు 19(నినాదం):** గ్రామీణ బ్యాంకులను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, ప్రైవేటీకరణ ఆపేయాలని అఖిల భారత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ లో కొనసాగిన నిరసన కార్యక్రమానికి..ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం హాజరై.. మద్దతు ప్రకటించారు. అండగా ఉంటామన్నారు. రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఈడబ్ల్యూఎస్ కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో కొనసాగుతున్న 36 గంటల నిరసన దీక్షకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై.. సంఘీభావం ప్రకటించారు. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**• జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి భాయ్**



**ఖమ్మం, ఆగష్టు 19(నినాదం):** ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి భాయ్ అన్నారు. మంగళవారం ఐ.డి.ఓ.సి. ప్రాంగణంలోని ప్రగతి మీటింగ్ హాల్‌లో జిల్లాలో రిజిస్టరైన అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల మేనేజింగ్ డైరెక్టర్లు, యజమానులకు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు, క్లినిక్స్, డయాగ్నొస్టిక్ సెంటర్లు, ఇన్ఫర్టిలిటి సెంటర్లు, అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్స్, క్లినికలు, డయాగ్నొస్టిక్ సెంటర్లు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు, ఆయుష్ క్లినిక్‌లతో పాటు ప్రైవేట్ డాక్టర్లు, డెంటిస్టులు, మరియు ప్రభుత్వ, ప్రైవేట్ , రేడియోలజిస్టులు, గైనకాలజిస్టులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2.00 లకు ఐ.డి.ఓ.సి. కాంప్లెక్స్ లోని ప్రగతి మీటింగ్ హాల్‌లో వైద్య సేవల చట్టాలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒరియేంటేషన్, అవగాహన సభ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి , ప్రోగ్రాం అధికారి డా.చందు నాయక్ తెలిపారు.

1.క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నియమాలు, నిబంధనలు, చర్యలు & శిక్షలు,

2.పిసి & పిఎన్‌డిటి యాక్ట్ 1994 రూల్స్ 1996,

3.MTP చట్టం 1971, 2021 & సర్రోగసీ చట్టం,

4.సీజనల్ వ్యాధులు మలేరియా (ఐడిఎస్పి) పోర్టల్,

5.ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో ABDM పోర్టల్ హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రేషన్ (హెచ్ఎఫ్ఆర్) మరియు హెల్త్ ప్రొఫెషనల్ రిజిస్ట్రేషన్ (హెచ్‌పిఆర్) లో సమాచార విలీనం,

6.వైద్య నిర్లక్ష్యం, అనైతిక పద్ధతులు,

7.అగ్నిమాపక భద్రత, బయో మెడికల్ & కాలుష్య నియంత్రణ బోర్డు సమస్యలు, సంబంధిత విభాగాలు మొదలైన అంశాలపై కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ మరియు జిల్లా రిజిస్టర్ అథారిటీ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు.

# ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

**డాగురెకు నివాళులర్పించిన ఫోటోగ్రాఫర్లు**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 19 (నినాదం):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ఫోటో గ్రాఫీ ఒక వ్యాపారం కాదు ఇది ఒక కల అని అన్నారు గతం లో ఫోటో గ్రాఫర్ లకు మంచి విలువ ఉండేవని నేడు ఫోటోగ్రాఫర్ లందరూ విలువలతో కూడిన జీవితం అలవారుచుకోవాలని సూచించారు. ఫోటోగ్రఫీ ఒక కళ దాంతోపాటు సమాజాన్ని ప్రతిబింబించే శక్తిగా మారిందని అన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో చేస్తున్న సేవలు సాంకేతిక మార్పులపై సభ్యులకు సమాజంలో ఎదురవుతున్న సవాళ్లు అవకాశాలపై విశ్లేషించారు. అనంతరం ఫోటో సృష్టికర్త డాగురె కు నివాళులు అర్పించి సీనియర్ ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి తాలూకా అధ్యక్షులు శ్రీకాంత్ కార్యదర్శి శివ కోశాధికారి సలామ్ మాజీ జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ గంధం ప్రసాద్ సభ్యులు సుధాకర్ రెడ్డి రఘు అజయ్ వీరేందర్ శ్రీనివాసులు సహదేవుడు రంజిత్ నాగరాజు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన



**ఖమ్మం, ఆగష్టు 19(నినాదం):** భారతీయ స్టేట్ బ్యాంక్ జిల్లా పరిషత్ శాఖ ఖమ్మం, ఆధ్వర్యంలో సైబర్ నేరల పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది. జిల్లా పరిషత్ ఆవరణలో లో కళాకారుల బృందంచే నాటకం మరియు ఆట పాటల రూపంలో ఖాతాదారులకు అవగాహనా కల్పించడం జరిగింది అనంతరం భారతీయ స్టేట్ బ్యాంక్, జిల్లా పరిషత్ శాఖ మేనేజర్ షైక్ ఇబ్రహీం గారు మాట్లాడుతు ప్రజలు సైబర్ నేరగాండ్ల తో జాగ్రత్తగ ఉండాలి అని అనుమానం వస్తే వెంటనే 1930 కాల్ చేసి తెలియజేయండి మరియు ఎస్‌బీఐ బ్యాంక్ లావాదేవీలు కొరకు 18001234 ద్వారా కావాసిన సమాచారం పొందవచ్చు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్‌బీఐ బ్యాంక్ అధికారులు, సిబ్బంది, జిల్లా పరిషత్ అధికారులు సిబ్బంది, మరియు ఖాతాదారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వీఆర్ఏలను యధాస్థానంలో కొనసాగించాలి

**మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు సబ్బని లత**




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 19 (నినాదం) :** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏలను యదాస్థానంలో కొనసాగించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు సబ్బని లత డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సబ్బని లత మాట్లాడుతూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏలను గత రెండు సంవత్సరాలుగా ఇంజినీరింగ్ సెక్షన్‌లోని గార్డెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న15 మంది వీఆర్ఏలను ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శానిటేషన్ సెక్షన్ మారుస్తూ ఆర్డర్ ఇవ్వడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో ఏ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాల్టీ లలో వీఆర్ఏ లను శానిటేషన్ సెక్షన్‌కు కేటాయించలేదని అలాంటి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌లో ఎందుకు కేటాయించారన్నారు. రెండు సంవత్సరాలుగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధ సెక్షన్ల లో 60 మంది వీఆర్ఏ లు విధులు నిర్వహిస్తున్న వారిలో 15 మంది మహిళా వీఆర్ఏలు గత రెండు సంవత్సరాలుగా ఇంజినీరింగ్ సెక్షన్ గార్డెన్స్ లో విధులు నిర్వహిస్తున్న వారిని అక్కడ గార్డెన్స్ లో విధులను ఖాలిగా ఉంచి 15 మందిని శానిటేషన్ సెక్షన్ లోకి ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించారు. 15 మంది వీఆర్ఏ లను యధాస్థానంలో నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (బిఎల్ టీయూ) జిల్లా కార్యదర్శి మేకల రాజేందర్, బిఎల్ టీయూ నగర అధ్యక్షులు అనిల్ కుమార్, మున్సిపల్ వీఆర్ఏ లు, ఎస్. మంజుల, దేవమ్మ నర్సు బాయి, సురేఖ, సాయిలు మిగతా మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# 24, 25న బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**తలసేమియా బాధితులకు ఆసరాగా రక్తదాన శిబిరం**

**దేశవ్యాప్తంగా లక్ష యూనిట్ల సేకరణకు శిబిరాల ఏర్పాటు**

**విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి అరుణ**




**ఖమ్మం, ప్రతినిధి ఆగస్టు 19 (నినాదం):** తలసేమియా బాధితులకు అండగా నిలిచేందుకు తమవంతు కర్తవ్యంగా ఈనెల 24, 25న ఖమ్మంలో బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు రాజయోగిని బ్రహ్మకుమారి అధిపతి ఖమ్మం ఇన్చార్జి బి. కె. అరుణ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి అరుణ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని, లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆపదలో ఉన్న బాధితులకు వినియోగించేలా మానవ సేవయే మాధవ సేవగా భావించి, తమ వంతు కర్తవ్యం గా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మంలోని కస్బా బజార్ రామాలయం టెంపుల్, కె ఎల్ ఎమ్ షోరూం సమీపంలో ఉన్న బ్రహ్మకుమారి సంస్థ కార్యాలయంలో ఈనెల 24, 25న మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సేకరించిన రక్తాన్ని తల సేమియా బాధితులకు, అదేవిధంగా ఆపదలో ఉన్న పేషెంట్లకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్తదానం చేసే దాతలకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందించటం జరుగుతుందన్నారు. మానవత దృక్పథంతో చేసే ఈ సామాజిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసే విధంగా రక్తాన్ని దానం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి గీత, బ్రహ్మకుమారి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**కార్తీక్ మృతికి సంతాపం తెలిపిన**

# బిఆర్ఎస్ నాయకులు




**ఖమ్మం, ఆగష్టు 19(నినాదం):** ఖమ్మం నగర పరిధిలోని గోపాలపురం 8వ డివిజన్ కాల్వకట్ట నందు ఇటీవల జరిగిన గొడవలో కార్తీక్ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు.రాకేష్ అనే వ్యక్తి చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకుని బిఆర్ఎస్ నాయకులు వారి ఇంటికి చేరుకొని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.గొడవకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని కోరారు. కార్తీక్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్, యూత్ అధ్యక్షులు దేవభక్తిని కిషోర్, ఎస్టి సెల్ అధ్యక్షులు సురేష్,బీసీవిభాగంనాయకులువీరేందర్,మనోజ్,రాము తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై దృష్టి సారించండి

**కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి ఆసుపత్రి భవనాలను ప్రారంభించండి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**



**ఖమ్మం, ఆగష్టు 19(నినాదం):** జోరుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అధికార యంత్రాంగం దీనిపై దృష్టి సారించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కోరారు. ప్రతి యేటా సీజనల్ వ్యాధుల బారీనపడి పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ఇప్పటికే కొణిజర్ల మండలంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు. వ్యాధులు ప్రబలుతున్న గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రుల్లో తగినన్ని మందులు సరఫరా చేయడంతో పాటు సిబ్బందిని నియమించాలని అవసరమైతే అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు సర్వం సిద్ధం కావాలని సురేష్ కోరారు. పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి సహా జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల ఆసుపత్రి భవనాలు నిర్మాణం పూర్తి చేసుకుని కాంట్రాక్టర్ అప్పగించినా ప్రారంభించడం లేదని శిథిల భవనాల్లో వైద్య సేవలను అందిస్తున్నారని ఆయన తెలిపారు. తక్షణం భవనాలను ప్రారంభించాలని ఆయన కోరారు. ఎడ తెగని వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా మెట్ట పంటలు దెబ్బతిన్నాయని నదులు, వాగులు, ఏర్ల పరివాహక ప్రాంతంలో పంట పొలాలు నీట మునిగాయని నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకునేందుకు పరిహారం ప్రకటించాలని సురేష్ డిమాండ్ చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పంటలను రక్షించుకునేందుకు ప్రతి గ్రామంలోనూ వ్యవసాయ అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి సూచనలు అందజేయాలని ఆయన కోరారు.

# పేదరిక నిర్మూలనే పి-4 లక్ష్యం


**సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ఆకాంక్ష**

**గివ్ బ్యాక్ అన్నది సమాజ నినాదం కావాలి**

**ఎదిగిన వారు పేదలను పైకి తీసుకురావాలన్న కార్యక్రమం ఇది**

**మంగళగిరిలో పి-4 కార్యక్రమాన్నిప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**అమరావతి, ఆగస్టు 19(నినాదం) :** పేదరికాన్ని సమూలంగా, శాశ్వతంగా నిర్మూలించాలనే బలమైన లక్ష్యంతో పీ4 విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పీ4ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కుంది. తొలిదశలో 15 లక్షల బంగారు కుటుం బాల ఎంపికపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. పీ4 (4) (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని మంగళగిరిలో చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. మార్గదర్శుల ఎంపికపై అధికారులు, ప్రజాప్రతి నిధులు ప్రత్యేక దృష్టి సారించారు. పీ4 సంబంధిత మార్గదర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినా దం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు.పీ4 చాలా మంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని కోరుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభిచానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటు-ంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటు-ంబాలను టార్గెట్‌గా పెట్టుకున్నామని... ఇది మానవతా ధృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... వీరీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే వీరికు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివ రించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనస్సున్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ అన్నారు. అప్పట్లో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ నాల్గోస్థానానికి వచ్చింది. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మూడో స్థానానికి రానుంది. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతీ ఏడాది



రైతులకు రూ.20 వేలచొప్పున పెట్టుబడి సహాయం చేస్తున్నాం. కుటు-ంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. గ్యాస్ ధరలు పెరిగాయని మళ్లీ కొందరు క-÷%-%టటె-ల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఒకప్పుడు ఆడబిడ్డలను చదివించే వారు కాదు. కాలేజీలు, ఉద్యోగాల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించాం. ఫలితంగా చదువుకునే ఆడవారి సంఖ్య పెరిగింది. ఇప్పుడు భర్తల కంటే భార్యలే ఎక్కువగా సంపాదిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు వెల్లడిరచారు.

# భారీ వర్షాలతో గోదావరికి వరద ఉధృతి

**పాపికొండల విహారయాత్రకు అధికారుల బ్రేక్**

**వాగులు,వంకలతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**



**విజయవాడ,ఆగస్టు 19(నినాదం) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలోని దాదాపుగా అన్ని నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహి స్తున్నాయి. అలాగే పాపికొండల విహార యాత్ర ను సైతం తాత్కాలికంగా నిలిపివేశారు. అల్పపీ డన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు నదిలో వరద నీటి ప్రవాహం పెరుగుతుంది. అల్లూరి జిల్లాలోని విలీన మండలాల్లో సైతం భారీగా వర్షం కురుస్తుంది. దీంతో ఆ ప్రాంతా ల్లోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహి స్తున్నాయి. శబరి, గోదావరితోపాటు- దాని ఉప నది శబరిలో సైతం నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. కూనవరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి నది ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలతో చింతూరు వద్ద శబరి నది ప్రమాదకరంగా మారింది. కూనవరం మండలం కొండ్రాజుపేట వద్ద కాజ్ వేపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. వరరామ చంద్రాపురం మండలం అన్నవరం వాగు, జల్లివారి గూడెం వాగులు పొంగడంతో ఆ ప్రాంతా లోని రహదారులు మునిగాయి. ఇక చింతూరు మండలంలో సోకు లేరు వాగు పొంగడంతో.. వీఆర్ పురం మండలం వైపునకు రాకపోకలు నిలిచి పోయాయి. మరో వైపు భారీ వర్షాలు, వరద నీరు పో-టె-త్తడంతో.. కృష్ణా నదికి వరద ప్రవాహం పెరుగుతోంది. ఈ నేప థ్యంలో ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ స్పందిం చింది. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద పరిస్థితి ఉధృ తంగా ఉంది. దీంతో మధ్యాహ్నం లోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. ప్రస్తుత ఇన్ ఔట్ 3.25 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమ త్తమైంది. ఆ క్రమంలో కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అలాగే లంక గ్రామ ప్రజలు అప్ర మత్తంగా ఉండాలి కోరింది. అందులో భాగంగా వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయ వద్దని సూచించింది. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులు జల కళను సంతరించు కున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాజెక్టల నుంచి నీటిని ఉన్నతాధికారులు కిందికి విడుదల చేస్తున్నారు. ఆ క్రమంలో పలు జలాశాయాల్లోని నీటి వివరాలు మంగళవారం అధికారులు వివరించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ వద్ద నీటి వరద ఉధృతి పెరుగుతొంది. ఉదయం 6.00 గంటలకు ప్రకాశం బ్యారేజీ నుంచి 3,22 000 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేసినట్లు- అధికారులు తెలిపారు. అలాగే కృష్ణ తూర్పు, పశ్చిమ కాలువలకు 3,837 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు- వివరించారు. ఇక బ్యారేజ్ వద్ద 10.5 అడుగుల నీటిమట్టాన్ని మెయింటెన్ చేస్తున్నట్లు- అధి కారులు స్పష్టం చేశారు. శ్రీశైలం జలాశ యానికి మరోసారి వరద ఉధృతి పెరిగింది. దీంతో జలాశయం 10 రేడియల్ క్రస్ట్ గేట్లు-.. 12 అడుగులు మేర ఎత్తివేశారు. ఇన్ ఫ్లో: 3,73,024 క్యూసెక్కులు.. ఔట్ లో : 3,70,158 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.70 అడుగుల వరకు నీరు చేరుకుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ: 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం: 197.4617 టీఎంసీలు ఉంది. అలాగే కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. కర్నూలు జిల్లాలోని సుంకేశుల డ్యామ్‌కు వరద నీరు భారీగా చేరుకుంది. దీంతో డ్యామ్‌లోని 20 గేట్లను అధికారులు ఎత్తివేశారు. 1, 40, 00 క్యూసెక్కులు కాగా.. అవుట్ 1, 36, 587 క్యూసెక్కులుగా ఉంది. డ్యామ్‌లో పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం 0. 8608 టీ-ఎంసీలు. ఇక కేసీ కెనాల్‌కు 2180 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు. ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్ట్ వద్ద క్రమంగా వరద ఉధృతి పెరుగు తోంది. స్పిల్ వే వద్ద 31.680 విరీ.. అలాగే అప్పర్ కాపర్ డ్యామ్ వద్ద 32.310విరీ మేరకు నీటి మట్టం చేరింది. ఇక స్పిల్ వే ద్వారా 7,92,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. రాజమండ్రి సవిరీపంలోని ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరి నది వరద ప్రవాహం స్వల్పంగా పెరుగుతోంది. ఇప్పటికే 10.50 అడుగులకు నదిలో నీటిమట్టం పెరిగింది. దీంతో బ్యారేజ్‌లోని 175 గేట్లు- అధికారులు స్వల్పంగా ఎత్తారు. బ్యారేజ్ నుంచి 8.23 లక్షల క్యూసెక్కులు వరద నీరు దిగువకు విడుదల చేశారు. కర్నూలు జిల్లా మంత్రాల యంలోని తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహి స్తోంది. మంత్రాలయం ఆలయం సవిరీపంలోని గంగమ్మ గుడి మెట్ల విరీద వరకు వరద నీటి ప్రవాహం వచ్చి చేరింది. దీంతో తుంగభద్రకు తరలి వచ్చిన భక్తులను శ్రీరాఘవేంద్ర స్వామి దేవాలయం అధికారులు అప్రమత్తం చేశారు. ఆ క్రమంలో తుంగభద్రలో నదిలోకి స్నానాలకు వెళ్లొద్దని భక్తులను శ్రీమఠం అధికారులు హెచ్చరించారు. అలాగే తుంగభద్ర నది వద్ద ప్రత్యేక సిబ్బందిని మంత్రాలయం మఠం అధికారులు ఏర్పాటు- చేశారు.

# శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచం

**ఆపదలో ఉంటే శక్తి యాప్‌లో సహాయం కోరవచ్చు**

**మహిళలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి**

**మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్.రాయపాటి శైలజ**




**విజయవాడ, ఆగస్టు 19(నినాదం) :** శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్. రాయపాటి శైలజ అన్నారు. విజయవాడ వన్ టౌన్ లోని కేబీఎన్ కళాశాలలో మంగళవారం 'మహిళల సంక్షేమం, భద్రత, రక్షణ మరియు సాధికారతపై జిల్లా స్థాయి అవగాహన సమావేశం' జరిగింది. ఎన్టీయార్ జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారత సంస్థ, ఉమెన్స్ స్టడీ సెంటర్ - కేబీఎన్ కళాశాల సహకారంతో నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ మహిళలు ఎటువంటి ఆపదలో ఉన్నా శక్తి యాప్ లో సహాయం కోరవచ్చన్నారు. మహిళలు, బాలికలు శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. ఇటీ-వల సైబర్ నేరాలు అనే కొత్త ముప్పు పొంచి ఉందని, మహిళలు డిజిటల్ భద్రతా చైతన్యం పెంచుకోవాలన్నారు. అవసర మైన సమయంలో ప్రభుత్వ హెల్ప్ లైన్స్, చట్టపరమైన రక్షణను ఉపయోగించుకోవాలన్నారు. సోషల్ విరీడియాలో మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని, నకిలీ అకౌంట్లు- సృష్టించి అపవాదులు వేయడం, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు దుర్వినియోగం చేయడం వంటి పై అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు ప్రత్యేక రక్షణ కోసం 181 హెల్ప్ లైన్ ద్వారా తక్షణ సహాయం పొందాలని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. మహిళల భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చట్టాలు, కార్యక్రమాలు నిర్వహిస్తుందని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. ఇప్పటికీ అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరుగు తున్నాయని, వాటి నివారణకు క్షేత్రస్థాయి నుండి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు-న్నామని తెలిపారు. ఆడపిల్లలు, మహిళలపై అన్యాయాలు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పది మందికిపైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో ఐసీసీ ఉండాలని డాక్టర్ రాయపాటి అన్నారు. పని ప్రదేశంలో మహిళా ఉద్యోగులు గౌరవంగా, భద్రంగా పనిచేసే వాతావరణం కల్పించడం ఆయా సంస్థల యాజమాన్యాల బాధ్యత అని తెలిపారు. మహిళల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. మహిళలు, బాలికల కష్ట సమయంలో సురక్షిత ఆశ్రయం, సహాయం పొందడానికి ఆశ్రయ గృహాలు, శక్తి సదన్ లు, సఖి సెంటర్లు, చైల్డ్ హోమ్స్ ఉపయోగపడుతున్నాయన్నారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ లో అన్ని సేవలు ఒకే చోట లభిస్తాయన్నారు. విద్యా ర్థులు తమ చదువు, లక్ష్యాలపై దృష్టి పెట్టాలని ప్రేరణనిచ్చారు. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, తాజాగా ప్రారంభించిన 'స్త్రీశక్తి పథకం' వాటిలో ముఖ్యమైనదన్నారు. అనంతరం వన్ స్టాప్ సెంటర్, మహిళ పథకాలపై అవగాహన పెంచేలా రూపొందించిన పోస్టర్ ను డాక్టర్ రాయపాటి శైలజ విడుదల చేశారు. కార్యక్రమంలో రాధాకుమారి, జిల్లా మహిళా,శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి షేక్ రుఖ్సానా సుల్తాన్ బేగమ్, మహిళా కమిషన్ కార్యదర్శి అనురాధ, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, కార్యదర్శి,ప్రతినిధి టీ-.శ్రీనివాస్, మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణమ్మ పరుగులు

**పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక జారీ**

**విజయవాడ, ఆగస్టు 19(నినాదం) :**
ఎగువ నుంచి చేరుతోన్న వరద నీటి కారణంగా ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణమ్మ పరుగులు తీస్తోంది. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.25 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరవచ్చని అధికారులు భావిస్తున్నారు. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం కనిపిస్తోంది. కృష్ణమ్మ ఉగ్రరూ పం దాల్చే అవకాశం ఉండడంతో.. ప్రభావిత జిల్లా అధికార యంత్రాం గం అప్రమత్తమైంది. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వాగులు.. కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో ప్రజలను హెచ్చరించారు. వాయుగుండం ప్రభావంతో గడచిన 24 గంటల్లో.. పాడేరులో 16 సెంమీ వర్షపాతం నమోదైంది. రాష్ట్రమంతటా ఇవాళ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు, అలాగే కోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తీరం వెంబడి ఈదురు గాలులు కొనసాగుతాయని పేర్కొంది. వాయువ్య బంగాళాఖాతంలో వాయు గుండం మంగళవారం మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా వద్ద తీరం దాట నుంది. ఈ క్రమంలో.. గడిచిన 24 గంటల్లో ఎపిలో కుండపోత వానలు కురిశాయి. నిన్న రాత్రి నుంచి వానలు తగ్గుముఖం పట్టినప్పటికీ.. ఈరోజు అక్కడక్కడ భారీ వానలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది.

## రాజమహేంద్రి వద్ద గోదావరి ఉరకలు

**పోటెత్తి ప్రవహిస్తున్న ఉపనదులు**

**రాజమండ్రి, ఆగస్టు 19(నినాదం) :**
ఎగువ ప్రాంతాల్లో నుండి చేరుతోన్న వరదకు గోదావరి ఉప్పొంగుతోంది. రాజమహేంద్రవరం వద్ద నది ఉరకలేస్తుంది. ధవళేశ్వరం వద్ద 10.5 అడుగుల నీటి మట్టం నమోదైంది. దీంతో అధికారులు డెల్టా కాల్వలకు 2,100 క్యూసెక్కులు, సముద్రంలోకి 8.23 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మరోవైపు ... భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి పెరిగింది. అక్కడ నీటిమట్టం 37.3 అడుగులకు చేరింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1.45 లక్షల క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 2 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమ ట్టం 1091 అడుగులకు గానూ.. ప్రస్తుతం 1089 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం 80.5 టీ-ఎంసీలకు గానూ.. ప్రస్తుతం 73.37 టీ-ఎంసీల నీరు ఉంది. ప్రధాన గేట్ల ద్వారా 1.73 లోల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. కోనసీ మలో వశిష్ఠ, వైనతేయ, గౌతమి, వృద్ధ గౌతమి నదీపాయలు పోటెత్తి ప్రవహిస్తున్నాయి. బూరుగులంక, అరిగెలవారిపేట, ఉడుముడి లంక, జి.పెదపూడిలంక, పెదమల్లంక, ఆనగారిలంక, అయోధ్యలంక, మర్రి మూల ప్రజలు మర పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి భారీగా ప్రవహిస్తోంది. స్పిల్‌వే ఎగు వన 31.68 మీటర్లు, దిగువన 23.07 మీటర్ల నీటిమట్టం ఉంది. 48 రేడియల్ గేట్ల ద్వారా 7,92,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రం

**వేల కథనాలకు సరిసాటి ఓ చిత్రం**

**ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంలో ఆలపాటి**

**విజయవాడ, ఆగస్టు 19(నినాదం) :** ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రమని.. వేల కథనాలకు సరిసాటి అని.. చరిత్రలో ఎన్నో చిత్రాలు ఇప్పటికీ మన మనసుల్లో పదిలంగా ఒదిగాయని, ఫొటో జర్నలిస్టులు భావితరాలకు ఫొటోల రూపంలో విలువైన విజ్ఞానాన్ని అందించే కార్యసాధకులని ఆంధ్రప్రదేశ్ సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అన్నారు. 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ (ఏపీపీజేఏ) ఆధ్వర్యంలో నగరంలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీ-లకు మొత్తం తొమ్మిది రాష్ట్రాల నుంచి స్పాట్ న్యూస్, జనరల్ కేటగిరీలో 552 ఫొటోలు రాగా 50 ఫొటోలకు బహుమతులు లభించాయి. వీటికి సంబంధించిన ఫొటోగ్రాఫర్లకు సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జర్నలిస్టు, ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ల ప్రతినిధులతో కలిసి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ తన బాల్యం నుంచి ఫొటోగ్రఫీ అంటే ప్రత్యేక ఆసక్తి అని.. ఫొటోగ్రఫీ పోటీ-ల్లో గెలుపొందిన ప్రతి చిత్రం స్ఫూర్తిదాయకం, సందేశాత్మకమని పేర్కొన్నారు. ప్రతి సందర్భంలోనూ ఓ ప్రత్యేక కోణం తారసపడుతుందని.. ఆ సందర్భాన్ని పదునైన ఆలోచనలతో పట్టు-కొని దృశ్య రూపం ఇవ్వడంలోనే ఫొటోగ్రాఫర్ల చతురత ఉంటు-ందన్నారు. ది టెర్రర్ ఆఫ్ ది వార్, ది వల్చర్ అండ్ ది లిటిల్ గర్ల్ వంటి ఫొటోలు సృష్టించిన సంచలనాన్ని వివరించారు. ఫొటోగ్రఫీ పోటీ-ల్లో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు- తెలిపారు. ప్రపంచ వ్యాప్త ఫొటోగ్రాఫర్ల ఐక్యతను, వారి ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా జరుపుకుంటు-న్న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం దోహదం చేస్తోందని సురేష్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లోనూ.. లోటుపాట్లు ఉంటే సరిదిద్దడంలోనూ ఫొటో జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్నారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ఎన్నో వర్గాలు భాగస్వాములవుతున్నాయని.. ఈ క్రమంలో ఫొటో జర్నలిస్టులు కూడా కీలక భాగస్వాములే అని పేర్కొన్నారు. ఎంతో ఓపికతో నిబద్ధతతో ఫొటోగ్రాఫర్లు తీసిన చిత్రాలు మనిషి మెదళ్లను కదిలిస్తాయని, అంతటి మహత్తర శక్తి చిత్రానికి ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీల్లో విజేతలుగా నిలిచిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన సీనియర్ జర్నలిస్టు పీవీ కృష్ణారావు, సీనియర్ ఫొటో జర్నలిస్టులు సీహెచ్‌వీ మస్తాన్, సీహెచ్ నారాయణరావు, ఐ అండ్ పీఆర్ శాఖలో సీనియర్ ఫొటోగ్రాఫర్‌గా సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న వీవీ ప్రసాద్‌లను సత్కరించారు.

# వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు

**మత్స్యకారులు వేటకు వెళ్లవద్దు**

**విశాఖ వాతావరణ కేంద్రం హెచ్చరిక**

**విశాఖపట్నం, ఆగస్టు 19(నినాదం) :** వాతావరణ పరిస్థితిపై విశాక తుపాను హెచ్చరిక కేంద్రం అధికారి కుమార్ కీలక సమాచారం ఇచ్చారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిందని చెప్పారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. మత్స్యకారులు సముద్రంలో వేటకి వెళ్లొద్దని హితవు చెప్పారు.వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని జగన్నాథ్ కుమార్ తెలిపారు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. అన్ని పోర్టులలోనూ మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందన్నారాయన. కోస్తా తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయని.. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. ఒరిస్సాలోని భవానీ పట్నానికి 90 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందన్నారు. ఈ వాయుగుండం దక్షిణ ఒరిస్సా, దక్షిణం చత్తీస్‌ఘడ్ మీదుగా ప్రయాణించి అల్ప పీడనముగా బలహీనపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జగన్నాథ్ తెలిపారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లోతట్టు- ప్రాంతాల ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లిన వారు చెట్ల కింద తలదాచుకోవద్దని సూచించారు. సురక్షితమైన ప్రాంతాల్లో ఉండాలన్నారు.

# సోషల్ మీడియా దుష్ప్రచారాలపై కఠిన చర్యలు

**అవసరమైతే చట్టం తేవడానికి వెనకాడం**

**వైసీపీ దుర్మార్గపు ప్రచారాలను అడ్డుకుంటాం**

**హోంమంత్రి వంగలపూడి అనిత**




**అమరావతి, ఆగస్టు 19(నినాదం) :** సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు- చేసి నిజానిజాలు పరిశీలిస్తాం అని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తే చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చ రించారు. అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపానేతల్లో మార్పు రాలేదని అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత మీడియాలో విషం చిమ్ముతున్నారని మండి పడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కొక్క ఇటు-కా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలన్నారు. ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసు కుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పు డు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసని హోం మంత్రి అన్నారు. 14 నెలల కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు చేపట్టా మని.. వీటిని చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలతో ఎదురుదాడి చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ వైసీపీపై హోంమంత్రి అనిత తీవ్ర విమర్శలు చేశారు.

# శ్రమజీవి నేస్తం 'పింగిళి'

**కార్మిక, కర్షకులే రమేశ్ బలం బలగం**

**ప్రజల మద్దతులో పాతికేండ్ల ప్రస్థానం**

**అన్ని వర్గాల సంక్షేమానికి విశేష కృషి**

**ప్రజాక్షేత్రంలో చక్కటి పేరు సంపాదించిన నేత**





**జమ్మికుంట, ఆగస్టు 19 (నినాదం) :** ప్రస్తుతం డబ్బుమయమైన రాజకీయ వ్యవస్థలో సామాన్య కార్యకర్తగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం పాతికేండ్ల మైలురాయికి చేరుకుని ముందుకు సాగుతోంది. ఈ రాజకీయ ప్రస్థానంలో ఆయన నీతి, నిజాయితీ, ప్రజలు, ప్రజాసేవనే నమ్ముకుని ముందుకు సాగుతున్నారు. అవినీతి ఎంగిలి అంటకుండా ప్రజాక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆ లీడర్ పింగిళి రమేశ్. రాజకీయాలకు అతీతంగా అందరి ఆదరణ పొందుతూ.. శ్రమ జీవి 'నేస్తం'గా ప్రజాజీవితంలో ఆయన చక్కటి ఆదరణ పొందారు. జమ్మికుంట మండలం విలాసాగర్ సర్పంచ్‌గా ప్రారంభమైన రమేశ్.. కరీంనగర్ డీసీసీబీ వైస్ చైర్మన్‌గా ప్రస్తుతం కొనసాగుతున్నారు. గ్రామ స్థాయి నేత నుంచి జిల్లా స్థాయి నాయకుడిగా ఎదిగిన బీసీ లీడర్ పింగిళి రమేశ్.. తను చేపట్టిన ప్రతి పదవిలో మార్క్ చూపించారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడిగా ప్రజల్లో చక్కటి గుర్తింపు పొందిన ఆయన..దివంగత నేత, మాజీ మంత్రి ముద్దసాని దామోదర్‌రెడ్డి ఆశీర్వాదంతో రాజకీయాల్లోకి వచ్చారు. 2001, ఆగస్టు20న విలాసాగర్ గ్రామ సర్పంచ్‌గా ప్రజల మద్దతుతో ఎన్నికయ్యారు. అనంతరం రకరకాల పదవులు చేపడుతూ.. ముందుకు సాగిన రమేశ్.. ప్రజల ఆత్మ'బంధువు'గానే కాక అజాతశత్రువుగా పేరు గాంచారు. 2010 ఉప ఎన్నికల సమయంలో కేసీఆర్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు.

### 'విలాసాగర్' ప్రజలకు రుణపడి ఉంటా

ఇన్నేళ్ల తన రాజకీయ ప్రస్థానంలో తనకు సహకరించిన విలాసాగర్ గ్రామ ప్రజలు, కార్మికులు, కర్షకులకు రుణపడి ఉంటానని పింగిళి రమేశ్ పేర్కొన్నారు. తాను భవిష్యత్తులో ఏ పదవిలో ఉన్నా విలాసాగర్‌వాసులకు సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యం వహించకుండా.. నిరంతరం అందుబాటులో ఉంటానని




వెల్లడించారు. కార్మికులు, కర్షకులే కాకుండా వ్యాపారస్తులు సైతం తనకు మద్దతు తెలుపుతూ.. సహకరించారని, తను ఈ స్థాయికి రావడంలో సహకరించి, తనను నిలబెట్టిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పింగిళి స్పష్టం చేశారు. నాప్కాబ్ ఇండియా చైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో కలిసి పనిచేయడం జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని రమేశ్ పేర్కొన్నారు.

### రమేశ్‌కు అన్ని వర్గాల ఆదరణ

కార్మిక, కర్షకులతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల్లో ఆదరణనూ పింగిళి రమేశ్ పొందారు. అందరినీ కలుపుకుని పోయే మనస్తత్వం కలిగిన ఆయన ప్రజాసేవలో .. ప్రతి రంగంలో తనదైన ముద్ర వేశారు. హమాలి కార్మిక సంఘం నాయకుడిగా, జమ్మికుంట ఏఎంసీ చైర్మన్‌గా, ప్రస్తుతం సహకర రంగంలో కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్‌గా నిత్యం ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తుండటం పింగిళి రమేశ్ నైజం అని చెప్పొచ్చు. ఆయన ప్రజాక్షేత్రంలో రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించా లని, ఆయన్ను పదవులు వరించి వస్తాయని ఆయన అనుచరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# కేంద్రం యూరియా రాజకీయం !

సంపాదకీయం

యూరియా కొరత,సరఫరాపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బిజెపినేతలు కూడా సమస్యను పరిష్కరించేందుకు సాయం చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు పొలాలు వదిలి క్యూలో నిలబడి పోరాటం చేస్తున్నారు. చాలాకాలం తరవాత మళ్లీ యూరియా కోసం క్యూలు కడుతున్నారు. ఇది స్థానిక బిజెపి నేతలకు కనిపించక పోవడం దారుణం. సమస్యలను తెలుసుకుని వారధిగా నిలవాల్సిన స్థానిక బిజెపి నేతలు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.వీరు ప్రజలకోసం పాలిస్తున్నారా లేక,విపక్ష పార్టీలను వేధించేందుకు పాలిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగానే చూడాలి. యూరియా కోసం పార్లమెంట్ ఎదుట రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్రం తీరు క్షంతవ్యం కాదు. ఇది రైతులను మోసించడమే తప్ప మరోటి కాదు. వ్యవసాయరంగంపై సరైన అవగాహన లేని పాలకుల తీరుకారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా ఎంత ఇచ్చాం..ఎంత అవసరం అన్నది కూడా తెలియ కుండా విమర్శలతో కాలం గడిపితే నష్టపోయేది రైతులే అని తెలుసుకోవాలి. రైతులకు అసవరమైన ఎరువులు,పురుగుమందులు, విత్తనాల కోసం రోడ్డెక్కకుండా చూడడం ప్రథమం. ఇవి కూడా చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలం గడిపస్తున్నారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని ఆరోపిస్తున్నారు. ఏటేటా ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి ముందు కార్యాచరణ అవసరం. రైతుల్లో చైతన్యం తీసుకుని రావాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్ధం చేయాలి. అలాగే సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టాలి. ఇవేవీ చేయకుండా యూరియా కోటాను ఈ మేరకు కుదించడం సరికాదు. కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాగలదు. ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. మరోవైపు ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తూ వస్తోంది. పర్యావరణం, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే. ఇందుకు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. కానీ అందుకు తగినకార్యాచర ఒకటి తయారు కావాలి. రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఇవేవి చేయకుండా అమ్మకాలపై ఆంక్షలు పెట్టడం సరికాదు. గతేడాది పదిశాతం కేటాయింపులు తగ్గించిందని ఎపి రైతులు వాపోతున్నారు. ఆంధ్రా రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా కూటమి నేతలు భారాన్ని రైతులపైకి నెట్టేసారు. కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగడం లేదు. వ్యవసాయ రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు, బిజెపి నేతలు, కేంద్రమంత్రులు చోద్యంచూస్తున్నారు. 2024 ఖరీఫ్‌లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలవారీ కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే.ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సాగుకు సంబంధం లేదు- చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలైనా ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేస్తాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. నగర శివార్లలో యూరియా, డిఏపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల్లో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. ఇదే అదనుగా పైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించుకునేందుకు తంటాలు పడుతున్నారు. క్షేత్రస్థాయి సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ టైం గవర్నెన్స్, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపిలు ఆరోపించారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు చెప్పారు.కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు ఆరోపించారు.

# సమాచారం నుండి సంస్కృతి వరకు – రేడియో యాత్ర

రేడియో అనేది మానవ సమాజ చరిత్రలో ఒక విప్లవాత్మక మాధ్యమం. మాట, సంగీతం, వార్త, జ్ఞానం, సంస్కృతి – ఇవన్నీ కేవలం ఒక చిన్న పరికరం ద్వారా కోట్లాది ప్రజలకు చేరవేయగల శక్తి రేడియోకే ఉంది. టెలివిజన్, ఇంటర్నెట్, డిజిటల్ మీడియా విస్తరించినప్పటికీ, రేడియో ప్రత్యేక స్థానం కోల్పోలేదు. అందుకే ప్రతి సంవత్సరం ఆగస్టు 20న జాతీయ రేడియో దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజు రేడియో ప్రయాణాన్ని, ప్రాధాన్యతను, భవిష్యత్తు అవసరాలను మనం గుర్తు చేసుకునే రోజు. రేడియో ఆవిష్కరణకు మూలం 19వ శతాబ్దంలో శాస్త్రీయ పరిశోధనలకే చెందుతుంది. 1895లో ఇటలీకి చెందిన గుల్గెల్మో మార్కోని విజయవంతంగా రేడియో తరంగాలను ప్రయోగించి ప్రపంచ వ్యాప్తంగా కొత్త యుగాన్ని తెరిపించాడు. ఆయనకే "రేడియో పితామహుడు" అనే బిరుదు లభించింది. మొదట సైనిక సమాచార మార్పిడికే ఉపయోగించిన ఈ సాంకేతికత క్రమంగా ప్రజా మాధ్యమంగా పరిణామం చెందింది. 1901లో అట్లాంటిక్ మహాసముద్రం దాటి రేడియో సంకేతాలు ప్రసారం కావడం చరిత్రలో ఒక అద్భుత ఘట్టం. భారతదేశంలో రేడియో ప్రయాణం 1923లో ప్రైవేట్‌గా బాంబేలో ప్రారంభమై, 1927లో బాంబే, కలకత్తాలలో రెగ్యులర్ ప్రసారాలు మొదలయ్యాయి. ఆ తరువాత 1936 జూన్ 8న అధికారికంగా "ఆల్ ఇండియా రేడియో" ఆవిర్భవించింది. 1957లో దీనికి "ఆకాశవాణి" అనే పేరు పెట్టబడింది. నేడు ఆకాశవాణి ప్రపంచంలోనే అతిపెద్ద రేడియో నెట్వర్క్‌లలో ఒకటిగా 470కి పైగా కేంద్రాల ద్వారా 23 భాషల్లో, 146 మాండలికాల్లో ప్రతిరోజూ కోట్లాది శ్రోతలను చేరుకుంటోంది. సుమారు 99.20 శాతం భారత జనాభా రేడియో పరిధిలో




ఉందనేది గణాంకాలు చెబుతున్నాయి. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో రేడియో పాత్ర అపారమైనది. 1940లలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జర్మనీలో స్థాపించిన "ఆజాద్ హింద్ రేడియో" ద్వారా దేశభక్తి సందేశాలు ప్రసారం అయ్యాయి. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి నాయకుల ప్రసంగాలు రేడియో ద్వారా ప్రజలకు చేరడం ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. స్వాతంత్ర్యం అనంతరం దేశ నిర్మాణంలో కూడా రేడియో మార్గదర్శక శక్తిగా పనిచేసింది. వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు, కుటుంబ నియంత్రణ ప్రచారాలు, విద్యా అవగాహన కార్యక్రమాలు, జాతీయ ఏకతా స్ఫూర్తిని పెంచే సంగీత, నాటక, సాంస్కృతిక ప్రసారాలు ప్రజల జీవితాన్ని ప్రభావితం చేశాయి. గ్రామీణ భారత దేశానికి రేడియో ఒక అద్భుత సహాయకుడు. విద్యుత్ లేకున్నా బ్యాటరీల ద్వారా రేడియో వినవచ్చు. చదవలేని వారికి కూడా విని జ్ఞానం పొందే మార్గం ఇది. రైతులు పంటలపై సలహాలు, వాతావరణ సూచనలు, మార్కెట్ ధరల సమాచారం రేడియో ద్వారానే పొందేవారు. విపత్తు పరిస్థితుల్లోనూ రేడియోనే అత్యంత నమ్మదగిన సమాచార వనరుగా నిలుస్తుంది. 2004 సునామీ సమయంలో, 2018 కేరళ వరదల్లో రేడియోనే కోట్ల మందికి ప్రాణాధారంగా నిలిచింది. ఆధునిక కాలంలో రేడియో రూపు మార్చుకున్నప్పటికీ ప్రభావాన్ని కోల్పోలేదు. 1999 తర్వాత ఎఫ్.ఎమ్. రేడియో ప్రవేశించడంతో నగరాలలో యువతకు ఇది ప్రధాన వినోద మాధ్యమమైంది. నేడు మొబైల్ ఫోన్లలో, ఇంటర్నెట్ యాప్‌లలో, ఉపగ్రహ రేడియో రూపంలో రేడియో చేరువైంది. 2025 గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 3.5 బిలియన్లకు పైగా ప్రజలు రేడియో వింటున్నారు. ఇది రేడియో శాశ్వతతకు సాక్ష్యం. జాతీయ రేడియో దినోత్సవం జరుపుకోవడం వెనుక ఉద్దేశ్యం కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడమే కాదు. రేడియో అనేది ఇంకా సజీవంగా, ప్రజల జీవితాల్లో కీలకంగా ఉందని తెలియజేయడమే. ఈ రోజు మనకు గుర్తు చేస్తుంది – సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందినా, రేడియో ఒక మానవీయమైన, సులభమైన, అందరికీ అందుబాటులో ఉన్న మాధ్యమమని. అందువల్ల ఆగస్టు 20న జరుపుకునే జాతీయ రేడియో దినోత్సవం రేడియో వారసత్వాన్ని స్మరించుకోవడమే కాక, డిజిటల్ భవిష్యత్తులో దాని పాత్రను మరింత బలంగా చర్చించే రోజు కూడా. గతాన్ని గౌరవిస్తూ, వర్తమానాన్ని ఆస్వాదిస్తూ, భవిష్యత్తును సాంకేతికంగా మరింత బలోపేతం చేస్తూ రేడియో నిరంతరం జ్ఞానం, వినోదం, అవగాహనను అందిస్తూ మానవ సమాజానికి మార్గదర్శకంగా కొనసాగుతూనే ఉంటుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్**
**ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

### సుస్థిరాభివృద్ధి సాధనలో
# సాంప్రదాయేతర ఇంధనాలు

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జన్మదినం రోజున భారత ప్రభుత్వ పునరుత్పాదక శక్తి మంత్రిత్వశాఖ 2004 నుంచి ప్రతి ఏట నిర్వహిస్తున్న “జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం” లేదా “నేషనల్ రెన్యువబుల్ ఎనర్జీ డే” పాటించడం జరుగుతున్నది. పునరుత్పాదక లేదా తరగని శక్తి వనరులను విరివిగా వాడుకోవడం, అవగాహన కలిపించడం, ప్రయోజనాలను వివరించడం, తరిగే శిలాజ ఇంధనాల వినియోగాన్ని క్రమంగా తగ్గించడం, పునరుత్పాదక శక్తిని సులభంగా ఉత్పత్తి చేయడం, పునరుత్పాదక శక్తి అభివృద్ధికి తగిన సాంకేతిక పరిజ్ఞానాలను మెరుగుపరచడం లాంటి అంశాలను సామాన్య జనాలకు వివరించడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. 2025 జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం సందర్భంగా పోటీతత్వంతో తరగని ఇంధనాలను ఉత్పత్తి చేయడం, సమిష్టిగా శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడంతో పాటు వాతావరణ సమతుల్యతకు కృషి చేయడానికి నేటి ప్రభుత్వమా కాకుండా పౌర సమాజం కూడా నిరంతర కృషిని కొనసాగించాలి.

**పునరుత్పాదక తరగని సుస్థిర ఇంధనాలు:** సహజ వనరుల నుండి ఎంత కాలం వాడినా, ఎంత పరిమాణం ఉత్పత్తి చేసిన తరగని ఇంధన వనరుల ద్వారా ఉత్పత్తి చేసే శక్తిని ‘పునరుత్పాదక లేదా తరగని శక్తి’ అని అంటాం. సూర్యరశ్మి (సౌర శక్తి), గాలి (పవన శక్తి), సముద్రం (అలల శక్తి), నదులు లేదా జలాశయాలు (జల విద్యుత్తు శక్తి), నీటి బుగ్గలు (భూ ఉష్ణ శక్తి), బయో మాస్ (జీవ ఇంధనాలు) వంటి సహజ తరగని శక్తి వనరుల నుంచి ఉత్పన్నం చేస్తున్న శక్తిని “పునరుత్పాదక లేదా తరగని శక్తి లేదా సాంప్రదాయేతర శక్తి” అని అర్థం చేయుకోవాలి. అనాదిగా మనం వాడుతున్న సాంప్రదాయ వనరులైన బొగ్గు, డిజిల్, పెట్రోల్, కిరోసిన్, వంట గ్యాస్ లాంటి వనరులను శిలాజ ఇంధనాలు లేదా సాంప్రదాయ తరిగే ఇంధనాలుగా పిలుస్తున్నాం. ఇవి ప్రకృతిలో పరిమితంగా ఉంటాయి. వీటిని వాడిన కొద్దీ క్రమంగా తగ్గుతాయి. కొంత కాలం తర్వాత ఈ వనరులు పూర్తిగా అయిపోవచ్చు. ఇలాంటి భూమి నుంచి లభించే శిలాజ ఇంధనాలను వాడినపుడు కార్బన్ ఉద్గారాలు విడుదల అవడం వల్ల భూతాపంతో పాటు పర్యావరణ కాలుష్య సమస్య కూడా ఉత్పన్నం అవుతున్నది.

**పునరుత్పాదక విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో 3వ స్థానంలో భారత్:** పునరుత్పాదక శక్తి వినియోగం ఫలితంగా వాతావరణ కాలుష్యం తగ్గడం, కార్బన్ ఉద్గాలు తగ్గడంతో భూతాపం అదుపులో ఉండడం, నిరంతరం అందుబాటు ఉంటూ సుస్థిరాభివృద్ధికి దోహదపడడం, ఉద్యోగ ఉపాధులు కల్పించడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి. నేటి వరకు భారత దేశంలో ఉత్పత్తి అవుతున్న 452 గీగా వాట్ల విద్యుచ్ఛక్తిలో దాదాపు 46 శాతం (191 గీగా వాట్లు) పునరుత్పాదక శక్తి వినియోగపడుతున్నది. నేడు దేశవ్యాప్తంగా 203 గీగా వాట్ల విద్యుత్తు తరగని ఇంధన వనరుల నుంచి ఉత్పత్తి అవుతుండగా, 2030 నాటికి 500 గీగా వాట్ల సామర్థ్యానికి పెంచాలని ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నది. ప్రపంచ దేశాల్లో అధికంగా పునరుత్పాదక శక్తి ఉత్పత్తి చేస్తున్న దేశాల జాబితాలో (అమెరికా, చైనా, బ్రెజిల్ తర్వాత) భారత్‌కు 4వ స్థానం లభించడం హర్షదాయకం. పునరుత్పాదక శక్తి వనరుల్లో సౌర శక్తి, పవన శక్తి అగ్ర భాగాన ఉన్నాయని గమనించాలి. నేడు భారత్‌లో ఇంటింటా సౌర శక్తి వినియోగం పెరుగుతోంది. పునరుత్పీదక శక్తి వనరుల పట్ల అవగాహన పెరుగుతోంది. మనం కూడా మన ఇండ్లలో సోలార్ ఎనర్జీ యూనిట్లను ఏర్పాటు చేసికుందాం. ఆర్థికంగా లాభపడుతూ పర్యావరణ కాలుష్యాలను తగ్గిద్దాం. సోలార్ యూనిట్ల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం భారీగా సబ్సీడీని ఇస్తూ ప్రోత్సహించడం సంతోషదాయకం.

**- డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**

# రాజయ్య చిత్రాలు... సజీవ రూపాలు



కాపు రాజయ్య. ఈ పేరు తెలియని తెలుగు వారు ఉండ రంటే అతిశయోక్తి కాదేమో. కాపు రాజయ్య (ఏప్రిల్ 7, 1925 – ఆగష్టు 20, 2012) తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు. గ్రామీణ నేపథ్యం గల చిత్రాలకు ఆయన పెట్టింది పేరు. ఈయన చిత్రపటాలు ప్రపంచం లోని పలు దేశాలలో ప్రదర్శింప బడడం తెలుగు వారికి గర్వకారణం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ఊరూరా వీధి వీధిన, వాడవాడలా ప్రదర్శితాలై, ఉద్యమ కారుల తో మమేకమైన తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక రూపాలు అయిన బోనాలు, బతుకమ్మలు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగి పాలనా పగ్గాలు తెరాస చేపట్టాక, అధికారిక పండుగలుగా ప్రకటింప బడటం అందరికి తెలిసిందే. అయితే రాజయ్య ఆయా సాంస్కృతిక వారసత్వ ప్రతీకలను కళా రూపాలుగా దశాబ్దాల క్రితమే కాన్వాసుపై చిత్రీకరించి గ్రామీణ సంస్కృతి ప్రాధాన్యత చాటి చెప్పారు. దైవదత్తమైన ఆయన కుంచెతో ఏ గీత గీసినా, ఆ కుంచె వాటికి ప్రాణం పోసేది. అందుకే ఆయన చిత్రాలు జీవం పోసుకుని కళ్లముందు సజీవంగా కదలాడుతున్నట్లు కనిపిస్తాయి. గ్రామీణ జీవితాలను నిశితంగా పరిశీలించి, సృజనాత్మకత ఉట్టి పడేలా ఆయన వేసిన చిత్రాలు సహజత్వానికి ప్రతిబింబాలు. నిజానికి ఆ చిత్రాలు సామాన్యమైన జనజీవనం తో ముడివడి ఉన్నవే. చీరలపై కనిపించే కోలాటం వంటి బొమ్మలు, కూడా వసంత కేళి, రాధాకృష్ణుల చిత్రం, ‘పొలం పనులు’ సోది చెప్పే మహిళ, పాలమ్మో పాలు అంటూ వీధుల్లోకి వెళ్ళే గొల్లభామల చిత్రాలు, వడ్డెర మహిళ, ఎల్లమ్మ జోగి ఒక్కొక్కటి రాజయ్య మునివేళ్లతో అలవోకగా చిత్రీకరించిన ఒక కళాఖండమే. తెలంగాణ పల్లె సీమలకు సంబంధించి జానపదుల జీవితాలతో పెనవేసుకున్న సహజ దృశ్యాలను చిత్రించిన కళాకారులు మరొకరు లేరనేది నూటికి నూరుపాళ్లు నిజం. కాపు రాజయ్య మెదక్ జిల్లా సిద్ధిపేటలో 1925 ఏప్రిల్ 7వ తేదీన జన్మించారు. హైదరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఆయన చిత్రకళలో డిప్లమా పొందారు. డ్రాయింగ్‌లో మద్రాసు ప్రభుత్వ డిప్లమా కూడా పొందారు.1963 లో తాను స్థాపించిన లలితకళా సమితి / అకాడమీ ద్వారా ఆయన చెకోస్లోవికియా, హంగేరి, రుమేనియా, బల్గేరియా దేశాల్లో ప్రదర్శనలు పెట్టారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆయన కళారంగంలో అత్యున్నత స్థాయికి చేరుకున్నారు. చిన్న వయస్సు లోనే తండ్రి మరణించడంతో ఆయన తీవ్రమైన ఇబ్బందుల పాలయ్యారు. కాపు రాజయ్య కుటుంబాన్ని తండ్రి మిత్రుడు మార్క చంద్రయ్య ఆదుకున్నారు. చిత్రకళలో కాపు రాజయ్యకు కుబేరుడు అనే ఉపాధ్యాయుని ప్రోత్సహించారు. ఉన్నత పాఠశాల లో చదువు తున్నపుడు ఆయన మొదటి చిత్ర ప్రదర్శన జరిగింది. ఆ తర్వాత దాదాపు ఏడు దశాబ్దాలకు పైగా ఆయన తన కుంచెతో చిత్రాలకు ప్రాణ ప్రతిష్ట చేశారు. తెలుగు చిత్ర కళకు అంతర్జాతీయ కీర్తిని ఆర్జించి పెట్ట గలిగారు. రాజయ్య తొలి చిత్రాలు సంప్రదాయబద్ధమైన, కాలపరీక్షకు నిలిచిన ప్రాచ్య విధానంలో, అంటే వాష్ పద్ధతిలో చిత్రాలు వేశారు. ఆ తర్వాత నకాషీ చిత్రకారుల అద్భుతమైన టెక్నిక్ ఆయను ముగ్ధుడ్ని చేసింది. దాంతో టెంపరా రంగుల వాడకాన్ని ప్రారంభించారు. నకాషీ చిత్రకారులంటే ఆయనకు ఎనలేని అభిమానం. ఇరవై ఏళ్ల పాటు 1950 నుంచి 1970 వరకు ఆయన టెంపరా చిత్రాలు వేశారు. రాజయ్యను 50కి పైగా అవార్డులు వరించాయి. రాష్ట్రప్రభుత్వం ఆయనను 1966లో రజత పత్రంతో, 1969లో తామ్ర పత్రంతో సత్కరించింది. 1975లో ఆయనకు చిత్ర కళాప్రపూర్ణ సత్కారం లభించింది. సీనియర్ ఫెలోషిప్ (1988 లో భారతదేశ ప్రభుత్వం చే), 1992లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి చిత్రలేఖనంలో విశిష్ట పురస్కారం లభించింది. రాజయ్య 1993లో కళా ప్రవీణ, 1997లో కళా విభూషణ్, 2000లో హంస, 2007లో లలిత కళారత్న అవార్డు అందుకున్నారు. విదేశాల్లో సైతం ఆయన చిత్రాల ప్రదర్శనలు జరిగాయి. రాజయ్య చిత్రాలు పార్లమెంటు హౌస్, న్యూఢిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్, సాలార్‌జంగ్ మ్యూజియం, ఆంధ్రప్రదేశ్ లలితా కళా అకాడమీల్లో ప్రదర్శనకు ఉంచారు. గ్రామీణ పేదల జీవన వైవిధ్య భరితమైన అశేష అజరామర చిత్రాలకు ప్రాణం పోసి, తెలుగు వారి ప్రాచీన కళా రూపాల ను దిగంతాలకు పరిచయం చేసి తెలుగు వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయిన కాపు రాజయ్య 20 ఆగష్టు 2012 ఆగస్టు 20న 87వ ఏట తనువు చాలించి శాశ్వత చిత్తరువుగా జన హృదయాలలో నిలిచి పోయారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**



# దోమల పట్ల అప్రమత్తం అవసరం

దోమల కట్టడికి ఏటా ఓ రోజున ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారన్న విషయం చాలా మందికి తెలియదు. అదే ఆగష్టు 20వ తేదీ. బ్రిటీష్ శాస్త్రవేత్త, వైద్యులు, కీర్తిశేషులు రోనాల్డ్ రాస్ ఆవిష్కరణకు గుర్తుగా ప్రపంచ దోమల దినోత్సవాన్ని ప్రతి ఏటా జరుపు కుంటున్నారు. దోమల వల్ల ఏమేమి రోగాలొస్తాయో అందరికీ తెలిసిందే. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి రోగాలు రాకుండా ఏమేమీ జాగ్రత్తలు తీసుకోవాలో.. రాస్ అనే శాస్త్రవేత్త దోమల గురించి ఏమి కనుగోన్నారో తెలుసుకోవడం అత్యవసం, అనివార్యం. బ్రిటీష్ ఇండియా శాస్త్రవేత్త సికింద్రాబాద్ లో నివాసముండే రోజుల్లో సర్ రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు 20వ తేదీన మలేరియా పరాన్నజీవి ఫ్లాస్మోడియం పరాన్నజీవి ఉనికిని, అనాఫిలస్ అనే ఆడదోమ లాలజల గ్రంథుల్లో గుర్తించాడు. ఫ్లాస్మోడియం జీవిత చక్రాన్ని సైతం విపులంగా వివరించాడు. దీంతో ఆ గొప్ప శాస్త్రవేత్త ఆవిష్కరణకు గుర్తుగా దోమలకు ఒక గుర్తింపు వచ్చింది. ఈయన ఆవిష్కరణకు ముందు ప్రజల్లో వేరే భావన ఉండేది. అంతకు ముందు దీనిని మాల్ అని పిలిచేవారు. మాల్ అంటే చెడు అని అర్థం. చెడు ఏరియా వలన కలిగే వ్యాధి అని అందుకనే అలా పిలిచేవారు. రోనాల్డ్ రాస్ మహానుభావుడి చేసిన కృషి వల్లనే మలేరియాతో పాటు దోమల వల్లే వచ్చే ఇతర వ్యాధులకు నివారణ మార్గాలు సులభ మయ్యాయి. ఛాతిలో నొప్పిగా ఉండటం, దగ్గు, చెమటలు పట్టడం, విరేచనాలు, నీరసంగా ఉండటం, చలిజ్వరం, తలనొప్పి, ఆయాసం వంటి తొలిదశలో వచ్చే లక్షణాలు. దోమ కాటుకు గురైన ఏడు నుండి 18 రోజుల మధ్యలో మనకు మలేరియా లక్షణాలు కనిపిస్తాయి. ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తిస్తే మనం మెరుగైన చికిత్సను అందించవచ్చు. దోమ సాధారణంగా ఎక్కడపడితే అక్కడ కనిపించే కీటకం. అది మనుషుల రక్తం తాగి బతుకుతుంది. అయితే అలా అది రక్తం పీల్చేప్పుడు మన శరీరంలోకి కొన్ని క్రిములను కూడా విడుదల చేస్తుంది. ఆ క్రిముల వల్ల ఎన్నో వ్యాధులు వస్తాయి. మలేరియా, మెదడువాపు వ్యాధి, ఫైలేరియా (బోదవ్యాధి), డెంగ్యూ జ్వరం, చికెన్ గునియా, కాలా జ్వరము – నల్ల మచ్చలు జ్వరంలో కనపడే లక్షణాలు, లింఫాటిక్ ఫైలేరియల్ తదితర వ్యాధులు దోమల ద్వారా సంక్రమిస్తాయి. జాతీయ మలేరియా కార్యక్రమం ద్వారా అన్ని జిల్లాలలో జిల్లా మలేరియా కార్యాలయాల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఉప కేంద్రాలలో సిబ్బంది నియమింప బడి ఉన్నారు. ఇందులో కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రోజుకు 24 గంటలు పని చేయునట్లుగా ఏర్పాటు చేయబడింది. ఎవరైనా ఎలాంటి జ్వరంతోనైనా బాధపడుతుంటే ఎలాంటి మందులు తీసుకోక ముందు పైన ఉదహరించిన కేంద్రాలకు వెళ్ళి వ్యాధి నిర్ధారణ కొరకు రక్త పరీక్ష చేయించు కోవాలి. వ్యాధి నిర్ధారణలో వచ్చిన జ్వరం మలేరియా మూలంగా అని తేలితే, మలేరియా సిబ్బంది చికిత్స ప్రారంభిస్తారు. మలేరియా క్రిములున్న దోమ ఆరోగ్యవంతున్ని కుట్టినాక 10 నుండి 14 రోజుల వ్యవధిలో వ్యాధి లక్షణాలు బయటకు వస్తాయి. జ్వరం వచ్చినప్పుడు రక్త పరీక్ష చేయించాలి. మలేరియా అని నిర్ధారణ అయితే క్రమం తప్పకుండా చికిత్స తీసుకోవాలి. రక్త పరీక్ష చేసే సదుపాయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లభిస్తుంది. దోమల ద్వారా ఈ జ్వరం వ్యాపిస్తుంది. కావున దోమలు పుట్టి పెరిగే స్థావరాలను అరికట్టాలి. నీరు నిలకడ ప్రదేశాలను పూడ్చి వేయాలి. ఇంటి పరిసరాలలో గుంతలు గోతులు లేకుండా జాగ్రత్త పడాలి. ఇంటి బయట పడుకునే వారికి దోమ తెర, వంటి నిండా బట్ట ఉంచుకోమని తెలియ చేయడం ముఖ్యం. వేపనూనె ఒంటికి రాసుకుంటే దోమ కుట్టదు. చిన్న చిన్న చెరువులు, గుంటలలో గంబూసియా లేక గప్పి చేపలు వదలడం చేపట్టాలి. ఇంటిపై కప్పులో వున్న ట్యాంకులు (ఓవర్ హెడ్ ట్యాంకులు), నీటి కూలర్స్ మొదలగు నీటి తొట్లలో దోమలు పెరగకుండా చూసుకోవాలి. జూన్ – మలేరియా మాసం. ఈ నెలలో స్ప్రే జరిగిందా లేదా చూసుకోవాలి. గ్రామ పంచాయితీలో యాంటీ లార్వలం (దోమ పిల్లలను చంపుట) జరిగిందా లేదా చూసుకోవాలి. చలిజ్వరం కేసులున్నప్పుడు మలేరియా సిబ్బంది వచ్చి రక్తపరీక్ష చేయించడంలో సమన్వయం ఏర్పరచు కోవాలి.

**రామకిష్టయ్య సంగనభట్ల, 9440595494**

# మధుర గాత్రానికి ప్రతిరూపం వి. రామకృష్ణ

తెలుగు సినీ సంగీతానికి ఒక నిత్య పుష్పంగా వికసించిన గాయకుడు విస్తంరాజు రామకృష్ణ దాసు, తెలుగు ప్రేక్షకులకు "వి. రామకృష్ణ"గా సుపరిచితుడు. మధురమైన స్వరానికి, సున్నితమైన భావాలకు నూరిత గాత్రానికి ఆయన మారు పేరయ్యారు. మూడు దశాబ్దాలకు పైగా శ్రోతలను తీయటి పాటలతో అలరించి, వేలాది గాన మణులను తెలుగు సంగీత ఖజానాకు అందించారు. ఆయన గాత్రం చల్లని వానలో తడిచిన తొలి చినుకుల లా ఉండేది. ప్రతి పాటా ఓ ఆత్మీయ అనుభూతి, ఒక స్వర యాత్ర. 1947 ఆగస్టు 20న విజయ నగరం జిల్లాలో జన్మించిన రామకృష్ణ చిన్నతనం నుంచే సంగీతంపై అపారమైన మక్కువను పెంచుకున్నారు. శాస్త్రీయ సంగీతంలో శిక్షణ తీసుకొని, ఆ శిక్షణను అనుభూతిగా మార్చిన అరుదైన గాయకుల్లో ఆయన ఒకరు. సంగీతాన్ని ఆత్మగా భావించిన ఆయన, కేవలం కళా ప్రదర్శనకే కాకుండా, భావ ప్రకటనకు సాధనంగా గానం చేశారు. 1960ల చివరలో సినీ రంగ ప్రవేశం చేసి, తక్కువ కాలంలోనే తన మృదువైన గాత్రంతో సంగీత దర్శకుల మన్ననలు పొందారు. కె.వి.మహదేవన్, రాజన్ నాగేంద్ర, చక్రవర్తి, కోటి వంటి దిగ్గజాలచే అవకాశం పొందిన రామకృష్ణ, అనేక హిట్ చిత్రాల్లో పాడి తెలుగు పాటల పటాన్ని ఆహ్లాద భరితంగా మలచారు. రామకృష్ణ గానం సౌందర్యాన్ని మాత్రమే కాదు, సాహిత్యపు సారాన్ని కూడా ప్రతిబింబించేది. ఆయన పాడిన “చూపులేచి చినుకై తగిలే వేళ” అనే పాటలో ప్రేమలోని సంశయాలను, అమాయకపు ఆకర్షణను ఎంతో మృదువుగా మలిచారు. “ఓ ఊర్వశి కావ్యమూర్తి” అనే పాటలో శృంగార రసానికి కవిత్వపు వర్ణనను గాత్రంలో ప్రతిబింబిస్తూ, శ్రోతలను మైమర పించారు. “కలలే పలుకుతుంటే” అనే పాటలో కలలలోనూ ఊహలలోనూ మాట్లాడే అనురాగాన్ని ఆయన గొంతు స్పష్టంగా పలికించింది. “ఈ కాలమే ఈ పాత నవల” పాటలో కాలప్రవాహాన్ని, భావ వికాసాన్ని, జీవిత పరిమళాన్ని గాన రూపంలో ఆవిష్కరించారు. “నిన్ను చూసాక నాకేమైనా అయ్యింది” అనే పాటలో ప్రేమ అనేది ఎప్పుడూ ఊహలకే పరిమిత మవుతుందో అనే మనోభావాన్ని, ఎంతో అంతర్ముఖతతో వెలికి తీశారు. ఘంటసాల ప్రభావం ఉన్నా, ఆ ప్రభావాన్ని అధిగమించి, తనదైన గానశైలితో రామకృష్ణ వినూత్న ప్రతిభను చూపించారు. ఆయన గొంతులో ఉన్న మృదుత్వం, మధ్య శ్రుతిలోని మెలకువ, తక్కువ గమకాలతో ఎక్కువ భావాన్ని పలికించే శక్తి ఆయన గానానికి ప్రత్యేకతను కలిగించింది.

# స్కానింగ్ సెంటర్ల దోపిడీకి అడ్డుకట్ట వేయండి

రాష్ట్ర వ్యాప్తంగా స్కానింగ్ సెంటర్లు,వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించే ల్యాబ్ లు అమాయక ప్రజలను నిట్ట నిలువునా ముంచుతూ కొట్లాధి రూపాయలను సంపాదిస్తూ బహిరంగ దోపిడీ చేస్తూ వున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రముల లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి గ్రామాలు పట్టణాలలో విష జ్వరాలు ప్రబలు తున్నాయి ప్రభుత్వ ప్రైవేట్ హాస్పిటళ్లు రోగులతో కిట కిట లాడుతూ వున్నాయి ఇదే అదనుగా నగరాలలో,పట్టణాలు,మండలాల లో ల్యాబ్స్ మరియు దయాగ్నస్టిక్స్ అవినీతి అడ్డు అదుపు లేకుండా పోతుంది వర్షా కాల సీజన్ లలో ప్రజలు ముఖ్యంగా జ్వరం మలేరియా,డెంగీ,టైఫాయిడ్,చికెన్ గున్యా తో తీవ్ర అస్వస్థతకు గురికావడంతో పేరు పొందిన జనరల్ మెడిసిన్ యం. డి డాక్టర్ లను ఆశ్రయించడం తో ప్రతీ వైద్యుడు ఆ రోగిని పరీక్షించి అన్ని రకాల పరీక్షలు చేయాలని తమకు అనుకూలంగా వున్న ప్రైవేట్ ల్యాబులు,కి పంపుతూవున్నారు.ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ఆటు డాక్టర్లకు తమ తమ ల్యాబు ల నుండి కమీషన్ పొందుతూ వున్నారు.పరీక్షలు లో ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకున్న కనీసం అయిదు వందల నుండి రెండు వేల రూపాయల మందులు రాస్తూ అటు మెడికల్ షాపులలో ఆదాయాన్ని కూడా పొందుతూ వున్నారు.కోన్ని ల్యాబ్ లలో వివిధ పరీక్షలు నిర్వహిస్తే రక్త కణాలు ప్లేట్ లెట్స్ సంఖ్య తక్కువగా ఉన్నట్లు మరికొన్ని పెద్ద ఆసుపత్రులలో పరీక్షలు చేపిస్తే రక్త కణాలు అధికం గా వున్నట్లు ల్యాబ్ రిపోర్టులు వస్తూ వున్నాయి.ఆయా ల్యాబ్ లలో వానిని చూసి నిర్ధారించే పాథాలజీ డాక్టర్లు,మరియు ల్యాబ్ టెక్నీషియన్ లు ప్రామాణికం గా నిర్ధారణ చేయకుండానే రిపోర్టులు ఇస్తూ వున్నారనే ఆరోపణలు విన వస్తూ వున్నాయి. సర్కారు ఆదేశాలను తుంగలో తొక్కి వారు రోగుల్లో భయాన్ని. కల్గిస్తూ అక్రమంగా అందిన కాడికి దోచుకుంటూ వున్నారు.అవసరం లేకున్నా డాక్టర్లు స్కానింగ్ తప్పని సరని రోగులను కోరుతూ బలవంతం గా చేయిస్తూ వున్నారు. కొందరు వైద్యులు స్కానింగ్,ల్యాబ్ నిర్వాహకులు వైద్యాన్ని వ్యాపారంగా మార్చేశారు. స్వల్పంగా దగ్గు, జలుబు, జ్వరం ఉంటే చాలు అవసరం లేకుండా సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా సామాన్యుల జేబు చిల్లు పడుతుంది. అయితే ఇది ఈ దోపిడీ పర్వం పై ప్రజల ఇబ్బందుల పై గతంలో అధికారులుస్కానింగ్ సెంటర్ నిర్వాహకులతో చర్చలు జరిపి తక్కువ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలనుసైతం తుంగలో తొక్కుతున్నారు.నియమ నిబంధనలనుసైతం పెడచెవినపెడుతూ స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్ లను నిర్వహిస్తున్నారు. రాష్ట్రం లోని ప్రముఖ స్కాన్ సెంటర్ లలో,ల్యాబ్ లలో అడ్డగోలు బిల్లులను తీసుకుంటూ ఆర్థిక దోపిడీకి తెగబడుతున్నారు. కనీసం రిసిప్ట్ కూడా ఇవ్వకుండా ముక్కుపిండి మరీ బిల్లులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తూ వున్నాయి.. కోట్లాది రూపాయలు సంపాదిస్తూ అటు ప్రభుత్వం ఇటు ప్రజలను అధికారులను మోసం చేస్తున్న స్కానింగ్ సెంటర్లపై అధికారుల పర్యవేక్షణ లోపం తూతూ మంత్రంగా కనబడుతుంది. ఇక సంబంధిత అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో అలవాటుపడి ఎవరికీ ఏ మైతే తమకేంటి, తమజేబులు నిండితే చాలుఅన్నట్లుగా వ్యవహరిస్తుండడం అత్యంత దారుణమైన సిగ్గుచేటు చర్యగా ప్రజలు అభివర్ణిస్తున్నారు.తెలుగు రాష్ట్రాలలో అన్ని జిల్లాలలో,పట్టణ కేంద్రాలలో వున్న స్కానింగ్ సెంటర్స్,ప్రైవేట్ ల్యాబ్ లలో జరుగుతూ వున్న ఈ మోసాన్ని ప్రభుత్వము, సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి ఈ వ్యాపారం కి అడ్డు కట్ట వేయాల్సిన భాధ్యత ఎందగానో వుంది.

**కామిడి సతీశ్ రెడ్డి 9848445134.**



# పిల్లలకు వృద్ధులకు డెంగ్యూ ప్రమాదం

## ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త..!

వర్షాకాలం చల్లటి వాతావరణం మనకు ఆనందాన్ని ఇస్తుంది. కానీ వర్షంతో పాటు కొన్ని ప్రమాదకరమైన రోగాలు కూడా వస్తాయి. ముఖ్యంగా నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు బాగా పెరుగుతాయి. వీటి ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపిస్తాయి. ముఖ్యంగా డెంగ్యూ జ్వరం ఇప్పుడు చాలా మందిని ఇబ్బంది పెడుతోంది. అందుకే దీని లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తప్పనిసరిగా తెలుసుకోవాలి.

దెంగ్యూ జ్వరం అంటే ఏంటి..?
డెంగ్యూ అనేది %ూవసవం ఖవస్త్రఎజ్ూఅ% అనే దోమ కాటు వల్ల వచ్చే వైరల్ ఫీవర్. ఇది ఒక మనిషి నుంచి ఇంకో మనిషికి నేరుగా వ్యాపించదు. కేవలం దోమ కాటు ద్వారా మాత్రమే వస్తుంది. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే చోట దోమలు ఎక్కువ కాబట్టి డెంగ్యూ వ్యాప్తికి ఇది ప్రధాన కారణం.

డెంగ్యూ ప్రధాన లక్షణాలు
డెంగ్యూ లక్షణాలు సాధారణ జ్వరాల లాగే ఉంటాయి. కానీ కొన్ని ప్రత్యేకమైన లక్షణాలను బట్టి దాన్ని గుర్తించవచ్చు
హై ఫీవర్.. ఉన్నట్టుండి జ్వరం వస్తుంది. ఇది 2 నుంచి 7 రోజులు ఉంటుంది.
తీవ్రమైన తలనొప్పి.. ముఖ్యంగా కళ్ల వెనుక భాగంలో విపరీతమైన నొప్పి ఉంటుంది.
**బాడీ పెయిన్స్..** కీళ్లు, కండరాల నొప్పి చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే డెంగ్యూని బ్రేక్ బోన్ ఫీవర్ అని కూడా అంటారు.
వాంతులు.. తల తిరగడం, వాంతులు అవుతాయి. వీటి వల్ల డీహైడ్రేషన్ రావచ్చు.
**శరీర బలహీనత..** బాడీ వీక్ నెస్, అలసట ఉంటుంది. కొన్ని సార్లు చర్మంపై ఎర్రని దద్దుర్లు కూడా వస్తాయి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు
డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే సొంతంగా మందులు వాడటం చాలా ప్రమాదకరం. వెంటనే డాక్టర్ ను కలిసి బ్లడ్ టెస్ట్ చేయించుకోవడం తప్పనిసరి. అలాగే ఈ జాగ్రత్తలు పాటిస్తే డెంగ్యూను నివారించవచ్చు.
ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా చూసుకోండి. పాత టైర్లు, కుండీలు, బకెట్లు, కూలర్ లలో నీరు లేకుండా చూసుకోవాలి.
రాత్రి పడుకునేటప్పుడు మోస్కిటో నెట్ వాడటం, దోమల రిపెల్లెంట్లు ఉపయోగించడం మంచిది.
ఈ కాలంలో ఇమ్యూనిటీ పెంచుకునే ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, ప్రోటీన్ ఉండే ఆహారం తినాలి. మరిగించిన నీళ్లు, హెర్బల్ కషాయాలు, పండ్ల రసాలు తాగాలి. ఇవి డీహైడ్రేషన్‌ను నివారిస్తాయి.
పిల్లలు, వృద్ధులు, షుగర్, బీపీ ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి.

**డెంగ్యూ గురించి అపోహలు**
చాలా మంది డెంగ్యూ ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుందని అనుకుంటారు. అది తప్పు. ఇది కేవలం దోమ కాటు ద్వారానే వస్తుంది. అలాగే యాంటీబయోటిక్స్‌తో డెంగ్యూ నయమవుతుందని భావించడం కూడా పొరపాటే. డెంగ్యూకు ప్రత్యేక యాంటీబయోటిక్ ట్రీట్‌మెంట్ ఉండదు. డాక్టర్ సలహా ప్రకారం విశ్రాంతి తీసుకుని సరైన చికిత్స చేయించుకుంటేనే ఉపశమనం లభిస్తుంది. వర్షాకాలం ఎంత అందంగా ఉన్నా.. మనం అప్రమత్తంగా ఉండాలి. లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్ ని కలవడం, దోమల నివారణ చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ జాగ్రత్తలు పాటిస్తే డెంగ్యూ నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు.


# వావ్.. వెనక్కి నడిస్తే ఇన్ని లాభాలా..? తెలిస్తే అవాక్కే..



ఆరోగ్యంగా ఉండటానికి రోజూ నడవడం కూడా ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతారు. కానీ నేటి కాలంలో ప్రజలు ఫిట్‌గా ఉండటానికి అనేక పద్ధతులను అవలంబిస్తున్నారు. కొందరు రోజుకు 10 వేల అడుగులు నడవాలని, వేగంగా నడవడం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందని అంటున్నారు. అదే సమయంలో వెనుకకు నడవడం అనే ఇప్పుడిప్పుడే ట్రెండ్‌గా మారుతోంది. సాధారణ నడక లాగానే రివర్స్ వాకింగ్ కూడా మనకు అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. వెనుకకు నడవడం కాళ్ళ కండరాలలో బలాన్ని పెంచుతుంది. వెనుకకు నడవడం వల్ల సమతుల్యత, శరీరంపై నియంత్రణ పెరుగుతుంది. ఇది పడిపోయే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కేలరీలను బర్న్ చేస్తుంది. బరువును నిర్వహించడంలో సహాయపడుతుంది. దీంతో పాటు వెనుకకు నడవడం ఎముకలు, కండరాలను బలపరుస్తుంది. శక్తి స్థాయి, జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది. శారీరక ప్రయోజనాలతో పాటు రివర్స్ వాకింగ్ మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. వెనుకకు నడిచేటప్పుడు మెదడు నిరంతరం కొత్త మార్గాలను అన్వేషిస్తుంది. ఇది ఆలోచనా నైపుణ్యాలను పెంచుతుంది. అంతేకాకుండా ఇది ఇంద్రియాలను మరింత చురుకుగా ఉంచుతుంది. దృష్టిని మెరుగుపరుస్తుంది. నిపుణుల ప్రకారం.. వెనుకకు నడవడం మానసిక స్థితిని మెరుగుపరచడంతో పాటు మంచి నిద్రకు కూడా సహాయపడుతుంది.

**ఎలా ప్రారంభించాలి?**
ముందుగా అడ్డంకులు లేని సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకోండి. పార్క్, ట్రాక్ లేదా ఇంట్లో పెద్ద హాలు దీనికి అనువుగా ఉంటాయి. మీరు మొదటిసారి ప్రయత్నిస్తుంటే, మీతో పాటు ఎవరైనా ఉంటే మంచిది. ఇది పడిపోయే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వెనుకకు నడిచేటప్పుడు పరధ్యానం వల్ల గాయాలయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి పూర్తిగా ఏకాగ్రతతో ఉండటం ముఖ్యం. సాధారణ నడకకు ఇది ఒక మంచి ప్రత్యామ్నాయం కానప్పటికీ, వ్యాయామ ప్రణాళికలో దీన్ని చేర్చుకోవడం వల్ల అనేక అదనపు ప్రయోజనాలను పొందవచ్చు. అయితే, ఏదైనా కొత్త వ్యాయామం ప్రారంభించే ముందు ఆరోగ్య నిపుణుడి సలహా తీసుకోవడం మంచిది.

# కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్నారా..?



మన శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే అది గుండె సమస్యలు, స్ట్రోక్ లాంటి ప్రమాదకరమైన జబ్బులకు కారణమవుతుంది. దీన్ని తగ్గించుకోవడానికి మన జీవనశైలిలో కొన్ని ముఖ్యమైన మార్పులు చేసుకోవడం చాలా అవసరం. ఆ మార్పులు ఏంటో ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం.

**ఆహారంలో మార్పులు**
ప్రాసెస్ చేసిన ఆహారాలు వద్దు.. ప్యాకేజ్ చేసిన ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్, ఎక్కువ నూనెలో వేయించిన పదార్థాలు, ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉండే ఫుడ్స్ మానుకోండి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను బాగా పెంచుతాయి.
రెడ్ మీట్ తగ్గించండి.. గొర్రె మాంసం, పంది మాంసం వంటి ఎర్ర మాంసంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వీటిని వీలైనంత వరకు తినడం తగ్గించండి.
స్వీట్లు, చక్కెర పానీయాలు దూరం పెట్టండి.. ఎక్కువ చక్కెరలు, నూనెలు ఉన్న స్వీట్లు, కేకులు, కూల్ డ్రింక్స్ లాంటివి రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. వీటిని తగ్గించడం మంచిది.
మంచి ఫైబర్, కొవ్వులు ఉన్న ఆహారం.. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, గింజలు, విత్తనాలు, ఒలివ్ ఆయిల్ లాంటి ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలు చేర్చండి. ఇవి మంచి కొలెస్ట్రాల్ పెంచి, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.

**జీవనశైలిలో మార్పులు**
రోజు వ్యాయామం చేయండి.. రోజూ కనీసం 30 నిమిషాలు వాకింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ లేదా యోగా లాంటి వ్యాయామాలు చేయడం వల్ల చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవచ్చు. వ్యాయామం గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.
బరువును అదుపులో ఉంచుకోండి.. అధిక బరువు కూడా కొలెస్ట్రాల్ పెరగడానికి ఒక కారణం. కాబట్టి బరువును అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. దీని కోసం సరైన ఆహారం, వ్యాయామం తప్పనిసరి.

**పొగతాగడం, మద్యం మానేయండి..**
సిగరెట్లు తాగడం, మద్యం సేవించడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. గుండె ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి వీటిని పూర్తిగా మానుకోవడం మంచిది.
ఒత్తిడిని తగ్గించుకోండి.. మానసిక ఒత్తిడి కూడా కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. మెడిటేషన్, యోగా, ప్రశాంతంగా ఉండటం లాంటి పద్ధతులు పాటించి ఒత్తిడిని తగ్గించుకోవాలి.
ఈ చిట్కాలు పాటించడం ద్వారా చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించుకొని గుండె సమస్యల నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు. ఏదైనా అనుమానం ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# యూరిక్ యాసిడ్ ఎక్కువైతే గుండెపోటు వస్తుందా..?

శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటే అది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా దీని వల్ల రక్తపోటు వచ్చే ప్రమాదం రెట్టింపు అవుతుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఇది మన కీళ్ళలో చేరి గౌట్, మూత్రపిండాల్లో రాళ్లు వంటి సమస్యలకు దారితీస్తుంది. ఈ ప్రమాదాల గురించి.. అలాగే యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు కనిపించే లక్షణాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.


**యూరిక్ యాసిడ్ పెరిగితే ఏం జరుగుతుంది..?**
యూరిక్ యాసిడ్ అనేది శరీరం ప్యూరిన్ లను విచ్ఛిన్నం చేసినప్పుడు ఏర్పడే ఒక వ్యర్థ పదార్థం. సాధారణంగా ఇది మూత్రం ద్వారా శరీరం నుండి బయటకు పోతుంది. కానీ దీని ఉత్పత్తి పెరిగినప్పుడు లేదా శరీరం దాన్ని సరిగ్గా బయటకు పంపలేనప్పుడు అది రక్తంలో పేరుకుపోతుంది.
**కీళ్లలో నొప్పి..** రక్తంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్నప్పుడు అది సూదులలాంటి చిన్న స్ఫటికాలుగా మారి కీళ్లలో పేరుకుపోతుంది. దీని వల్ల తీవ్రమైన నొప్పి, వాపు వస్తుంది. ఈ పరిస్థితిని గౌట్ అంటారు. ముఖ్యంగా కాలి బొటన వేలులో నొప్పి, వాపు ఎక్కువగా కనిపిస్తాయి. కాలక్రమేణా ఈ స్ఫటికాలు కీళ్లను శాశ్వతంగా దెబ్బతీస్తాయి.




### ఎయిర్‌టెల్, జియోకు

# బీఎస్ఎన్ఎల్ ఝలక్..

### -అతితక్కువ ధరతో అదిరిపోయే ప్లాన్.. 336 రోజుల పాటు




బీఎస్ఎన్ఎల్.. కొత్త కొత్త ప్లాన్స్‌తో కస్టమర్లను ఆకట్టుకునే పనిలో పడింది. ఓ వైపు ఎయిర్‌టెల్, జియో ధరల పెంపుతో చాలా మంది బీఎస్ఎన్ఎల్ వైపు చూస్తున్నారు. ఇప్పటికే బ్రాడ్ బ్యాండ్ వినియోగదారులకు ఒక నెల పాటు నెట్ ఫ్రీ స్కీమ్ తీసుకరావడంతో పాటు ఫ్రీడమ్ ఆఫర్ పేరుతో రూపాయికే మొబైల్ రీఛార్జ్ ఆఫర్ తీసుకొచ్చింది. ఈ క్రమంలో మరో సరికొత్త ఆఫర్‌ను తెచ్చింది బీఎస్ఎన్ఎల్. ప్రతి నెల రీఛార్జ్ కాకుండా ఏడాది పాటు ఒకేసారి తక్కువ ధరలో రీఛార్జ్ కావాలనుకునేవారికి ఇది బెస్ట్ ఆప్షన్ అని చెప్పొచ్చు. బీఎస్ఎన్ఎల్ 336 రోజుల చెల్లుబాటుతో చౌకైన రీఛార్జ్ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. నెట్ తక్కువగా వినియోగించే వారికి ఈ అద్భుతమైన ప్లాన్ కరెక్ట్‌గా సరిపోతుంది. ఈ ప్లాన్ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..

బీఎస్ఎన్ఎల్ 1499 ప్లాన్ వివరాలు
రూ. 1499 రీఛార్జ్ ప్లాన్‌తో కంపెనీ 24జీబీ హై స్పీడ్ డేటా ప్రయోజనాన్ని అందిస్తోంది. డేటాతో పాటు అన్‌లిమిటెడ్ వాయిస్ కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్ ప్రయోజనాన్ని అందిస్తుంది. డేటా పూర్తిగా అయిపోయాక నెట్ స్పీడ్ 40%కి తగ్గుతుంది. అయితే ఈ ప్లాన్‌లో ఎటువంటి ఓటీటీ సహా ఇతర ప్రయోజనాలు ఉండవు.

ప్లాన్ ఎందుకు ప్రత్యేకమైనది?
ఈ ప్లాన్ ముఖ్యంగా ఆఫీసులో ఇంట్లో వై-ఫై ఎక్కువగా ఉపయోగించే వారికి, మొబైల్ డేటా అవసరం తక్కువగా ఉన్న వారికి ఇది బెస్ట్ ఆప్షన్. నెలకు కేవలం రూ.130 కంటే తక్కువ ఖర్చుతో మీరు నిరంతర కాలింగ్, మెసేజింగ్ సేవలను పొందవచ్చు.

జియో, ఎయిర్‌టెల్ సంగతేంటి?
ప్రస్తుతం రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ వద్ద స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల కోసం 336 రోజుల చెల్లుబాటుతో కూడిన ఇంత తక్కువ ధర ప్లాన్ అందుబాటులో లేదు. జియో కేవలం తన జియోఫోన్ వినియోగదారులకు మాత్రమే ఇలాంటి ప్లాన్‌ను అందిస్తోంది. కాబట్టి ధర, చెల్లుబాటు విషయంలో ఈప్లాన్‌కు ప్రస్తుతానికి మార్కెట్లో తిరుగులేదు.

### 1200 కి.మీ రేంజ్..

# రూ. 1.54 లక్షల భారీ డిస్కౌంట్

## ఈ హైబ్రిడ్ కారు చూస్తే కొనకుండా ఉండలేరు




భారత ఆటోమొబైల్ రంగం అంచలంచలుగా అభివృద్ధి చెందుతోంది. అలాగే ఈ ఆటోమొబైల్ మార్కెట్‌లో హైబ్రిడ్ కార్లకు రోజురోజుకూ డిమాండ్ పెరిగిపోతోంది. దానికి కారణాలు లేకపోలేదు. రోజురోజుకూ పెరిగిపోతోన్న పెట్రోల్, డీజిల్ ధరలు.. అలాగే పొల్యూషన్.. ఈ రెండింటి వల్ల చాలామంది హైబ్రిడ్ మోడళ్ల వైపే మొగ్గుచూపుతున్నారు. ఇక మీరూ హైబ్రిడ్ మోడల్ కోసం చూస్తుంటే.. కొనుగోలు చేసి ఓ లాంగ్ డ్రైవ్ పోదాం అనుకుంటే.. లేట్ ఎందుకు మీకోసం ఓ ఎగ్జాంపుల్ తీసుకోచ్చేశాం. ప్రముఖ కార్ల కంపెనీ మారుతీ సుజుకి.. లగ్జరీ, ప్రీమియం మోడల్‌లో గ్రాండ్ విటారా కార్‌ని లాంచ్ చేసింది. మారుతి సుజుకి నుంచి వచ్చిన ఈ హైబ్రిడ్ మోడల్ ప్రస్తుతం మార్కెట్‌లో హాట్ టాపిక్. జూలై 2025లో ఈ కారు కొనుగోలు చేసేవారికి రూ. 1.85 లక్షల డిస్కౌంట్ ఇవ్వగా.. ఇప్పుడు ఆఉగుస్ట్‌లో ఈ కారుపై రూ. 1.54 లక్షల వరకు డిస్కౌంట్ ప్రకటించింది కంపెనీ. ఈ డిస్కౌంట్ అన్ని వేరియంట్లపై అందుబాటులో ఉంది.

ఆల్ వీల్ డ్రైవ్‌పై డిస్కౌంట్..
మారుతి గ్రాండ్ విటారా హైబ్రిడ్ సిగ్మా, డెల్టా, జీటా, ఆల్ఫా వేరియంట్‌లతో పాటు ఆల్ వీల్ డ్రైవ్ వేరియంట్‌లపై డిస్కౌంట్లను అందిస్తోంది మారుతీ సంస్థ. ఈ ధర రూ. 11.42 లక్షల నుంచి రూ. 20.68 లక్షల వరకు ఉంటుంది. ఈ కారు ఫుల్ ట్యాంక్ మీద 1200 కిమీల రేంజ్ ఇస్తుంది.

మారుతి గ్రాండ్ విటారా హైబ్రిడ్ ఇంజిన్..
మారుతి, టయోటా సంయుక్తంగా హైరైడర్, గ్రాండ్ విటారాలను తయారు చేశాయి. హైరైడర్ లాగానే, గ్రాండ్ విటారాలో మైల్డ్ హైబ్రిడ్ ఇంజిన్ ఉంది. ఇది 1462 15తో వస్తోంది. ఇది 6,000 వద్ద 100 శక్తిని, 4400 వద్ద 135 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది మైల్డ్ హైబ్రిడ్ వ్యవస్థను కూడా కలిగి ఉంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ లేదా 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్‌తో జతచేయబడింది. కారు మైలేజ్ గురించి మాట్లాడుతూ, బలమైన హైబ్రిడ్ మైలేజీని అందిస్తుంది. మైల్డ్ హైబ్రిడ్ 5-స్పీడ్ మీ 21.11మైలేజీని ఇస్తుంది. అదే సమయంలో, మైల్డ్ హైబ్రిడ్ 6-స్పీడ్ మైలేజ్ 20.58.

# జియో వినియోగదారులకు షాక్

### -రోజు 1జీబీ డేటా, కాలింగ్ ప్లాన్ నిలిపివేత!




గత సంవత్సరం జూలైలో, జియో, ఎయిర్‌టెల్‌తో సహా అన్ని ప్రైవేట్ టెలికాం ఆపరేటర్లు తమ రీఛార్జ్ ప్లాన్ ధరలను పెంచినప్పుడు భారతీయ మొబైల్ వినియోగదారులు షాక్ అయ్యారు. ఈ సంవత్సరం ఇలాంటి ధరల పెరుగుదల కనిపించనప్పటికీ, ఆపరేటర్లు కొన్ని ప్లాన్ ప్రయోజనాలను సర్దుబాటు చేస్తున్నారు. అయితే ఇటీవల భారతదేశపు అతిపెద్ద టెలికాం ఆపరేటర్ జియో దాని ఆఫర్ల నుండి రోజుకు 1+ప్లాన్‌లను తొలగించింది. కంపెనీ పోర్ట్‌ఫోలియోలో ఇకపై రోజుకు 1%+డేటాను అందించే రీఛార్జ్ ప్లాన్ లేదు. ఇప్పుడు నిలిపివేసిన ఈ ప్లాన్ 28 రోజుల పాటు 1%+ డేటా, అపరిమిత కాలింగ్, రోజుకు 100 లను అందించింది. జియో ఇప్పుడు రోజుకు 1.5%+ప్లాన్‌లను అందిస్తుంది. ఇప్పుడు జియో రోజువారీ డేటా ప్లాన్‌లు 28 రోజుల సర్వీస్‌కు రూ.299 నుండి ప్రారంభమవుతాయి. అంటే గతంలో రూ.249 ప్లాన్‌కు సభ్యత్వం పొందిన వినియోగదారులు అదనంగా రూ.50 ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ ధరకు వారు రోజుకు 1.5%+ డేటా, అపరిమిత కాలింగ్, రోజుకు 100 లు పొందుతారు. జియో ఇప్పటికీ తన విలువ రీఛార్జ్ ప్లాన్‌ను రూ.189కే అందిస్తోంది. ఇది అపరిమిత కాలింగ్, మొత్తం 2%+ డేటా, 300 లను 28 రోజుల పాటు అందిస్తుంది. జియో రోజుకు 1%+ డేటాను అందించే ప్రీపెయిడ్ ప్లాన్‌లను తిరిగి ప్రవేశపెడుతుందా లేదా అనేది ఖచ్చితంగా తెలియదు. అయితే, టెలికామ్‌టాక్ నివేదిక ప్రకారం.. కంపెనీ ప్లాన్‌ల గురించి తెలిసిన ఒక మూలం జియోలో ఇప్పటికీ ఈ ఎంపిక అందుబాటులో ఉంటుందని, అయితే ఇది దుకాణాలు లేదా రిటైలర్ల ద్వారా మాత్రమే రీఛార్జ్ చేసుకుంటేనే సాధ్యమవుతుందని పేర్కొంది. ఈ మార్పు 2025 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో జియో సగటు వినియోగదారు ఆదాయం ను పెంచుతుందని భావిస్తున్నారు. కొత్త సెటప్‌తో కస్టమర్లు తమ ప్లాన్‌లను తరచుగా రీఛార్జ్ చేసుకునే అవకాశం ఉంది. లేదా ఖరీదైన ప్యాకేజీలను ఎంచుకునే అవకాశం ఉంది. ఇది కంపెనీ మొత్తం ఆదాయాలలో పెరుగుదలకు దారితీస్తుంది.

# రైల్వే ట్రాక్‌పై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు

భారతీయ రైల్వేలు దేశంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణించే ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో రైళ్లను నడుపుతున్నాయి. వీటిలో ప్యాసింజర్ రైళ్లు, సరుకు రవాణా రైళ్లు కూడా ఉన్నాయి. ఛార్జీలు తక్కువగా ఉండటం కారణంగా సామాన్యులు సైతం రైలు ప్రయాణాన్ని ఇష్టపడుతుంటారు. సౌకర్యవంతమైన సీట్ల నుండి సౌకర్యాలు, టాయిలెట్ సౌకర్యాల వరకు ప్రయాణికుల ప్రయాణం సౌకర్యవంతంగా మారుతుంది. అదే సమయంలో భారతీయ రైల్వేలు కూడా ప్రతిరోజూ తన ప్రయాణికుల కోసం కొత్త ట్రాక్‌లను వేస్తాయి. కొత్త, అద్భుతమైన వంతెనలను నిర్మించడం ద్వారా రికార్డులు సృష్టిస్తాయి. ఈ క్రమంలో ట్రాక్‌ల మధ్య సౌర ఫలకాలను ఏర్పాటు చేసిన మరో అద్భుతమైన పనిని భారతీయ రైల్వేలు ప్రారంభించాయి.

**సౌర ఫలకాలను ఎక్కడ ఏర్పాటు చేస్తారు?:**
భారతీయ రైల్వేలు రైల్వే ట్రాక్ మధ్యలో సౌర ఫలకాలను ఏర్పాటు చేశాయి. బనారస్ రైల్ ఇంజిన్ ఫ్యాక్టరీ దీనిని ప్రారంభించింది. ఈ 70 మీటర్ల పొడవైన రైలు ట్రాక్‌పై 28 సౌర ఫలకాలను ఏర్పాటు చేశారు. వాటిలో అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఇవి తొలగించగల సౌర ఫలకాలు. అంటే ఈ సౌర ఫలకాలను అనుకున్నప్పుడు తొలగించుకోవచ్చు. ఈ ప్యానెల్‌ల నుండి విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది.

**ఎంత విద్యుత్ ఉత్పత్తి అవుతుంది?:**
వారణాసి రైల్ ఇంజిన్ ఫ్యాక్టరీలోని 70 మీటర్ల రైల్వే ట్రాక్ వెంబడి భారత రైల్వేలు ఏర్పాటు చేసిన 28 సోలార్ ప్యానెల్స్ గురించి రైల్వే బోర్డు సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. ఈ ప్యానెళ్లు 15 కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయని, దీనిని ఇంజిన్‌ను నడపడానికి, ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చని తెలిపారు.

# ఎక్స్-షోరూమ్ - ఆన్-రోడ్ ధర మధ్య తేడా ఏమిటి?

## ఇంత వ్యత్యాసం ఎందుకు?

మీరు కారు కొనబోతున్నట్లయితే మీరు రెండు విషయాల గురించి విని ఉంటారు. ఒకటి కారు ఎక్స్-షోరూమ్ ధర, మరొకటి కారు ఆన్-రోడ్ ధర. కానీ రెండింటి మధ్య తేడా ఉంటుంది. ఎక్స్-షోరూమ్ ధర, ఆన్-రోడ్ ధర మధ్య గణనీయమైన వ్యత్యాసం ఉంది.

**ఎక్స్-షోరూమ్ ధర ఎంత?**
కారు ఉన్నవారికి దీని గురించి తెలుసు. కానీ కారు లేనివారికి తెలియదు. కొందరు కారు లేకున్న దీని గురించి తెలిసే ఉంటుంది. ఒక కంపెనీ తన కొత్త కారును ప్రారంభించినప్పుడు అది కారు ఎక్స్-షోరూమ్ ధరను నిర్ణయిస్తుంది. ఇది కారు అసలు ధర కాదు. ఎక్స్-షోరూమ్ ధర అంటే కారుకు సంబంధించిన ఇతర ఖర్చులను కలిగి ఉన్న ధర. ఇది కారు ధర మాత్రమే అని చెప్పవచ్చు. కానీ ఇతర అవసరమైన ఖర్చులను ఎక్స్-షోరూమ్ ధరకు జోడించినప్పుడు ఆన్-రోడ్ ధర ఏర్పడుతుంది.

**ఆన్-రోడ్ ధర ఎంత?**
రోడ్డు పన్ను, బీమా మొదలైన ఇతర అవసరమైన ఖర్చులను కారు ఎక్స్-షోరూమ్ ధరకు జోడించినప్పుడు దానిని ఆన్-రోడ్ ధర అంటారు. ఇందులో రోడ్డు పన్ను, బీమా, కారు ఉపకరణాల ధర ఉంటాయి. కస్టమర్ చేసిన పూర్తి, చివరి చెల్లింపును ఆన్-రోడ్ ధర అని చెప్పవచ్చు.



రెండింటి మధ్య ఎంత తేడా ఉంది?
మీరు అత్యధికంగా అమ్ముడవుతున్న కార్లలో ఒకటైన మారుతి సుజుకి స్విఫ్ట్ కొనడానికి వెళ్లి దాని బేస్ మోడల్‌ని డల్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 6,49,000. ఇందులో మీరు రోడ్డు పన్నుగా రూ. 60,510, బీమా కోసం రూ. 31,200 చెల్లించాలి. దీనితో పాటు కారు ఎక్స్ట్రా ఫిటింగ్ సహా ఇతర చిన్న ఖర్చులకు మీరు కొంచెం ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. అయితే, మీరు కొనాలనుకుంటున్న వస్తువుల ధరను ఉపకరణాలు కవర్ చేస్తాయి. దీని తర్వాత మీరు కారుకు పూర్తి, తుది చెల్లింపును రూ. 7,41,510 చెల్లించాలి. ఇది కారు ఆన్-రోడ్ ధర. ఈ ధరను ఉదాహరణగా పేర్కొన్నాము. ప్రతి కారు ఆన్-రోడ్ ధర రాష్ట్రం, నగరాన్ని బట్టి మారవచ్చు. మీరు మీ రాష్ట్రం, నగరానికి ఆన్-రోడ్ ధరను తనిఖీ చేయాలి.

ఇది కూడా : ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటంటే 1.2 లీటర్ల కంటే తక్కువ ఇంజన్లు ఉన్న కార్ల ఎక్స్-షోరూమ్, ఆన్-రోడ్ ధరల మధ్య వ్యత్యాసం లక్ష రూపాయల కంటే తక్కువ. మరోవైపు, 1.2 లీటర్ల కంటే ఎక్కువ ఇంజన్లు ఉన్న కార్ల ఎక్స్-షోరూమ్, ఆన్-రోడ్ ధరల మధ్య వ్యత్యాసం లక్ష రూపాయల కంటే ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

## ఘనంగా కాసాని జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలు



**అల్వాల్, ఆగస్టు, 19 (నినాదం):** జాతి రత్న శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదినం వేడుకలుజాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ కాసాని విరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు శ్రీ తోటల సురేందర్ ముదిరాజ్ పరివేక్షణలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ మహిళా అధ్యక్షురాలు,శ్రీమతి శారదగ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు,శ్రీమతి మాలతి పాల్గొన్నారు మల్కాజిగిరి నియోజక వర్గం నుండి,అధ్యక్షులు,ఈట లక్ష్మి నారాయణ ముదిరాజ్ అధ్యవర్యం లో ,ప్రధాన కార్యదర్శి చింతల శ్రీశైలం ముదిరాజ్ పరివేక్షణలో మల్కాజిగిరి నియోజక వర్గం మహిళా కమిటీ సభ్యుల చేత కాసాని జ్ఞానేశ్వర్‌కు గజమాలతో సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలోభాగ్యలక్ష్మి,సుజాత, సంగీత, సరస్వతి,తో పాటు బారి సంఖ్యలో మహిళా సోదరి మణులు పాల్గొన్నారు. కార్యక్రమంలోఅనిల్ ,చింతల సాయిబాబా, అనంత్ , సిహెచ్ శ్రీనివాస్,దుంపల చంద్రశేఖర్, బి రాజేష్,తో పాటు మల్కాజిగిరి నియోజక వర్గం లోని 9 డివిజన్ ల నుండి ముదిరాజ్ కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు అధ్యక్షుడు ఈటెల లక్ష్మీనారాయణ తెలిపారు.

## పిట్టల సత్తయ్యకు మాజీ ఎమ్మెల్యే నివాళులు



**అల్వాల్. ఆగస్టు 19 (నినాదం):** వినాయక్ నగర్ నగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల శ్రీనివాస్ తండ్రి పిట్టల సత్తయ్య భౌతిక కాయానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంతరెడ్డి, వెంకటేష్ యాదవ్, గుండా నిరంజన్ ,పిట్టల నాగరాజు, మహ్మద్ యూసిఫ్ సయ్యద్ మబ్బు, ఎస్ ఆర్ ప్రసాద్, ప్రవీణ్, సంతోష్, రాందాస్,బాల్ రాజ్ యాదవ్, అగమయ్య,యాదగిరి, ఆశా, ప్రభా,అర్వరాజు, యాది, ఇస్తారీ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు పారితోషికాలు చెల్లించాలి



**అల్వాల్. ఆగస్టు 19 (నినాదం):** అల్వాల్ పి. హెచ్. సి వద్ద జరిగిన ధర్నాలో ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూమేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు నేటికి జూలై నెల పారితోషికాలు రాలేదు. నేటికీ పారితోషికాలు రాకపోవడంతో జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్లు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఉన్న అధికారులు ఆశా వర్కర్ల పారితోషికాలను ప్రతి నెల ముగింపు (30వ తేదీ) లోపు చెల్లించేవారు. కానీ ఇప్పుడు ఆశా వర్కర్లకు పారితోషికాలు గతంలో చెల్లించినట్లు సకాలంలో రావడం లేదు. దీంతో ఆశా వర్కర్లు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. కావున జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలని, భవిష్యత్తులో ఈ విధంగా అలస్యం జరగకుండా ప్రతి నెల ముగింపు (30వ తేదీ) లోపు చెల్లించాలని, ఆగస్టు నెల పారితోషికాలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు రాజకుమారి,సుగుణ, జ్యోతి ఎస్., పి జ్యోతి,భాగ్య,అనురాధ మరియు ఆశావర్ప్ పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలి



**నాచారం, ఆగస్టు 19 ( నినాదం) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీలో ఏఐజి హాస్పిటల్ గ్రాన్యూల్స్ ఇండియా సంయుక్తంగా ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు మాట్లాడుతూ మహిళలకు సుమారు 8000 రూపాయల ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, రొమ్ము కాన్సర్ అవగాహన కార్యక్రమం మరియు బిపి, షుగర్ టెస్టులు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా చిగురిపాటి ప్రజ్ఞ, భవాని నగర్ కాలనీ అధ్యక్షుడు సుక్క గణేష్, నిర్మల, వెంకట్ రెడ్డి, తిరుపతి మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరిశుభ్రత అలవాటుగా మార్చుకోవాలి

**అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**

**తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ ఆకస్మిక తనిఖీ**

**వర్షాకాలం జాగ్రత్తలపై సూచనలు**





**మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి, ఆగస్టు19,(నినాదం):** విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మంగళవారం కీసర మండలం అంకిరెడ్డి పల్లిలో ఉప్పల్, కుత్బుల్లాపూర్ లకు నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. వంట గది, స్టోర్ ను పరిశీలించి, వంట పదార్థాలపై ఎలాంటి పురుగులు, దోమలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మూతలు ఉంచాలని, భోజనం పూర్తి నాణ్యతగా వండి వడ్డించాలని, ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య లోపం, ఆహారం కలుషితం వంటి కారణాలవల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకూడదని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, అంతేకాక పరిసరాలు సైతం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను, ఉపాధ్యాయులను ఆదేశించారు. స్కూల్, కాలేజీ స్ట్రేంత్ ఎంత మంది విద్యార్థులున్నారని, బిల్డింగ్ అద్దె ఎంత చెల్లిస్తున్నారని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులలో తిరిగి విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు తెలిపారు.

మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా అని ఆరా తీశారు. అనంతరం స్టోర్ లోని వంట సామాగ్రిని పరిశీలించి ఎక్సైరీ డేట్ ఎప్పటికప్పుడు చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో ప్రిన్సిపల్ రాజమణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక చిత్రం వెయ్యి పదాల అర్థాన్ని తెలుపుతుంది

**చేవెళ్లలో ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం**

**శాస్త్రవేత్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి నివాళులర్పించిన ఫోటోగ్రాఫర్లు**



**చేవెళ్ల ఆగస్టు 19(నినాదం):** ఒక చిత్రం వెయ్యి పదాల అర్థాన్ని తెలుపుతుందని ఫొటోగ్రఫీ యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డమీద బాలరాజ్ అన్నారు. మంగళవారం చేవెళ్ళ మున్సిపల్ పరిధిలోని మంగళవారం ఆర్ఆర్ ఫిలిం స్టూడియో రాజు ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గుట్టమీది బాలు పాల్గొన్నారు. అనంతరం బాలు మాట్లాడుతూ ఆచరణాత్మక ఫోటోగ్రఫీ పద్ధతిని మొదట కనుగొన్న శాస్త్రవేత్త లూయిస్ డాగ్యురే ఫోటోగ్రఫీ చిత్రాలను తీయడాన్ని డాగ్యురే ఆగస్టు 19, 1839న, మొదటి ఫ్రెంచ్ ప్రభుత్వంలో ఆగస్టు 19ని ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంగా ప్రకటించింది.ఒక చిత్రం అనేక విషయాలను తెలుపుతుంది. ఇది అనేక భావోద్వేగాలు, భావనలను కలిగిస్తుంది.దీనిది విశ్వభాష మనసుకు ఆహ్లాదాన్ని కలిగించే ప్రతి దృశ్యాన్ని ఫొటో రూపంలో బంధించి, విలువైన జ్ఞాపకంగా మనతో ఉంచుకోవచ్చు. వీటిని చూసినప్పుడల్లా పాత గుర్తులను నెమరువేసుకునే అవకాశం ఉంటుంది.మనకు కావాల్సిన వ్యక్తులు, ప్రకృతి అందాలు, పక్షులు - జంతువులు, కాలానికి అనుగుణంగా వచ్చే మార్పులు ఇలా ప్రతిదీ మనం చిత్తరువుగా భద్రపరచుకోవచ్చు.ప్రస్తుత డిజిటల్ యుగంలో స్మార్ట్ఫోన్ల వాడకం పెరిగాక ప్రతి సందర్భాన్ని తీపి గుర్తుగా మలుచుకునేందుకు ఫొటోలను తీసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలోని రాఘవేందర్, మహేష్, దేవేందర్, ప్రవీణ్, వెంకటేష్, శ్రీశైలం ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# డీప్ ఫేక్, సైబర్ భద్రతపై గీతంలో కార్యశాల





**లాంఛనంగా ప్రారంభించిన ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ నరహరి శాస్త్రి**

**జిన్నారం/ పటాన్ చెరు ఆగస్టు 19 (నినాదం):** గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం (సీఎస్ఈ) ఆధ్వర్యంలో 'సైబర్ భద్రతలో డీప్ ఫేక్ బెదిరింపులు: గుర్తింపు, నివారణ, నైతిక సవాళ్లు' అనే అంశంపై రెండు వారాల (12 రోజుల) అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్ డీపీ) నిర్వహిస్తున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) శిక్షణ, అభ్యాసం (ఏటీఏఎల్) అడ్వాన్స్ డ్ పథకం కింద ఏర్పాటు చేసిన ఈ కార్యశాలను ఐఐటీ హైదరాబాదు ప్రొఫెసర్ డాక్టర్ నరహరి శాస్త్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రాథమిక పరిజ్ఞానంలో భారతీయుల శక్తి, సామర్థ్యాలను ప్రముఖంగా ప్రస్తావించారు. డిజిటల్ యుగంలో ముందుకు సాగడానికి కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్, పెద్ద భాషా నమూనాలు (ఎల్ఎల్ఎం) వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికలను మనం స్వీకరించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఇప్పటికే మనం పారిశ్రామిక విప్లవం, ఆటోమేషన్ వంటి వాటిని అందిపుచ్చుకోలేకపోయామని, కానీ ఈసారి అది పునరావృతం కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న వారంతా వినూత్న విధానాలను అవలంబించాలని ప్రోత్సహించారు. ప్రతిభను పెంపొందించుకోవాలని, బోధనతో పరిశోధనను అనుసంధానించాలని, సురక్షితమైన డిజిటల్ విధానాన్ని నిర్మించడంపై దృష్టి పెట్టాలని అధ్యాపకులకు డాక్టర్ నరహరి శాస్త్రి సూచించారు. ఇంత మంచి కార్యశాల నిర్వహణ బాధ్యతను తమపై ఉంచినందుకు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ఏఐసీటీఈకి కృతజ్ఞతలు తెలియజేశారు. మనం (భారతీయులు) ఎవరికీ తీసిపోమని, జ్ఞాన ఉత్పత్తి, సాంకేతిక ఆవిష్కరణలలో ముందుండి ప్రపంచాన్ని ఏలాలని ఆయన అభిలషించారు. సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని గీతంకు తీసుకొచ్చేందుకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ అక్కలక్ష్మి తన స్వాగతోపన్యాసంలో అతిథులను ఆహ్వానించారు. ఐఐటీ హైదరాబాదు, ట్రిబుల్ ఐటీ, హైదరాబాదు విశ్వవిద్యాలయం, ఐబీఎం, గూగుల్, టెక్ మహీంద్రా, ఇతర ఐటీ సంస్థల నుంచి ప్రముఖ వక్తలు ఈ రెండు వారాల కార్యశాలలో పాల్గొంటారని తెలియజేశారు. ఆగస్టు 30 వరకు కొనసాగనున్న ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో డీప్ ఫేక్ బెదిరింపుల పెరుగుతున్న ముప్పుకు వ్యతిరేకంగా సైబర్ భద్రతను బలోపేతం చేయడంపై ఇందులో పాల్గొనేవారికి విలువైన అంతర్దృష్టులను అందించనున్నారు.

## నవోదయలో చేరండి.. నాణ్యమైన విద్యను అభ్యసించండి

**ఈ నెల 17 వరకు ఆన్‌లైన్లో విద్యార్థులు దరఖాస్తులు చేసుకోండి**

**తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్**



**జవహర్‌నగర్, ఆగస్టు 19(నినాదం):** నవోదయలో చేరండి... నాణ్యమైన విద్యను విద్యార్థులు అభ్యసించాలని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవోదయలో చదువుతోపాటు విద్యార్థులు ఆటల్లో ప్రావీణ్యం సాధిస్తారని, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యాలయాలు సెంట్రల్ సిలబస్ తో విద్యనుబోధిస్తారన్నారు. నవోదయ విద్యాలయాల్లో చదువునభ్యసించిన విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో ప్రముఖ హోదాల్లో ఉన్నారని, ఇటీవల ఓ విద్యార్థిని మైక్రోసాఫ్ట్ సంస్థలో ఏడాదికి రూ. 51లక్షల ప్యాకేజీతో ఉద్యోగానికి ఎంపికైందని, ఇందుకు నిదర్శనంగా నవోదయాలు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు నవోదయలో 6వ తరగతి ప్రవేశానికై ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని, చివరి తేది ఈ నెల 27 వరకు ప్రభుత్వం పొడగించిందని పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు https://cbseitms.gov.in/nvs వెబ్సైట్ను దర్శించి ఉచితంగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# డివిజన్ అభివృద్ధే ధ్యేయం

**• కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్**



**అల్వాల్. ఆగస్టు 19 (నినాదం):** మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు.రుక్మిణి ఎంక్లేవ్ శివంబావి దగ్గర మంచినీటి పైప్ లైన్ కు శంకుస్థాపన పనులు చేసిన స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ ఆయన మాట్లాడుతూతనడివిజన్ ను ఆదర్శమైన అన్ని మౌలిక వసతులను కల్పించుట తన ముఖ్య ఉద్దేశం అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో ఎన్నో పనులు తన హయాంలో జరుగుతున్నాయని ప్రజల సహకారం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు డేవిడ్, రాంచందర్, నరసింహ, గంగాధర్, లావణ్య, జగన్మోహన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, లడ్డు, శ్రీశైలం యాదవ్, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, దేవేందర్, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 19 (నినాదం) :** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిది గొప్ప వరము లాంటిదని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హనుమంత రెడ్డి తెలిపారు. పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా ఆర్థిక స్తోమత లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసి పరిస్థితి వివరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల పరిస్థితిని విని కొలను హనుమంత రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి ( సి ఎం ఆర్ ఎఫ్ ని మంజూరు చేయించి మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. అందులో భాగంగా 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎన్.టి.ఆర్ నగర్ వాసులు కుర్వ రంగన్న కు రూ.36,500/-, 130 డివిజన్ సూరారం కాలనీ వాసులు ఆకుల డానియల్ కు రూ.25వేలు, 125 డివిజన్ గాజులరామారం చెందిన పి.నాగేష్ కు రూ.37,500/-ల సి ఎం ఆర్ ఎఫ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హనుమంత రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువైనందుకు పల్లెపల్లెకు బిజెపి



**చేవెళ్ల ఆగస్టు 19(నినాదం):** ప్రజలకు చేరువైఎందుకు పల్లె పల్లెకు బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని చేవెళ్ల మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి, యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు.భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు 21తేదీన సాయంత్రం 3 గంటలకి చేవెళ్ల కు రానున్నారని తెలిపారు. అనంతరం చన్వెల్లి గ్రామం లో రైతులతో సమావేశంలో పాల్గొంటారు. ఖానాపూర్ గెట్ ఇంద్రారెడ్డి నగర్ లో రాత్రి భాస చేసి 22 రోజున ఆలూర్ గ్రామం లో 11 గంటల కి మహిళలతో సమావేశం అనంతరం 3 గంటలకి ఇంద్రారెడ్డి నగర్ లో యువ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ మేరకు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని మున్సిపల్ అధ్యక్షులు అత్తిలి అనంతరెడ్డి మండలం అధ్యక్షులు మున్నూరు శ్రీకాంత్ రెడ్డి యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి జై శంకర్ శర్వలింగం రవీందర్ రెడ్డి ఇంద్రసేన రెడ్డి పత్తి సత్యనారాయణ అశోక్ ఉమాశంకర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి శ్రీనివాస్ తిరుపతి రెడ్డి సందీప్ కృష్ణ గణేష్ గోవర్ధన్ శ్రీనివాస్ జై సింహా రెడ్డి యోగేష్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కేంద్రీయ విద్యాలయంలో 54వ జాతీయ క్రీడోత్సవాలు



**అల్వాల్, ఆగస్టు 19( నినాదం):** సికింద్రాబాద్ బోలారం పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ లోని ఈనెల19 నుండి 23 వ వరకు 14 నుండి 19 వయస్సులోపు బాలికల) 54వ జాతీయక్రీడోత్సవాలు,ఆర్చరీ, విలువిద్యలు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా పి.ఎం.శ్రీ కేంద్రీయవిద్యాలయ, బోలారంలో ఆవాస వ్యవస్థ కల్పించబడినది. ఈ కార్యక్రమంలో 20 రీజియన్లు నుండి 150 విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా భూషణ్(కమాండెంట్), విద్యాలయ చైర్మన్ 1 ఇఎంఇ సెంటర్ బ్రిగేడియర్ ప్రశాంత్, నామినీ చైర్మన్ కల్నల్ ఉదయ్ వర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకుప్రిన్సిపాల్ వీణా అనిల్ కుమార్ రోటే స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల వలన సర్వాంగీన వికాసం జరుగునని, ఆర్చరీలో మరో దీపికా కుమారి రావాలని విద్యార్థినులను ఆశీర్వాదించారు.ఈ క్రీడల నిర్వహణ ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని అన్నారు. ముగింపు సందర్భంగా హెచ్.ఎం అనితా హేమంత్ అతిథులకు ధన్యవాదాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారిగా డి.ఆంజనేయ స్వామి

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 19 (నినాదం) :** నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారిగా డి.ఆంజనేయ స్వామి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రాంతీయ సైనిక సంక్షేమాధికారిగా పని చేస్తున్న ఆంజనేయ స్వామికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయిన విషయం తెల్సిందే. ఈ మేరకు కామారెడ్డి జిల్లాలలోని మాజీ సైనికులకు, మాజీ సైనిక వితంతువులకు వారిపై ఆధారపడిన వారి కుటుంబ సభ్యులకు డి.ఆంజనేయ స్వామి నియమితులైనారని తెలిపారు. ఇది వరకు పని చేసిన డి.రమేష్ పదవి విరమణ చేయడంతో ఆంజనేయ స్వామిని నియమించినట్లు తెలిపారు.

## రోడ్డుపై నిలిచిన వర్షం నీటిని తొలగింపజేస్తున్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ ద్వారకా నగర్, ఉషోదయ కాలనీ ఫేస్ 2 లో వర్షాల సందర్భంగా రోడ్లపై నిలిచిపోయిన వర్షం నీటిని, డ్రైనేజ్ సమస్యను హైడ్రా, వాటర్ వర్క్స్ సిబ్బంది సమన్వయంతో సమస్యను పరిష్కరింపజేసిన బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి.

## ఆపదలో ఆదుకోవడంలోనే మానవత్వం



**బాల రక్ష భారత్ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయం**

**జవహర్‌నగర్ కార్పొరేషన్ మేనేజర్ నగేష్ బాబు**

**జవహర్‌నగర్, ఆగస్టు 19(నినాదం):** ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే మానవతా విలువలు పెరుగుతాయని. సమాజంలో ప్రతి ఒక్కరూ మానవత్వానికి నిదర్శంగా నిలవాలని జవహర్ నగర్ కార్పొరేషన్ మేనేజర్ నగేష్ బాబు పిలుపు నిచ్చారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ ఎన్టీఆర్ నగర్లో ప్రపంచ మానవతా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల రక్షభారత్ ఆర్గనైజేషన్ సభ్యుడు రాజుయాదవ్ ఆధ్వర్యంలో సేల్స్ఫర్స్ సహకారంతో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ బాబు మాట్లాడుతూ మానవుడు స్వార్థాన్ని, అహంకారాన్ని వీడినప్పుడే సమాజంలో గౌరవం దక్కుతుందని, పేదరికంలో ఉన్న వారికి తోచిన సహాయం చేయడం అలవాటు చేసుకోవాలని అన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను విస్మరించవద్దని, దివ్యాంగులను ఆదరించాలని పేర్కొన్నారు. మానవత విలువలపై ప్రజల్లో చైతన్యం కల్పించడం బాల్రక్ష భారత్ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయమన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ లక్ష్మి, బాలక్ష భారత్ తెలంగాణ మేనేజర్ రంగనాథన్, రజనీకాంత్, ఆశావర్కర్లు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో పనులు ప్రారంభించి పూర్తిచేయండి

**నాణ్యత విషయంలో రాజీపడొద్దు**

**ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఐడిఎస్ఎంటిని పరిశీలించిన**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, ఆగస్టు 19 (నినాదం) :** ఐడిసిఎంటి పనులు వెంటనే ప్రారంభించి నిర్ణీత సమయానికి పనులు పూర్తి చేయాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఐడిసిఎంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, చెత్త చెదారంతో మురికి కూపంగా మారిన ఐడిసిఎంటికి మౌలిక సదుపాయాలు కల్పించి ఆధునీకరించి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందు బాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో నిధులు కేటాయించడం జరిగిందని టవర్ సర్కిల్ ప్రాంతంలో పార్కింగ్ స్థలం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పదిహేను సంవత్సరాల క్రితం నిర్మించిన ఐడిసిఎంటి భవనం ఉపయోగంలేకుండా పోయిందని అందుకే దాన్ని 79 లక్షలతో ఆధునీకరించి పార్కింగ్ తో పాటు షట్టర్స్ ను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింద న్నారు. నాణ్యత విషయంలోగాని నిర్ణీత సమయంలోగా పనులు పూర్తి చేయడంలోగానీ ఎక్కడా రాజీపడకుండా పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఇంజరింగ్ అధికారులలో ఈఈ రొడ్డ యాదగిరి, డిప్యూటీ ఈఈ రాజేంద్ర ప్రసాద్, ఎఈ సతీష్, అజ్మల్ తదితరులు ఉన్నారు.

# జ్ఞాపకాలను పదిలం చేసేది ఫోటో

**ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు**

**మాజీ మేయర్ సునీల్ రావు**



**కరీంనగర్, ఆగస్టు 19(నినాదం) :** అందమైన జ్ఞాపకాలు, తియ్యటి అను భూ తులు, మధుర ఘట్టా లు, వెలకట్టలేని దృశ్యాలను పదికా లాలపాటు పదిలంగా మన కళ్ళ ముందు ఉంచేదే ఫోటోగ్రఫీ అని బిజెపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ తిరుమల్ నగర్ లోని రవివర్మ స్టూడియోలో నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరై ఫోటో కెమెరా పితామహుడు లూయిస్ డాగెర్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు. ఫోటోగ్రాఫర్లను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ వై.సునీల్ రావు మాట్లాడుతూ, ఆధునిక కాలంలో మానవ జీవితంతో ఫోటోగ్రఫీకి విడదీయలేని బంధం ఉందని తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో వచ్చిన మార్పులను గుర్తు చేసుకున్నారు. మధురస్మృతులను ఎప్పటికీ జీవితకాలం గుర్తుండేలా చేసేవాళ్ళు, సమాజాన్ని జాగృతం పరిచే వాళ్ళు ఫోటోగ్రాఫర్లని కొనియాడారు. చరిత్రను చాటి చెప్పేది.. చరిత్ర ఆనవాళ్లు కాపాడేది ఫోటోలు మరియు ఫోటోగ్రాఫర్స్ అని అన్నారు. జిల్లాలోని ఫోటో, వీడియో గ్రాఫర్స్ అందరికీ వరల్డ్ ఫోటోగ్రఫీ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాలిపెల్లి రవివర్మ, విరాట్, గిరీష్, కనపర్తి శ్రీనివాస్, కౌశిక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ కార్తీక్




**జమ్మికుంట, ఆగస్టు 19 (నినాదం):** జమ్మి కుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగంపేట గ్రామ ములో డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిం చడం జరిగినది, ఈ వైద్య శిబిరంలో 41 మంది గ్రామస్తులకు వైద్య పరీక్ష లు నిర్వహించి మందులు పంపి ణీ చేయ డం జరిగినది, 4 మంది జ్వర పీడి తుల ను గుర్తించి వారి రక్త పూతల నమూనా లను సేకరించి వ్యా ధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించడం జరి గింది. వైద్య శిబిరంలకు వచ్చిన గ్రామస్తులకు డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహనరెడ్డి సీజనల్ వ్యాధులు వ్యాపించు విధానం, తీసుకోవలసిన జాగ్రత్త లను క్లుప్తంగా వివరించి చెప్పి నారు, వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించా లన్నారు, అసంక్ర మిత వ్యాధులు మధుమేహం, రక్తపోటు వ్యాధుల పై అవగహన కల్పిస్తూ వారు తీసుకోవలసిన ఆహార అలవాట్ల గురించి వివరించి చెప్పినారు, 13 సంవత్సరములు పై బడిన మహిళలం దరూ ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా ప్రతి మంగళవారం మరియు శుక్ర వారం ఆరోగ్య మహిళా క్యాంపులకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, రామక్రిష్ణ ల్యాబ్ టెక్నీషియన్ నరేందర్ హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు శ్రీముఖి, తిరుమల, నాగంపేట కార్యదర్శి అంకుస్, కారోబార్ రమేష్, గ్రామస్తులు మొదలగు వారు పాల్గొన్నారు.

# నీటి విలువ తెలుసుకోండి పొదుపుగా వాడుకోండి

**మిషన్ భగీరథ నీటిని వృధా చేయకండి**

**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**



**జమ్మికుంట, ఆగస్టు 19 (నినాదం) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు నీటిని వృధా చేయకుండా వాటిని నిల్వ చేసుకోవాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మిషన్ భగిరథ నీళ్లు వచ్చేటప్పుడు తమకు అవసరమైన నీటిని నిల్వ చేసుకో వాలని, నీటిని వృధా చేయకుండా వాటికి క్యాప్ లు బిగిం చాలని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ నీరు అధిక స్పీడ్ తో వస్తాయని, అదే మాదిరిగా ఆఫ్ చేసినప్పుడు రివర్స్ లో కూడా ప్రజలు వాటర్ లో వేసిన, ఇంటి ముందు డ్రైనేజ్ లో వేసిన పైప్ నుండి నీటిని వెనక్కి తీసుకొని, పైప్ లోనే స్టోర్ చేసుకుంటాయని, నీటిని మళ్ళీ విడుదల చేసినప్పుడు తిరిగి అదే పైపు నుండి నీరు వచ్చి దానిని సేవించిన వారికి రోగులు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు గమనించి పైపులకు డమ్మీలు బిగించుకోగలరని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మీ ఇంటి చుట్టూ పరిసరాలలో కొబ్బరి బొండాలు, టైర్లు వంటి వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండి, దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని, వారంలో రెండు రోజుకు డ్రై డే నిర్వహించాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు ఎల్లప్పుడూ ఆరోగ్యంతో ఉండాలని, పరిసరాలు ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## బావిలో పడి యువకుడు మృతి

**జమ్మికుంట, ఆగస్టు 19 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన హమాలీ శివశంకర్(25) అనే యువకుడు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన శివశంకర్ గత కొద్ది సంవత్స రాలుగా రైళ్లలో సమోసాలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. చిన్నతనంలోనే తండ్రి చనిపోగా తల్లి లతతో కలిసి కొత్తపల్లిలోని బీడీ కాలనీలో నివాసం ఉంటున్నాడు. సమోసాలు అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న శివశంకర్ మద్యానికి బానిస కావడంతో కుటుంబ సభ్యులు అది మానుకోవాలని హెచ్చరించడంతో కుటుంబ సభ్యులను బెదిరించేందుకు ఆత్మహత్య చేసుకుంటానని వ్యవసాయ బావిలో దూకగా ఈత రాకపోవడంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు బీసీ సంఘాల పూర్తి మద్దతు

**42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు**

**వెళ్లాలి లేకుంటే యుద్ధమే**

**బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు**

**నర్సింగోజు శీనివాస్**



**కరీంనగర్, ఆగస్టు 19(నినాదం) :** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఈ నెల 25వ తేదీన ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నట్లు బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ బీసీ సంఘం కార్యాలయంలో పత్రికా సమావేశంలో తెలియజేశారు. బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టి పరిస్థితులలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ, ఎన్నికలకు వెళ్లాలని ఈనెల 25న బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష చేస్తానని నిర్ణయించినందున కృష్ణన్న దీక్షకు మద్దతుగా చలో హైదరాబాద్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరి కాకుండా సామరస్య పూర్వకంగా చర్చలు జరపాలని అసలు దీనికి పద్ధతి ఏమిటి రాష్ట్ర ప్రభుత్వం మొదట తనకున్న పూర్తి అధికారం వినియోగించి కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకోవాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచడానికి ఈనెల 25న ఆర్ కృష్ణయ్య హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద సత్యాగ్రహ దీక్ష జరపాలని నిర్ణయించరన్నారు. దీనికి అన్ని కుల సంఘాల, మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి అధికారాలు వినియోగించడం లేదు కేంద్రంపై నెట్టి తప్పించుకునే మార్గాలు చూస్తుంది. కొందరు మేధావులు కొన్ని రాజకీయ పార్టీలు కేంద్రంతో పాటు సిద్ధాంతపరమైన విభేదాలతో వాస్తవాలు మాట్లాడకుండా రాజకీయ ఘర్షణ వైఖరితో కేంద్రాన్ని విమర్శిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. అసలు రాష్ట్ర ప్రభుత్వం తనకున్న పూర్తిగా అధికారాలు అస్త్రాలు ఉపయోగిం చాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేక సమస్య పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుంది. కేంద్రంపై వ్యతిరేక ప్రయత్న ప్రచారం చేస్తుం దని ప్రజలు భావిస్తున్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకునే ప్రయ త్నం చేస్తుంది రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 డి 6టి 6 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వా నికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమన్నా న్యాయపరమైన సమస్యలు భావిస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీలు కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెం బ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపిరికల్ డాటా ఉంది 50% సీలింగ్ను అధిగమించవచ్చునని సుప్రీంకోర్టు అభిప్రాయం కూడా ఉన్నది ఎంపికలు డాటా కూడా ప్రభుత్వం వద్ద ఉంది కనుక మనం సుప్రీం కోర్టుకు కేసు వెళ్లిన అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిపించే అవకాశం ఉంది. చట్ట ప్రకారమైన న్యాయ ప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుందనీ అన్నా రు. కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, కాటా వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు నరాల శ్రీకాంత్, పొన్నం అశ్విత్, జమల్ సూరజ్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ స్కూల్‌లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 19(నినాదం) :** ఫోటోగ్రఫీ చాలా గొప్ప వృత్తి అని, వృత్తి ద్వారా గొప్ప అనుభూతి, అనుభవం ఇస్తుందని చెప్ప డంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యా సంస్థలు అది .నేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా వేడుకగా నిర్వహించినటువంటి ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజంలో ఫోటోగ్రఫీకి చాలా ప్రత్యేకత ఉన్నదని ఫోటోగ్రఫీ ద్వారా ప్రజల్లో చైతన్య కల్పించవచ్చని వారు తెలిపారు. ఫోటోగ్రఫీ వృత్తి ద్వారా ఆనందంతో పాటు జ్ఞాపకాలను నెమరు వేసుకుంటామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తిం పు పొందిన వృత్తి అని గుర్తు చేస్తూ, దీని ద్వారా ఎన్నో రకాలుగా మనం ఆనందం పొందుతామని ముఖ్యంగా గడిచిన రోజుల విష యాలను సమగ్రంగా తెలుసుకోవడంలో కీలకంగా వ్యవహరి స్తుందని చెప్పారు. వ్యవహార శైలిని సైతం పెంపొందించే లక్షణం ఫోటోగ్రఫీకి ఉన్నదని ఇది ఏ వేడుక ఉండదని ఫోటోగ్రఫీ వల్లనే చేసుకునేటువంటి వేడుకలు సంపూర్ణంగా పరిగణిస్తారని చెప్పారు. ముఖ్యంగా ప్రజల్లో పలు విషయాల పట్ల ప్రముఖంగా ప్రభుత్వ యంత్రాంగం పట్ల విస్తృతంగా అవగాహన కల్పించడంలో సఫలీ కృతులు అవుతున్నారని తెలుపుతూ, ప్రభుత్వానికి సైతం చేయూ తగా ఉంటూ పలు సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని వారు అభిప్రాయపడ్డారు. సమాజానికి అన్ని వేళల్లో విశిష్టంగా సేవలు అందిస్తున్న పలు దినప త్రికల ఫోటోగ్రాఫర్లను వారు సన్మానించారు. ఎండి సుకుర్ , ఏ బాల కిషన్ రావు , గుంటపల్లి స్వామి.జనార్దన్ , మోసీం , శ్రీధర్ , జి కిరణ్ , రంజిత్, యు. దామోదర్ సన్మానం పొందిన వారిలో ఉన్నారు. పత్రికా రంగానికి చేయూతని స్తూ, వారి అభివృద్ధికి సహకరిస్తున్న నరేందర్ రెడ్డి ని పలువురు ఫోటోగ్రాఫర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఆలయంలో అన్నదానం




**జమ్మికుంట, ఆగస్టు 19 (నినాదం) :** ప్రపంచ ఫోటోగ్రఫీ 186 వ దినోత్సవాన్ని జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రము మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్ లో గల శ్రీ సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి, పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం( బొమ్మల గుడిలో) అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిన్నింటి నాగేంద్ర మాట్లా డుతూ .. మాట్లాడుతూ కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా చూపించేది , నేటి జ్ఞాపకాలను రేపటి తరానికి పదిలంగా చూపించేది ఫోటో, అండ్ వీడియో అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల ప్రధా న కార్య దర్శి బిట్ల తిరుపతి, సభ్యులు శ్రీధర్, పవన్, విజయ గిరి రాంబాబు, రత్న కుమార్ ,శివ , కొక్కుల శ్రీరాములు , పంజాల గణేష్, అవినాష్, కోటగిరి కుమార్, కుమార్, రోహిత్, పొన్నగంటి విజయ్, విగ్నేష్ ,రాజు వరం గంటి శ్రీనివాస్, పొన్నగంటి రాజు, దొడ్డే అంజి, రాజన ర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ కార్యాలయంలో ఫోటోగ్రాఫర్లకు సన్మానం

**కరీంనగర్, ఆగస్టు 19(నినాదం) :** 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సంద ర్భంగా మంగళవారం రోజున పలువురు సీనియర్ ఫోటో జర్నలిస్ట్ లను ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఫ్రెండ్స్ కల్చరర్ అకాడమీ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ ఈ సంద ర్భంగా మాట్లాడుతూ, ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో గ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫోటోలు సందర్భాన్ని బట్టి కళాత్మకంగా బంధించచడం అంత సులభం కాదన్నారు. ఫోటోలు ఓ తీయని మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతాయన్నారు. మన గతాన్ని, అందుకు సంబంధించిన జ్ఞాపకాలను గుర్తు కు తీసుకువచ్చే ఏకైక ఆధారం ఫోటో చిత్ర లేనన్నారు. కళాత్మక నైపుణ్యం క్షణాల్లో ఆలోచించే విధంగా ఫోటోలు ఉంటే , ఆ ఫోటోలు చిరస్థాయిలో నిలిచిపోతాయని ,అవే మన జ్ఞాపకాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు బండి సంపత్ కుమార్ , శానగొండ వాసు, బండ రమణారెడ్డి , మాజీ కార్పొరేటర్ అనుప్, కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కావేరి సీడ్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**



**జమ్మికుంట, ఆగస్టు 19 (నినాదం) :** కావేరి సీడ్స్ యజమాని భాస్కర్ రావు అతని కావేరి సీడ్స్ కంపని పైన చర్యలు తీసుకో వాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కావేరి సీడ్స్ మేల్ ఫిమేల్ (హైబ్రిడ్) వరి ధాన్యాన్ని కావేరి సీడ్స్ కంపెనీ యొక్క ఆర్గనైజర్ల ద్వారా గ్రామాలలో రైతులకు వేలాది ఎకరాల వరి సీడ్ ఇవ్వడం జరిగిందని, సీడ్ ఇచ్చే సమయంలో ఆర్గనైజర్లు కంపెనీ ప్రతినిధులు గ్రామాల్లోకి వచ్చి రైతులకు కంపెనీ చెప్పే దిగుబడి రానట్లయితే ఒక ఎకరాకు 75 నుండి 85 వేల రూపాయల వరకు ఇస్తామని రైతులకు హామీ ఇచ్చారని (కొన్ని ప్రాంతాల్లో ఆర్గనైజర్లు రైతులకు బాండ్ పేపర్లు కూడా రాసి ఇచ్చారు) కాని అనేక మంది రైతులకు వేలాది ఎకరాలల్లో కంపెనీ వాళ్ళు చెప్పిన దిగుబడి రాలేదని, వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయిన రైతులకు మూలిగే నక్క మీద తాడిపండు పడ్డ చందంగా కంపెనీ ప్రతినిధులు ఆర్గనైజర్లు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు 1ఎకరానికి 75 నుండి 85 వేల రూపాయలు వరకు ఇవ్వవలసి ఉండగా ఐదు నెలలు గడిచినప్పటికీ డబ్బులు ఇవ్వకుండా రైతులను ఆర్గనైజర్ల ఇండ్ల చుట్టు తిప్పుకుంటున్నారని సంపత్ రావు మండిపడ్డారు. వేల రూపాయల పెట్టుబడులు పెట్టి దిగుబడి రాక అప్పుల పాలైన రైతుల పట్ల కావేరి కంపెనీ యాజమాన్యం ఆర్గనైజర్లు వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపనియమని అన్నారు. ఆర్గనైజర్ల ఇండ్ల చుట్టూ తిరిగి తిరిగి వేసారిపోయిన రైతులు గత్యంతరం లేక నిన్న శంకరపట్నం మండలంలోని మొలంగూర్ క్రాస్ రోడ్ దగ్గర ఉన్న కావేరి సీడ్స్ కంపెనీ ముందు వందలాది మంది రైతులు వర్షంలో గంటల పాటు ధర్నా చేశారని, అయినప్పటికీ కనికరం లేని కావేరి సీడ్స్ యజమాన్యం అక్కడకు వచ్చి రైతులతో మాట్లాడే ప్రయత్నం చేయకపోవడం దుర్మార్గమని సంపత్ రావు ఆక్రోసించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్న, ప్రభుత్వ అధికారులు కాని కాంగ్రెస్ నాయకులు కాని పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో రైతులను తీవ్రంగా దగా చేసి కోట్లాది రూపాయలు దండుకున్న కావేరి సీడ్స్ యజమాన్యం, ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ పెద్దల అండదండలతో రైతులను మోసం చేస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతుందని తీవ్రంగా విమర్శించారు. రైతులకు కావేరి సీడ్స్ యజమాన్యం చెప్పిన అగ్రిమెంట్ ప్రకారం వెంటనే డబ్బులు ఇవ్వాలని లేనట్లయితే బిజెపి ఆధ్వర్యంలో రైతులతో కలిసి కావేరి సీడ్స్ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని సంపత్ రావు హెచ్చరించారు.

# ఆర్ఎస్ఎస్ బీజేపీ దిష్టిబొమ్మలను దహనం



**జమ్మికుంట, ఆగస్టు 19 (నినాదం) :** ఆర్ఎస్ఎస్, బిజెపిదిష్టిబొమ్మలను , ఎన్సీఈఆర్టీ వక్రీకృత మాడ్యూల్స్‌ను ఎన్ ఎస్ యు ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గాంధీ చౌరస్తాలో దహనం చేశారు. విద్యార్థులు తో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్సీఈఆర్టీ ఇటీవల విడుదల చేసిన కొత్త చరిత్ర మాడ్యూల్‌లో భారతదేశ చరిత్రను వక్రీకరించి, పాక్షికంగా చూపిం చడం సరికాదని ఆయన విమర్శించారు. విద్యార్థుల సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని ఆయన తెలిపారు. ఎన్సీఈఆర్టీ వెంటనే ఈ పాక్షిక, ద్వేషపూరిత మాడ్యూల్స్‌ను ఉపసంహరించాల ని, చరిత్రలో వాస్తవాలను మాత్రమే బోధించాలని తెలిపారు. ఏ రాజకీయ పార్టీ సిద్ధాంతాలను బల వంతంగా రుద్దకూడదని, అంతే కాకుండా విద్యార్థుల భవిష్యత్‌తో ఆర్ఎ స్ఎస్, బిజెపి రాజకీయాలు ఆడకూడదని ఆయన హెచ్చరించారు. ఇది కేవలం పాఠ్యపుస్తకాల సమస్య కాద ని, ఇది భవిష్యత్ తరాల మనస్సులను విషపూరితం చేయడానికి బిజెపి, ఆర్ఎస్ఎస్ చేస్తున్న కుట్ర ఆయన అభివర్ణించారు. విద్యార్థులు దీన్ని సహించరని, దేశానికి నిజమైన చరిత్ర బోధించాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారంతో కొత్త తరం మోసపోవడానికి మేము వీలు ఇవ్వము అని తెలిపారు. ఆర్ఎస్ఎస్, బిజెపి నేడు పుస్తకాలతో ఆడుకుంటే, రేపు విద్యార్థుల ఆలోచనలను కూడా కట్టిపడేయాలనుకుంటుందని, దీన్ని ఎన్ ఎస్ యు ఐ అడ్డుకుంటుంద న్నారు .ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు అజ్మత్, సమీర్, జియఉల్ అలీ, చరణ్, బబ్లు , శ్రీనాథ్, కిరణ్, సురేష్, అనిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## భావాలను బాహ్య ప్రపంచానికి తెలిపేది ఫోటోగ్రఫీ



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 19( నినాదం) :** ఫోటో అంటే నోటితో చెప్పలేని ఎన్నో భావాలకు దృశ్యరూపం, మరుపురాని మదుర స్మృతులను కళ్లముందు ఉంచుతుందని మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శ్రీరాంపూర్ కు చెందిన పలువురు ఫోటోగ్రాఫర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక అందమైన దృశ్యాన్ని బంధించి కలకాలం పదిలంగా దాచుకొనేది ఒక్క ఫోటోతో మాత్రమే అన్నారు. ఎన్నో మధుల జ్ఞాపకాలు కదలాడుతాయని కాలం తిరుగుతున్నప్పటికీ ఫోటో చూడగానే వెనక్కి వెళ్లి ఏండ్ల కింది మధురక్షణాలు మనసులో మొదలవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు ఉపేందర్, రామకృష్ణ, అంబాల రాజ్ కుమార్, సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు రఫిక్ ఖాన్, తిరుపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కొండా సురేఖ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 19 (నినాదం) :** రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఇల్లందకుంట మండల కేంద్రంలో దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం లో అర్చన, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, పజిల్ రెహమాన్, రమేష్, తిరుపతిరెడ్డి, వెంకటేష్, సతీష్, లింగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి



**మహాదేవపూర్ ఆగస్టు 19, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ, ఎస్టి హాస్టల్ లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు మంగళవారం ప్రత్యేక అధికారులుగా ఉన్న డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో రవీంద్రనాథ్ లు వేరువేరుగా తనిఖీలు నిర్వహించారు . హాస్టల్ల లోని వంటగది, స్టోర్ రూమ్, వాష్ రూమ్, టాయిలెట్స్ తోపాటు పరిసరాలను పరిశీలించారు. కేజీబీవీ పాఠశాలలో డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వర్షాకాలం సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులను చూడాలని. విద్యలో వెనుకబడి ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఎస్టి హాస్టల్లో ఎంపీడీవో రవీంద్రనాథ్ మాట్లాడుతూ పరిసరాలతో పాటు భోజనం మెనూ ప్రకారం అందించాలని వార్డెన్ కు సూచించారు.

## వికలాంగులు మందకృష్ణ సభను విజయవంతం చేయాలి

### -ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ మడిపల్లి శ్యాంబాబు



**మహాదేవపూర్ ఆగస్టు 19, ( నినాదం):**
నేడు మంథనిలో జరిగే ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సభకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని వికలాంగులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ మడిపల్లి శ్యాంబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు 6000, వితంతు, వృద్ధాప్య పెన్షన్లు 4000 అందించాలని, వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారని ఆయన తెలిపారు. నేడు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వస్తున్నందున వికలాంగులు, వితంతువులు భారీ సంఖ్యలో పాల్గొని ఆయన సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కొమురక్క, ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు మంథని రవితేజ, టౌన్ అధ్యక్షుడు చింతకుంట్ల సదానందం, సుశాంత్, శ్రీకాంత్ తో పాటు పలువురు వికలాంగులు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా సప్లై పరిశీలించిన పిఎసిఎస్ చైర్మన్



**మహాదేవపూర్ ఆగస్టు 19, ( నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కేంద్రంలోని పిఎసిఎస్ గోదాంలో నుండి రైతులకు సప్లై అవుతున్న యూరియా బస్తాలను వ్యవసాయ శాఖ ఏవో సుప్రజ్యోతి తో కలిసి పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి పరిశీలించారు. మంగళవారం పిఎసిఎస్ గోదాం వద్దకు యూరియా కోసం వచ్చిన రైతులకు వారి ఆధారాలను పరిశీలించి యూరియా బస్తాలను అందజేయాలని సిబ్బందికి సూచించారు. ప్రతి రైతుకు యూరియా బస్తాలు అందజేశాల కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.

# ఎరువుల కొరత రాకుండా పర్యవేక్షణ చేయాలి

### పారదర్శకంగా ఎరువుల పంపిణీ చేపట్టాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహా ముత్తారం (నినాదం):**
జిల్లాలో ఎరువుల కొరత రాకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం మహాముత్తారం మండల పర్యటనలో భాగంగా ఆయన ఎరువుల లభ్యత, స్టాకు వివరాలను వ్యవసాయ శాఖ ఏఓ అనూషను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, ఎరువుల పంపిణీలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ సూచించారు. ఎరువుల సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా పక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. టాస్క్ ఫోర్స్



టీములు నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. యూరియా అవసరం బాగా పెరిగిపోయిందని రైతులు పంట సాగును దృష్టిలో ఉంచుకుని యూరియా ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా యూరియా పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. మండలాలోని సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను నిరంతరం తనిఖీ చేస్తూ, అవసరం ఉన్న ప్రాంతాలకు కొరత రాకుండా సర్దుబాటు చేయాలని సూచించారు. యూరియా స్టాక్ లేదు అనే అభద్రతా భావం రైతుల్లో నెలకొనకుండా, వారి అవసరాలకు సరిపడా యూరియాను అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎరువుల స్టాక్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ, వాస్తవ పరిస్థితులను తెలియచేయాలని సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడినా, కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీసు శాఖ క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. యూరియాను అవసరానికి మించి వినియోగించకుండా, ఒకేసారి ఏకమొత్తంలో యూరియా కొనుగోలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. సహకార పరపతి సంఘం ఎరువుల దుకాణం ద్వారా రైతులకు ఎరువులు సరఫరా జరుగుతున్నదని, ఎలాంటి కొరత లేదని సమృద్ధిగా అందుబాటులో ఉన్నట్లు ఏఓ తెలిపారు.

## ప్రమాదకర ప్రయాణాల నియంత్రణకు పటిష్ట చర్యలు

### -కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాముత్తారం, (నినాదం):**
వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొరుతున్న నేపథ్యంలో ప్రజలు నీరు పారుతున్న రహదారులపై ప్రయాణాలు చేయకుండా పటిష్ట నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళ వారం మహాముత్తారం మండలం మహాముత్తారం - యామనపల్లి కేశవాపూర్ - పెగడపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న పెద్దవాగు ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పొంగుతున్న వాగులపై ప్రజలు ప్రయాణాలు చేయకుండా ట్రాక్టర్లు తో భారీ కేండింగ్ ఏర్పాటుతో పాటు రెవెన్యూ, పోలీస్, పంచాయతి శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. వర్షాలు పూర్తిగా తగ్గుము



ఖం పట్టే వరకు యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాగుల్లో చేపలు పెట్టేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు. రహదారిపై నీళ్లు పారుతు న్నందున ప్రజల రవాణా ఏ విధంగా చేస్తున్నారని పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అజాంనగర్ మీదుగా వెళ్తున్నారని ప్రయాణం చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ఎం శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, పీఆర్ డిఈ రవీందర్, ఎంఈఓ రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏ ఓ అనూష తదితరులు పాల్గొన్నారు.

## పరిహారంలోనూ అన్యాయం

**మహాదేవపూర్ ఆగస్టు 19, ( నినాదం):** నియోజకవర్గంలో ప్రమాదవశాత్తు మరణిం చిన వారికి పరిహారం అందించడంలోనూ మంత్రి శ్రీధర్ బాబు అన్యాయం చేశాడని మహాదేవపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, పార్టీ నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపులు మాట్లాడుతూ కృష్ణాష్టమి సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో కరెంట్ షాక్‌కు గురైన వారికి 5 లక్షల నష్టపరిహారం అందించిన మంత్రి శ్రీధర్ బాబు తన నియోజకవర్గంలోని మహాముత్తారం అంబటిపల్లి గ్రామాల్లో ప్రమాదవశాత్తు గోదావరిలో మృతి చెందిన పేద కుటుంబాలకు కేవలం 1లక్ష రూపాయలు మాత్రమే పరిహారం అందించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. మంత్రి నియోజకవర్గంలో జరిగిన ప్రమాద బాధితులకు ఒకరకంగా పరిహారం, రంగారెడ్డి జిల్లాలో జరిగిన ప్రమాద బాధితులకు మరో విధంగా పరిహార అందించడం నియోజకవర్గ ప్రజలకు చిన్న



చూపుచూసినట్లేనని వారు ఆరోపించారు. ఇప్పటికైనా గోదావరిలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి నాలుగు లక్షల రూపాయల పరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అలీమ్ ఖాన్, పిఎసిఎస్ డైరెక్టర్ తోట సుధాకర్, మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీనివాసరావు, తడుకల రమేష్ పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షణ చేస్తున్నం

### - ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
గత వారం రోజులుగా ఏకదాటిగా కురుస్తున్నభారీ వర్షాల నేపథ్యంలో ఎన్పీడీసీఎల్ పరిధిలోని 17 జిల్లాల పరిధిలో విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉన్నారని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కడ విద్యుత్ అంతరాయాలు లేవని తెలిపారు. మంగళవారం ములుగు డివిజన్ ను సందర్శించిన ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని, విద్యుత్ సరఫరా మానిటరింగ్ చేస్తున్నారని చెప్పారు . ఇంటర్ లింకింగ్ లైన్ పనులు పూర్తి చేయాలనీ ఆదేశించారు . కన్నాయిగూడెం వరకు ఇంటర్ లింకింగ్ పనులు విస్తరించాలని అన్నారు . మెన్ , మెటీరియల్ తో సిబ్బంది సిద్ధంగా ఉన్నారని , ఎక్కడా సమస్య తలెత్తిన వెంటనే వెళ్లి పునరుద్ధరణ పనులు చేపట్టేటట్లు బ్రేక్ డౌన్ టీం లు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు . కొత్తగా నిర్మిస్తున్న 33/11 కేవి సబ్ స్టేషన్లు త్వరగా పూర్తి చేయాలనీ అన్నారు. వినియోగదారులకు మెరుగైన , నాణ్యమైన విద్యుత్



సరఫరా అందించేందుకు ప్రతి ఒక్కరు కంకణ బద్దులై పనిచేస్తున్నారని తెలిపారు. ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న వెంటనే టీజీ ఎన్పీడీసీఎల్ టోల్ ఫ్రీ న%శ%.1912 ద్వారా తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపెరింటెండింగ్ ఇంజనీర్ మల్చూరు నాయక్ , ములుగు డిఈ పి. నాగేశ్వరరావు, డి..ఈ ఎమ్మార్టీ అండ్ సీ సదానందం , ఏడీఈ కంస్ట్రక్షన్ సందీప్ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు .

## పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి

### -పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి




**మహాదేవపూర్ ఆగస్టు 19, ( నినాదం):**
ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులు సైతం ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో ఉండాలని మహాదేవపూర్ పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపిసి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పోటీ పరీక్షలకు సంబంధించిన నీట్, జేఈఈ, ఎంసెట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల ల్లో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలను అందజేయడం పట్ల చైర్మన్ కు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు అబ్దుల్ ఘని, సదానందం, రమేష్, సంధ్యారాణి, తో పాటు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**దోర్నకల్/దంతలా పల్లి ఆగస్టు 19(నినాదం న్యూస్):**
దంతాలపల్లి మండల కేంద్రంలో ఎస్సార్ ఫ్లెక్స్ సెంటర్ లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా దంతాలపల్లి మండల ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి ఫోటోగ్రాఫర్లు నివాళులర్పించారు.. అనంతరం మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడు మోడం సోమేశ్ మాట్లాడుతూ ఒక్క ఫోటోతో ఎన్నో మధుర జ్ఞాపకాలు కదలాడుతాయి కాలం గిర్రున తిరుగుతున్నప్పటికీ ఫోటో చూడగానే వెనక్కి వెళ్లి ఎన్నో సంవత్సరాల క్రింది ఎన్నో తీపి జ్ఞాపకాలు మనసులో మెదులుతాయి.సంతోషం,బాధలు, మధుర ఘట్టాలు సాధించిన విజయాలు అద్భుత సన్నివేశాలు కాలానుగుణంగా ప్రకృతిలో చోటు చేసుకునే మార్పులను బంధించి పదిలంగా దాచుకొని మళ్లీమళ్లీ చూసుకునే అవకాశం ఫోటో తోనే సాధ్యమవుతుందని అన్నారు.. 1937లో ఫ్రెంచి దేశస్థులైన లూయిస్ డాగురే మరియు జోసెఫ్ నైస్ ఫోర్ నిప్సే అభివృద్ధి చేసిన డాగ్యురోటైప్ అనే ఫోటో గ్రఫి పక్రియ యొక్క ఆవిష్కరణను పురస్కరించుకొని 1938 ఆగస్టు 19 ఫ్రెంచ్ ప్రభుత్వం ప్రపంచానికి అధికారికంగా ప్రకటించినది అప్పటినుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవమును జరుపుకుంటున్నామని మండల ఫోటోగ్రఫీ అధ్యక్షుడు సోమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో సోమేష్, రాము ,సాయి,మాణిక్య రావు, యాకన్న,భూపాల్,యుగెందర్, కామరాజు,మధు, ఉమేష్,సుమన్, వెంకట్,ప్రవీణ్,యకంబ్రం తదితరుకు పాల్గొన్నారు...

## కరిగిపోయే కాలానికి చెరిగిపోని సాక్ష్యం ఫొటో



**దోర్నకల్/మరిపెడ ఆగస్టు 19(నినాదం న్యూస్):**
మన కళ్ళ ముందు ఎన్నో మధుర జ్ఞాపకాలను సజీవంగా ఉంచే, కాలగర్భంలో కలిసిన చరిత్రను మన ముందు ఉంచే,కరిగిపోయే కాలానికి చెరిగిపోని సాక్ష్యం ఫోటో మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ ఫోటోగ్రఫీ డే కార్యక్రమంలో డాగురే చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ కార్యనిర్వహణ అధ్యక్షులు ఎస్కె ఫక్రుద్దీన్, మరిపెడ మండల అధ్యక్షులు నరేష్, కార్యదర్శి లింగన్న, ఉపాధ్యక్షులు రవి, సహాయ కార్యదర్శి మధు,రాజు,సునీల్, బ్రహ్మం, హనుమంతు,వీరు ఇంకా తదితరులు పాల్గొన్నారు..

### గొర్రెల, మేకల పెంపకందారుల సహకార సంఘాలకు

# వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

**ఎల్కతుర్తి, ఆగస్టు 19(నినాదం న్యూస్):** గొర్రెల మేకల పెంపకం దారుల సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ అన్నారు.గొల్లకురుమలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గొల్లకురుమలకు రెండు లక్షల రూపాయలతో గొర్రెల కొనుగోలుకు నగదు బదిలీ చేస్తామని హామీని ఇచ్చారని,సొసైటీ సభ్యులు ప్రమాదవశాత్తు చనిపోతే ఆరు లక్షల రూపాయల నష్టపరిహారం ఇస్తామని హామీలు ఇచ్చి 20 నెలలు గడుస్తున్నప్పటికీ, ప్రభుత్వంలో ఏ ఎలాంటి స్పందన లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని గ్రామాలలో గొర్రెలు, మేకల



పెంపకం దార్ల సహకార సంఘాల (సొసైటీల) ఎన్నికలు గడువు దాటిపోయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు.దానివలన గ్రామసొసైటీలు కుంటుపడుతున్నాయని, వెంటనే గ్రామ సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.గతంలో ఉన్న సభ్యత్వాలు కాకుండా నూతనంగా సభ్యత్వాల సేకరణ కూడా చేయాలని తద్వారా గొర్ల కాపరుల సహకార సంఘాలు అభివృద్ధి చేస్తేనే గ్రామాలలో పశు సంపద పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.జీవాలకు సరిపోను నట్టల మందులు, ఇతర వ్యాక్సిన్లకు సరిపోను నిధులు కేటాయించాలని వ అన్నారు. గొర్రెల పెంపకం దారులకు ఇచ్చిన జీవోలను గ్రామస్థాయిలో అమలయేటట్టుగా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.గొర్ల కాపరులు అంటే చిన్న చూపులు చూడకుండా వారికి తగు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రానున్న రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకుండా గొర్రె కాపరులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని..కేవలం వాళ్ళ రాజకీయ అవసరాల కోసం ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇచ్చి పక్కకు తప్పుకోకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చి గొర్ల కాపరులు ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం

### జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్

**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 19(నినాదం):** మానవాళికి మేలు చేసే మొక్కలను విరివిగా పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ అన్నారు. వనమ హొత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ ఆవరణలో సామాజిక కార్యకర్త సురేష్ గుప్తాతో కలిసి మొక్కలు నాటారు. ఇటీవలి కాలంలో మొక్కలను నాటకపోవడం, అడవులను నాశనం చేయడం తదితర కారణాల వల్ల వాతావరణ అసమతుల్యం ఏర్పడుతుందని, ఇది భవిష్యత్తులో వాతావరణ సమతుల్యానికి అడ్డంకిగా మారుతుందని, ఈ విషయాన్ని అందరూ గుర్తించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆర్ డి ఓ కార్యాలయంలో మొక్కలు నాటడం, ప్రత్యేకించి కార్యాలయ ఆవరణ మొత్తం మొక్కలు నాటేందుకు పూనుకోవడం పట్ల ఆయన ఆర్ డి ఓ



అశోక్ రెడ్డిని అభినందించారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఇలాగే అందరు మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలని అన్నారు . ఆర్డిఓ అశోక్ రెడ్డి మాట్లాడుతూ తమ కార్యాలయంలో మొక్కల పెంపకం తో పాటు, వాన నీటి సంరక్షణకు నీటి నిలువ కట్టడాలను ప్రోత్సహిస్తున్నామని, ఇందులో భాగంగా సోక్ ఫిట్ ను తవ్వడం జరిగిందని, దీనివల్ల వాననీరు భూమిలో ఇంకిపోయి భూగర్భ జలాలు పెరిగేందుకు ఆస్కారం ఉందని, కార్యాలయ ఆవరణ మొత్తం పూలు ,పండ్లను ఇచ్చే మొక్కలని నాటేందుకు నిశ్చయించడం జరిగిందని, దీని వలన చుట్టుపక్కల వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని తెలిపారు.

## కాళేశ్వర దేవస్థానం సూపరిండెంట్ బదిలీ

**మహాదేవపూర్ ఆగస్టు 19,(నినాదం):**
పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో పలు ఆరోపణలు ఎదుర్కొన్న సూపరిండెంట్ శ్రీనివాస్ పై బదిలీ వేటు పడింది. ఆయన పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి. సహాయ కమిషనర్ సునీత. ఇటీవల విచారణ చేపట్టే విషయం విధితమే కాగా మంగళవారం నాడు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు కాళేశ్వర ఆలయంలో పనిచేస్తున్న సూపరిండెంట్ శ్రీనివాసును మంచిర్యాల జిల్లా గూడెం గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంకు బదిలీ చేశారు. అలాగే అక్కడ పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ కే చంద్రశేఖర్ ను కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానానికి డిప్యూటేషన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



### మరమ్మత్తు పనులు

## త్వరగా పూర్తి చేయాలి

### -ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా
### -గిరిజన ఆశ్రమ పాఠశాల సందర్శన



**మహాముత్తారం, ఆగస్టు 19 (నినాదం):**
గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏటూరునాగారం ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పెగడపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పాఠశాల ఆవరణ, వంటశాల, స్టోర్ రూం, బిల్డింగ్ రిపేర్ పనులు, టాయిలెట్స్ కాంపౌండ్ వాల్‌లను పరిశీలించారు. మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. భోజనం, ఇతర వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ క్షేత్రయ్య, పాఠశాల హెచ్ఎం అజ్మీరా శ్రీనివాస్‌తో పాటు పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలి

### -ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా
### -ఆశ్రమ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు మండలాల గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏటూరునాగారం ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గొల్లబుద్దారం, కాటారం, పెగడపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల ఆవరణ, వంటశాల, స్టోర్ రూం, బిల్డింగ్ రిపేర్ పనులు, టాయిలెట్స్ కాంపౌండ్ వాల్‌లను పరిశీలించారు. మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. భోజనం, ఇతర వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ క్షేత్రయ్య, పాఠశాల హెచ్ఎం అజ్మీరా శ్రీనివాస్‌తో పాటు పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించిన కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు19(నినాదం):** ఎల్లంపల్లి రిజర్వాయర్ లో నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఎల్లంపల్లి రిజర్వాయర్ ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎల్లంపల్లి రిజర్వాయర్ లో ఉన్న నీటి నిల్వ ఎంత ఉంది, ఇన్ ఫ్లో ఎంత ఉంది, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత, వంటి వివరాలను నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు.ప్రస్తుతం 35 గేట్ల ద్వారా ఎల్లంపల్లి నుంచి దిగువకు వరద విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు.ఎస్సారెస్పీ,కడెం ప్రాజెక్టు నుంచి భారీగా వరద వస్తున్నందున ఎల్లంపల్లి దిగువకు నీరు విడుదల చేస్తున్నామని,ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపర్లు,గొర్రెల కాపర్లు, చేపలు పట్టేవారు రైతులు సామాన్య ప్రజలు నది దాటే ప్రయత్నం చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులో నీటి నిల్వ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.ఎగువ నుంచి వస్తున్న వరద ఆధారంగా ఎప్పటికప్పుడు దిగువకు నీరు విడుదల చేయాలని కలెక్టర్ సూచించారు.డ్యాం గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను పర్యవేక్షించారు. నీటి విడుదల అంశాలు రెగ్యులర్ గా ప్రెస్ కు విడుదల చేయాలని కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు.భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ,రెవెన్యూ,పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ.తో కలిసి రామగుండం మండలం లోని ముంపు ప్రాంతం మల్కాపూర్ గ్రామంలో పర్యటించి లోతట్టు ప్రాంతాలలో నీరు ఒకే చోట నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సీ.ఈ సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ.సత్యనారాయణ,డీఈ బుచ్చి బాబు,శరత్ బాబు,తహసిల్దార్ ఈశ్వర్,ఈ.ఈ రామన్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు ఆనకట్టలు కట్టలే... ఇప్పుడు నీళ్లు ఆపుతలేరు

**ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు ఒత్తుతున్న మంథని ఎమ్మెల్యే**

**సుందిళ్ల గేట్లు ఎందుకు ఎత్తిండ్లో మంథని ఎమ్మెల్యే జవాబు చెప్పాలే**

**లక్షల క్యూసెక్కుల నీళ్లు సముద్రం పాలు**

**సుందిళ్ల బరాజ్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**




మంథని ఆగస్టు 19( నినాదం) 40ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు గోదావరి నదిపై ఆనకట్టలు కట్టాలనే ఆలోచన దుద్దిళ్ల కుటుంబం చేయలేదని, ఈనాడు అధికారంలో ఉండి వృధాగా పోతున్న నీటిని ఆపాలని చూడటం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మంథని మండలం సిరిపురం సమీపంలోని సుందిళ్ల బ్యారేజీని గోదావరి విలాపం అనే పేరుతో స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు పడి ఎగువనుంచి భారీగా వరదనీరు చేరి గోదావరినది నిండుగా ప్రవహిస్తోందని, నీళు వృధాగా పోతుంటే గోదావరిననది కన్నీరు పెట్టుకుంటుందన్నారు. ఈనాడు లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా ఉప్పు నీళ్లలో కలిపేస్తున్నారని, తనను ఎవరికి ఉపయోగ పడకుండా చేస్తున్నారని గోదావరిమాత గోస వెల్లబోసుకుంటుందన్నారు. ఆనాడు ప్రకృతికి విరుద్దంగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రివర్స్ పంపింగ్ చేసి నీటిని పైకి తీసుకువస్తే శాపం తగులుతుందని అనుకున్నా కానీ నేడు నీళ్లన్ని వృధాగా పోయి సముద్రంలో కలుస్తుంటే ఆనాడు కేసీఆర్ చేసిన ఆలోచన ఎంతో గొప్పదని గోదావరినది చెప్తోందన్నారు. నీళ్లు వృధా పోతున్నా ఆపాలనే ఆలోచన చేయకుండా ఇటు రైతులకు, ప్రజలకు ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరి నది మొరపెట్టుకుంటుందని, కళ్లున్న కాంగ్రెస్ నాయకులకు గోదావరినది గోస కన్పించడం లేదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు ఆపితే ప్రాజెక్టు కట్టినోళ్లకు పేరు వస్తుందనే ఆలోచనతోనే ముఖ్యమంత్రి కక్షపూరితంగా వ్యవహరిస్తుంటే మంథని ఎమ్మెల్యే ఆయన అడుగులకు మడుగులు ఒత్తుతున్నాడని అన్నారు. మేడిగడ్డ బరాజ్ దెబ్బతిందని చెప్తున్నారని, కానీ సుందిళ్ల బరాజ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకున్నా గేట్లు ఎత్తి నీళ్లను ఎందుకు వృధా చేస్తున్నారో జవాబు చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరిచి ఇప్పటికైనా వృధాగా పోతున్న గోదావరినీళ్లను ఆపి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సిరిపురం బరాజ్‌లో నీటిని ఆపితే ఈప్రాంతంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రౌండ్ వాటర్ పెరిగి వేసవి కాలంలోసైతం నీటి సమస్య తీరుతుందని ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న మత్స్యకారులకు సైతం ఉపాధి మెరుగుపడుతుందని, ప్రభుత్వం ఈ ప్రాంత పాలకులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలవీర హనుమాన్ ఆలయంలో భక్తుల సందడి



**మంథని టౌన్ ఆగస్టు 19 (నినాదం):** మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేటలోని శ్రీ బల వీర హనుమాన్ దేవాలయం శ్రావణ మాసం సందర్భంగా మంగళవారం భక్తుల సందడితో పండుగ వాతావరణం నెలకింది. ఈ ప్రాంతంలో ఎంతో మహిమా న్వితంగా కలిగిన శ్రీ బలవీర హనుమాన్ దేవాలయానికి శ్రావణమాసంలోనే నాలుగు శనివారాలు 4 మంగళ వారాల్లో ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జాతరలా భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. బలవీర హనుమాన్ ప్రాముఖ్యత ఎంతో ప్రాచుర్యం పొందింది. మంథనిపట్టణం బోయిన్ పేటలో స్వయంభుగా వెలసిన ఆంజనేయ స్వామి భక్తుల పాలిట కొంగు బంగా రంగా భక్తులు ఎంతో విశ్వాసంతో దర్శించుకుంటారు. అనంతరం శ్రీ కాళికామా తను దర్శించుకుని భక్తులు పునీతులు అవుతారు. మంథని ప్రాంతం నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో శ్రీ బలవీర హనుమాన్ ను దర్శించుకుని మొక్కులుచెల్లించుకుంటారు. ఆలయ పూజారి అవధానుల లక్ష్మీనారాయణ శర్మ ఆంజనేయస్వామికి పాలతో అభిషేకం చేసి తమల పాకుల తో అందంగా అలంకరించారు.

# సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు**

**తెలంగాణ చౌరస్తా నుండి కాల్వ శ్రీరాంపూర్ రోడ్డు విస్తరణ పనుల వేగవంతం**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 19(నినాదం):** సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హామీఇచ్చారు.మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని కాల్వ శ్రీ రాంపూర్ రోడ్డు విస్తరణ లో భాగంగా ఆర్అండ్బి గదులను కూల్చివేసి, వాటి స్థానంలో కొత్తగా రూ. 65 లక్షల నిధులతో చేపట్టినగదుల నిర్మాణ పను లను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఐబీ చౌరస్తా నుంచి శాంతినగర్ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నట్టు చెప్పారు. ఐబి చౌరస్తా నుంచివాణిజ్య సముదాయ గదుల ను కూల్చివేసి వాటి వెనుక భాగంలో కొత్తగా గదు లను నిర్మిస్తున్నామని అన్నారు. కొత్త గదుల నిర్మా ణం పూర్తయిన తర్వా తనే ముందున్న దుకాణా లను కూల్చివేయాలని ఆయన అధికారులను ఆ దేశించారు. పట్టణాన్ని అభివృద్ధి లో భాగంగా ఐబి చౌరస్తాను విస్తరించి రోడ్డును వెడ ల్పు చేసేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్న య్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రా వు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు, గా జుల రాజమల్లు, పట్టణఅధ్యక్షులు అబ్బయ్య గౌ డ్, మండల పార్టీ అధ్యక్షులు సతీష్,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కిషోర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా

**-సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని ఆగస్టు 19 (నినాదం):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథనిలో 900 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సాయంత్రం పిఎసిఎస్ మంథని లో ఆయన మాట్లాడుతూ యూరియా బస్తాల కోసం వచ్చే రైతులు తమ వెంట పట్టాదారు పాసు పుస్తకం, ఆదార్ జీరాక్స్ ప్రతులు తమ వెంట తీసుకు రావాలని కోరారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరిపడా యూరియా బస్తాలు అందుబాటులో ఉంచుతున్నామని, రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, రైతులకు యూరియా కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ఏడీఏ, ఏఓ, ఏఈఓ ల సహకారంతో యూరియా కొరత లేకుండా తగు చర్యలు చేపడుతున్నారని, రైతులు తమ అవసరాల మేరకే యూరియా తీసుకొని వాడుకోవాలని కోరారు.

# అవార్డుల పంట ఇరుకుల్ల ఇంట

**రైతు భరోసా యువ వికాసం ఫోటోలకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు...**

**ఫోటోగ్రఫీలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన ఇరుకుల్ల వీరేశం**





**సుల్తానాబాద్, ఆగస్ట్ 19(నినాదం):** ఒక యువకుడిలో సరదాగా ప్రారంభమైన ఫోటో గ్రఫీ హాబీ సొంత నైపుణ్యంతో ప్రొఫెషనల్‌గా మారి జీవనాధారంగా నిలిచింది. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ఇరుకుల్ల వీరేశం ఫోటోగ్రఫీని హాబీగా ప్రారంభించి స్వంత నైపుణ్యం తో అనేక సుందర ఛాయా చిత్రాలను సృష్టించి వివిధ ఫోటోగ్రఫీ పోటీలకు పంపించి ఎన్నో అవార్డులను గెలుచుకున్నాడు.అత్యంత ప్రతి ష్టాత్మకమైన అంతర్జాతీయ అవార్డులను సైతం కైవసం చేసుకున్నారు.2022 లో ఎన్ ప్రింట్ ఇంటర్నేషనల్ సర్క్యూట్ (ప్రింట్ అండ్ డిజిటల్) వా రు అంతర్జాతీయంగా ఫోటోగ్రఫీ పోటీలు నిర్వ హించగా ఇందులో 27 దేశాలు పాల్గొన్నాయి. భారతదేశం తరఫున ఈ పోటీలో ఆన్‌లైన్ లో పాల్గొన్న ఇరుకుల్ల వీరేశం అంతర్జాతీయ ఫోటో గ్రఫీ పోటీలలో ప్రింట్ కలర్ విభాగంలో 8 అవార్డు లను సాధించారు. 2016 సంవత్సరం నుండి ప్రతి ఏటా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏదో ఒక అవార్డును సాధించారు.ఫోటోగ్రఫీని ప్రాణంగా భా వించే వీరేశం, గిరిజనుల అందాలను చిత్రీకరించడానికి అరకులో య, ఒడిస్సా, వినాయక నిమజ్జనం దృశ్యాల కోసం మహారాష్ట్ర, హిమాలయాల సౌందర్యం ఒడిసి పట్టడానికి జమ్మూ కాశ్మీర్ లాం టి వైవిధ్య భరితమైన ఎన్నో ప్రాంతాలను సొంత డబ్బులు వెచ్చించి అత్యంత వ్యయ ప్రయాసల కోర్చి పర్యటించారు. అక్కడి అందాలను తన కెమెరాల్లో బంధించి ఎన్నో విలువైన ఛాయాచిత్రా లను ఆవిష్కరించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్స వాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఐ అండ్ పిఆర్ శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఇరుకుల్ల వీరేశం కు కేటగిరి రాజీవ్ యువ వికాసంలో తృ తీయ బహుమతి మరియు కేటగిరి రైతు భరోసా లో కన్సోలేషన్ బహుమతి లభించాయి.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పలు సంక్షేమ పథకాల పైన తీసిన ఛాయా చిత్రాలకు గాను పోటీ నిర్వహించ గా అందులో రాజీవ్ యువ వికాసం ఫోటోకు తృ తీయ బహుమతి రైతు భరోసా ఫోటోలు ఎంపిక చేశారు. ఈ బహుమతిని మంగళవారం హైదరా బాదులోని గ్రీన్లాండ్స్ గ్రీన్ పార్క్ హోటల్‌లో సమా చార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సమాచార, పౌర సంబంధాల కమిషనర్ సిహెచ్ ప్రియాంక, మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వీరేశం అవార్డు అందుకున్నారు.గ్రామీణ నేపథ్యం కలిగిన వీరేశం సునిశిత దృష్టితో ప్రకృతి అందాలు, గిరిజన జీవి తాలు, సంస్కృతి సంప్రదాయాలు పరిశీలించి తన కెమెరాలతో బంధించి చూపర్లను సమ్మోహిత ప రుస్తున్నాడు.అతని ప్రతిభకులభిస్తున్న పురస్కా రాల పట్ల ఫోటోగ్రఫీ అభిమానులు స్థానిక ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రపంచ ఫొటోగ్రఫీ డే వేడుకలు



**ధర్మారం ఆగస్టు 19 (నినాదం):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రాఫర్ లు ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేషన్ అధ్యక్షులు జి. కంటేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఆర్. ముకుందరావు, కోశాధికారి బి.భూపతి, ఉపాధ్యక్షులు బి. తిరుపతిరావు, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**-బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 19 (నినాదం):** సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి గ్రామానికి చెందిన మైలారం కొమురయ్య గుండె పోటుతో ఇటీవల మరణించాడు.మంగళవారం స్థానిక బి ఆర్ ఎస్ నాయకుడు దుబ్బపల్లె మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్ ద్వారా మరణవార్త తెలుసుకొని వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం ఇచ్చి ఆ దుకున్నారు.ఈ సందర్భంగా మనోజ్ గౌడ్ మాట్లా డుతూ, గత పది ఏళ్లుగా నియోజకవర్గంలో వి ద్యా, వైద్య, ఉపాధి, యువతకి క్రీడా ఉపాధి రం గాల్లో, పేదలకు ఎలాంటి ఆపద వచ్చినా మనోజ్ గౌడ్ తప్పకుండా ఆదుకునే విషయంలో ముందు ఉంటాడని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తాళ్లపల్లి మనోజ్ గౌడ్ కి గ్రామ మాజీ సర్పంచ్ దుబ్బపల్లి శ్రవణ్ కుమార్ స్థానిక టిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు కృ తజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పప్పు రాజు, సుమన్, రామకృష్ణ పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల కిరణ్



**మంథని ఆగస్టు 19 (నినాదం):** మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి గా మంథని మండలం సూరాయ్యపల్లి గ్రామానికి చెందిన ఆకుల కిరణ్ పటేల్ ను నియమిస్తూ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ ఉత్తర్వులు జారీ చేశారు. మంథని డివిజన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా విశేష సేవలు అందించి సంఘ సంక్షేమం కోసం కృషి చేసినందుకు గాను రాష్ట్ర నాయకత్వం గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేశారు. ఆకుల కిరణ్ నియామకం పట్ల పలువురు మున్నూరు కాపు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి, రామగుండం నియోజకవర్గం బాధ్యుడు అమెరిశెట్టి రామస్వామి పటేల్, మంథని నియోజకవర్గం బాధ్యుడు మచ్చ కుర్తి చంద్ర మౌళి పటేల్, కార్యదర్శి బండారి రామూర్తి పటేల్, మీసాల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు కోఆర్డినేటర్ తూముల శ్రీనివాస్ పటేల్, వునుకొండ శ్రీధర్ పటేల్ కరీంనగర్ నగర్ నాయకులు జిల్లా అధ్యక్షలు బొమ్మ రాధాకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు పటేల్, కార్యదర్శి ధమారా కొండా సంతోష్ ముప్పిడి సునీల్ పటేల్ మంచిర్యాల గాదె సత్యనారాయణ పటేల్ చెన్నూర్ అర్నె సమ్మయ్య పటేల్, పున్నం చెంద్ పటేల్, మంథని టౌన్ అధ్యక్షుడు కొట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌తో భవిష్యత్తు నాశనం

**-ఎస్సై వేణుగోపాల్**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 19(నినాదం):** డ్రగ్స్ అలవాటు ఉంటే భవిష్యత్తు నాశనం అవు తుందని సుల్తానాబాద్ వేణుగోపాల్ విద్యార్థిని, వి ద్యార్థులకు సూచించారు.మంగళవారం సుల్తానా బాద్ మండల కేంద్రంలోని శ్రీవాణి జూనియర్ కళా శాల లో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత డ్రగ్స్ పట్ల ఆకర్షి తులై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నా రని అన్నారు. అలాంటి వాటికి దూరంగా ఉండ టం మాత్రమే కాకుండాఎవరైనా డ్రగ్స్ కార్యకలా పాలకు పాల్పడుతున్నట్లు కనబడితే వెంటనే సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందిం చాలని అన్నారు. అనంతరం వంగల శ్యామల సో షల్ వర్కర్ మాట్లాడుతూ, ఈ డ్రగ్స్ వల్ల యువత తమ శక్తిని కోల్పోతున్నారని చెప్పారు.శ్రీనివాస్, సోషల్ వర్కర్, మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల వచ్చే అనర్థాల గురించి తెలియజేశారు.ఈ కార్య క్రమంలో కల్పన,శ్యామల, కమ్యూనిటీ ఎడ్యుకే టర్ శ్రీవాణి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ బాలు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు

## పంపిణీ చేసిన మంత్రి



**ధర్మారం ఆగస్టు 19, (నినాదం):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళ వారం రోజున ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి మరియు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి గారు లబ్దిదారులకు రూ.41,63,500 లక్షల విలువగల 121 సీఎంఆర్ సహాయ నిధి చెక్కులను,23,02668 విలువ గల,23 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ ఇవ్వని రేషన్ కార్డులను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయంగా మంజూరు చేస్తోంది. రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నాం. అలాగే మహిళల ప్రయాణాన్ని సురక్షితంగా, ఆర్థికంగా మద్దతివ్వడానికే ఉచిత బస్సు సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చాం,ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడానికి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తోందని మంత్రి తెలిపారు.," అని అన్నారు.అలాగే రైతుల కోసం రైతు బంధు అమలు చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. సాగుపై పెట్టుబడులు పెరగడానికి ఇది ఎంతోఉపయోగపడుతోందన్నారు. కౌలు రైతులకు కూడా మద్దతుగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలాగే రైతులపై ఉన్న పాత రుణాలను మాఫీ చేస్తూ రైతుల భాధ్యతను తగ్గించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య జిల్లా నాయకులు మడ్డి సాయి కిషోర్ గౌడ్**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 19(నినాదం):** ఆదర్శ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కరీంనగర్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాని కి విశేష స్పందన లభించిందని తెలంగాణ జాగృతి విద్యార్థి సమైక్య పెద్దపల్లి జిల్లా నాయకుడు మడ్డి సాయి కిషోర్ గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలో మడ్డి సాయి కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదర్శ మల్టీ స్పెషాలిటీ కరీంనగర్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది గ్రామస్తులకు వివిధ రోగాల కు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందు లు అందజేశారు. అలాగే నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మంచానికే పరిమితమైన రాజయ్య ఇంటి కి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి వైద్య ఖర్చులు తెలంగాణ జాగృతి ప్రక్షాళన మడ్డి సాయి కిషోర్ గౌడ్ బాధ్యతగా ఉంటారని తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదర్శ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి సహకరించిన అందరికి కృ తజ్ఞతలు తెలిపారు. అలాగే హాస్పటల్ యజమా న్యం ఓ పి ఉచితంగా అందజేస్తామని, వివిధ పరీక్షలకు 20 శాతం రాయితీ కల్పిస్తారని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి టిసి ధీకొండ భూమేష్, కడెం సురేష్, తోట హరీష్ గౌడ్, బొగ్గుల సాయి కృ ష్ణ, మున్నా సునీల్ కుమార్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**రామగుండం ఎం.ఎన్ గార్డెన్లో వేడుకలు**





**గోదావరిఖని ఆగస్టు 19 (నినాదం):** 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను రామగుండం ఎన్టీపీసీ ఎఫ్సీఐ అంతర్గాం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అసోసి యేషన్ గౌరవ అధ్యక్షులు గోపాల్ రెడ్డి అడ్వకేట్, రామగుండం ఎస్సై సంధ్య ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాకురే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ సుధా మల్ల రవి వారి సతీమణి శ్రీమతి మమతలను శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువు సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం అతిథులు అడ్వకేట్ ఎస్సైలను సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దపల్లి నవీన్, ఉపాధ్యక్షులు సుందిళ్ల రాకేష్, ప్రధాన కార్యదర్శి కావలి నరేష్, కోశాధికారి బుర్ర వినయ్ సాగర్, జాయింట్ సెక్రెటరీ దొబ్బెట రవి, ఆర్గనైజర్ సెక్రెటరీ మామిడి సాయి చరణ్, ఆర్గనైజర్స్ కందుగుల కుమార్, జూలపల్లి శ్రీకాంత్, అసోసియేషన్ సలహాదారులు బండారి ప్రవీణ్ కుమార్, సుధా మల్ల రవి, హర్షణ పల్లి రాజు, కంది నాగరాజు మరియు సీనియర్ ఫోటోగ్రాఫర్స్ కెడం శంకర్, మొదుంపల్లి రామస్వామి, గొల్లపల్లి రామలింగం, మాడిశెట్టి సంతోష్ కుమార్, కొత్తూరీ రామస్వామి, ఆరుముల్ల కనకపాల్, ఆవుల విజయ్ పాల్, సామల శ్రీనివాస్, గ్రీన్ కుమార్, గుమ్మల నవీన్ కుమార్, గోశిక శ్యామ్, ఎండి బాబా, బొమ్మ మహేష్, బాదావత్ వేణు నాయక్, మేహర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవసరం ఉన్నంతవరకే
# యూరియాను ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండప్రతినిధి ఆగస్టు19(నినాదం) :** అవసరమున్నచోటనే యూరియాను ఇవ్వాలని, అనవసరమైన చోట ఎట్టి పరిస్థితులలో యూరియాను డంపు చేయవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణాన్ని, గోదామును ఆకస్మికంగా తనిఖీచేశారు .ఇప్పటి వరకు అమ్మిన యూరియా, ఇతర ఎరువుల వివరాలను, స్టాక్ రిజిస్టర్ ,ఆన్లైన్ లో పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరం ఉన్నంత మేరకే యూరియాను ఇవ్వాలని ,ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ అధికారులు తహసిల్దారు కలిసి పరిశీలించి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతనే యూరియాను కేటాయించాలని, అవసరం లేని చోట ఎట్టి పరిస్థితులలో యూరి యాను డంప్ చేయవద్దని చెప్పారు.ఎవరైనా వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు యూరియా వాడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే యూరియాను అమ్మాలని చెప్పారు.యూరియా, ఇతర ఎరువుల సక్రమ సరఫరాకు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ తనిఖీలు చేయాలని ,అలాగే వ్యవసాయ అధికారులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి యూరియా దుర్వినియోగం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర యూరియా వాడే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

# రౌడీ షీటర్లపై నిఘా పెట్టండి

**రామగుండం సీపీ**



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 19(నినాదం):** రౌడీ షీటర్ల పై నిఘా పెడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. మంగళవారం సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొన్నారు. రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ వెళ్తే న్యాయం జరుగుతుందన్న నమ్మకాన్ని సామాన్యుల్లో కలిగించేలా పనిచేయాలని పేర్కొన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని సూచించారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటును వేగవంతం చేయాలని తద్వారా నేరాలు అదుపులో చేయవచ్చున్నారు. కేసుల దర్యాప్తులో జాప్యం చేయరాదని, త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. నేరస్తులను పట్టుకోవడంతోపాటు సరైన సాక్ష్యధారాలతో వారికి శిక్ష పడేలా చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. చోరీలకు పాల్పడిన నేరస్తులను గుర్తించడంతోపాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ దర్యాప్తు కొనసాగించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు సంబంధిత అధికారులతో కలిసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో అవాంఛనీయ చోటు చేసుకోకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి భాస్కర్, ఏసిపి ప్రకాష్ మంచిర్యాల గ్రామీణ సిఐ అశోక్, నస్పూర్ ఎస్సై ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచాలి

**ప్రభుత్వం సరఫరా చేసే మందులపై అవగాహన కల్పించాలి**

**ఆరోగ్య మహిళ మరో దఫా స్క్రీనింగ్ ప్రారంభించాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ఆగస్టు 19(నినాదం) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం వైద్యారోగ్య శాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. గత నవంబర్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన ప్రసవాలపై సమీక్షించారు. గంగాధర పిహెచ్సిలో 28 ప్రసవాలు జరగడం పట్ల అభినందించారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు మొదటి స్క్రీనింగ్ 100 శాతం పూర్తి చేస్తూనే రెండవ స్క్రీనింగ్ ప్రారంభించాలని ఆదేశించారు. చాలా మంది మహిళలు రెండవ సారి ఆరోగ్య మహిళ పరీక్షలకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. చాల మంది ప్రజలకు అవగాహన లేక ప్రైవేటుగా మందులు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అర్బన్ ప్రాథమిక కేంద్రం ఏరియాల్లో కాలనీల వారీగా ఆశా, ఏ.ఎన్.ఎం సహకారంతో ఇంటింటి సర్వే చేపట్టాలని అన్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు మందులు వాడే వారి వివరాలు సేకరించి ప్రభుత్వ మందులు ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో లభించే ఉచిత మందులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎల్.ఎం.పి సర్వే సరిగ్గా చేసి గర్భిణీలకు 4 వైద్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో జరిగేలా చూడాలని తెలిపారు. ఆరోగ్య మహిళ, ఆయుష్మాన్ భారత్ పరీక్షలు చేయడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం పెరుగుతుందని, తద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచవచ్చని సూచించారు.బరువు తక్కువ పిల్లలను గుర్తించి ఎన్.ఆర్.సికి రిఫర్ చేయాలని అన్నారు. టీబీ పరీక్షలు పెంచాలని టీబి నిర్మూలన అధికారి ని ఆదేశించారు. టీబీ వ్యాధి అనుమానితుల నుండి నమూనాలు సేకరించి పరీక్ష కు పంపాలని పిహెచ్ సి వైద్యులను ఆదేశించారు. వైద్య సేవల్లో ముందు వరుసలో నిలిచిన మెహతాజ్ ఖానా పిహెచ్సి వైద్యులను, సిబ్బందిని అభినందిం చారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, పిహెచ్ సి వైద్యులు పాల్గొన్నారు.

# మిడ్ వెస్ట్ గ్రానైట్ విస్తరణపై భిన్నాభిప్రాయాలు

**స్థానికులకు ఉద్యోగాలు కల్పించడం లేదని ఆందోళన**

**రహదారులు పాడైపోతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన**

**నివేదిక ఉన్నతాధికారులకు ఇస్తామన్న అడిషనల్ కలెక్టర్**



**కోదాడ ఆగస్టు 19 (నినాదం) :** సూర్యాపేట జిల్లా కోదాడ మండలం నల్లబండగూడెం పరిధిలోని మిడ్ వెస్ట్ గ్రానైట్ ఫ్యాక్టరీ విస్తరణపై మంగళవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ లో భిన్న అభిప్రాయాలు వచ్చాయి. జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అభిప్రాయ సేకరణ లో నల్లబండగూడెం, మంగలి తండా గ్రామస్తులు, పలు పార్టీల నాయకులు, పర్యావరణ, సామాజిక కార్యకర్తలు పాల్గొని తమ అభిప్రాయాలు తెలిపారు. పరిశ్రమ విస్తరణకు కొందరు అనుకూలంగా వ్యవహరించినా, నల్లబండగూడెం, మంగలి తండా లకు చెందిన కొందరు గ్రామస్తులు తమ వ్యతిరేకతను తెలియజేశారు. గతంలో కూడా పరిశ్రమ విస్తరణ సమయంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ లో స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి దాన్ని అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ నుండి తమ గ్రామాలకు వెళ్ళే దారులు పాడైపోతున్నా వాటిని పట్టించుకోవడం లేదని , దీనివల్ల తమ గ్రామాలకు వెళ్లేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న సీ పీ ఎం జిల్లా నాయకుడు ముల్కలపల్లి రాములు మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ స్వేచ్ఛగా జరిగేలా చూడాలన్నారు. పరిశ్రమల ఏర్పాటు కు తాము వ్యతిరేకం కాదని, కానీ పరిశ్రమల ఏర్పాటు తరువాత స్థానికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. గ్రానైట్ పరిశ్రమ విస్తరణ తరువాత స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ విస్తరణ తరువాత స్థానికులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామని ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమం సందర్భంగా పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం గమనార్హం....





NINADAM CINEMA

# సందేశ సినిమాల్లో నారాయణమూర్తిదే పైచేయి

**నటుడు బ్రహ్మానందం కితాబు**



ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'యూనివర్సిటీ పేపర్ లీక్'. ఇది ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో టీమ్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి బ్రహ్మ నందం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్.నారాయణ మూర్తితో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈరోజు మన దేశ విద్యా వ్యవస్థ మారిపోయింది. అది ఎలా ఉంది అనే అంశంపై తమ్ముడు నారా యణమూర్తి రూపొందించిన గొప్ప చిత్రమిది. నాకు ఆయన 40 సంవత్స రాలుగా తెలుసు. నిరంతరం ప్రజల గురించే ఆలోచిస్తారు. ఈ సినిమా కూడా పేద ప్రజల కోసమే తీశారని అన్నారు. నారాయణమూర్తి ఎన్నో త్యాగా లు చేశారు. ఆయన జీవితం మీకు అంకితం. చివరిశ్వాస వరకూ మీకోసం కష్టపడుతూనే ఉండాలని కోరుకుంటున్నాను. ఇది ఎంతో అందమైన సినిమా. ఇందులో నిజాలుంటాయి.. బూతులు ఉండవు, జీవితపు లోతులుంటాయి. 'పెద్ద వాళ్లకు కావాలంటే నాలో అమ్మడానికి చాలా ఉన్నాయి.. కిడ్నీ కూడా ఉంది' అంటూ సాగే కొన్ని డైలాగులు వింటే హృదయం కదిలిపోయింది. ఈ సినిమాను అందరూ చూడాలి. అర్థం చేసుకోవాలి. సమాజం బరువు మోసే వ్యక్తి నారాయణమూర్తి. ఆయన ఒక శక్తి అన్నారు. నారాయణమూర్తి చేసినన్ని మంచి పనులు నేను చేయలేదు. చేస్తానో, లేదో కూడా తెలియదు. నాకు తెలిసినప్పటినుంచి ఆయన ఒకేలా ఉన్నారు. అవే చెప్పులు.. అదే ప్యాంటు-షర్ట్.. అదే ఆటో. ఒక్క సినిమా హిట్ అయితే ఈ రోజుల్లో మనం ఎలా ప్రవర్తిస్తున్నామో అందరికీ తెలుసు. 40 సంవత్సరాల కెరీర్‌లో ఎంతోమంది ఎన్నో ప్రలోభాలు పెట్టినా వాటికి తలొంచలేదు. నాకు వెంకటేశ్వరస్వామి అంటే ఇష్టం.. నారాయణమూర్తి అంటే ఇష్టం' అని అన్నారు. ఇక సినిమాను ఉద్దేశిస్తూ.. ఈ దేశాన్ని మళ్లీ బడిలో వేయాలి అని బ్రహ్మానందం చెప్పారు. నారాయణమూర్తి మాట్లాడుతూ.. 'తెలుగు చిత్ర పరిశ్రమలో బ్రహ్మానందం మహానటుడు, మహా జ్ఞాని. అన్నిటికీ మించి మాస్టారు. అందుకే ఈ సినిమాను ఆయనకు చూపించాను. ఆయన వెంటనే నా విజ్ఞప్తిని మన్నించి 'యూనివర్సిటీ'ని చూశారు. నన్ను ఆశీర్వదించారు. ఆయన స్పీచ్ వింటుంటే నాకు ఆనందబాష్పాలు ఆగలేదు' అంటూ భావోద్వేగానికి గురయ్యారు.

# థగ్ లైఫ్ ఫలితం.. నాన్నను దెబ్బతీయదు

అగ్ర హీరోల సినిమాల్లో నటిస్తూ శ్రుతిహాసన్ హిట్‌లను సొంతం చేసుకుంటున్నారు. తాజాగా 'కూలీ' సినిమాతో ప్రేక్షకులను పలకరించి ఆకట్టుకున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈసందర్భంగా హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రుతి తన తండ్రి కమల్‌హాసన్ గురించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రభావం తనపై ఎంతో ఉందన్నారు. నేను కమల్ హాసన్ కుమార్తెగా పరిచయమయ్యాను. కాబట్టి నాపై ఆయన ప్రభావం చాలా ఉంటుంది. నా నటనను ఆయన యాక్టింగ్‌తో పోలుస్తుంటారు. కానీ దానివల్ల నేనెప్పుడూ ఇబ్బంది పడలేదు. ఆయన ఎప్పుడూ నావెంట ఉండడం నా అదృష్టంగా భావిస్తాను. ఇండస్ట్రీలోని ఎంతోమందిలో ఆయన స్ఫూర్తి నింపారు. నాన్న నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చు. ఎంత ఎదిగినా ఒదిగిఉండాలని ఆయన దగ్గర నుంచే నేర్చుకున్నాను' అని తెలిపారు. ఇక కమల్ హాసన్ నటించిన 'థగ్‌లైఫ్' మిశ్రమ ఫలితాలను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. దీనిపై శ్రుతిహాసన్ మాట్లాడుతూ.. బాక్సాఫీస్ నంబర్లు కమల్‌హాసన్‌ను ప్రభావితం చేయలేవని తెలిపారు. 'పదేళ్ల క్రితం ఇండస్ట్రీలో ఈ నంబర్ల ప్రస్తావన ఉండేది కాదు. మా నాన్న తన సొంత డబ్బు పెట్టి సినిమా తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆయనది నంబర్ల గురించి ఆలో చించే మనస్తత్వం కాదు. వాటి గురించి పట్టించు కోకుండా తన పని తాను చేసుకుంటారు' అని శ్రుతి హాసన్ వివరించారు.




# థామా హారర్ మూవీలో రష్మిక




స్త్రీ' 'భేదియా', 'ముంజ్యా' లాంటి హారర్ కామెడీ చిత్రాలను తెరకెక్కించిన బాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ మాడ్‌డాక్ ఫిలిమ్స్ మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ హారర్ యూనివర్స్‌లో రాబోతున్న తాజా చిత్రం 'థామా'. ఈ సినిమాకు ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తుండగా.. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా ప్రధానా పాత్రల్లో నటిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా రాబోతున్నట్లు- తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో రష్మిక తడకా పాత్రలో కనిపించబోతుండగా.. ఆయుష్మాన్ ఖురానా అలోక్‌గా, నవాజుద్దీన్ సిద్ధిఖీ యక్షసాన్‌గా, పరేశ్ రావల్ రామ్ బజాజ్ గోయెల్‌గా కనిపించబోతున్నారు.

# ఎఐ ఆధారిత హనుమాన్ మూవీ

**భారీ ఎత్తున నిర్మించేందుకు సన్నాహాలు**




ఇప్పుడంతా పురాణాల కాలం నడుస్తోంది. పురాణాల ఆధారంగా చిత్రాలకు ఆదరణ పెరుగుతోంది. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫీ షియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం బాగా పెరుగుతోంది. -టెక్నాలజీ రంగం నుంచి హెల్త్, ఎడ్యుకేషన్, బిజినెస్, ఎంటర్ టెయిన్‌మెంట్ తో పాటు-.. ముఖ్యంగా సినిమా పరిశ్రమలో ఏఐకి డిమాండ్ రోజు రోజుకు పెరుగుతోంది. కథలు రాయడం నుంచి విజువల్ ఎఫెక్ట్స్, యానిమేషన్ సన్నివేశాల వరకు ఏఐ ద్వారా సులభతరం అవుతుంది. ఇప్పటికే కొన్ని షార్ట్ ఫిల్మ్స్, యాని మేటెడ్ క్లిప్స్ మాత్రమే ప్రేక్షకుల ముం దుకు రాగా, ఇప్పుడు బాలీవుడ్ నుంచి ఒక భారీ పూర్తి స్థాయి ఏఐ సినిమా రాబోతోందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం 'చిరంజీవి హనుమాన్'. పురాణాల్లో అత్యంత శక్తివంతమైన దేవుడిగా, భక్తుడిగా పేరుగాంచిన హనుమంతుని శౌర్యం, భక్తి, అద్భుత గాథను ఏఐ ఆధారిత యానిమేషన్ శైలిలో చూపించబోతున్నారు. హనుమంతుని ధైర్యం, భక్తి, సాహసాలను ఇప్పటివరకు స్క్రీన్‌పై చూడని విధంగా చూపించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ని ప్రారంభించారట.

# కాంతారా నుంచి కులశేఖర పాత్ర పరిచయం




కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజాచిత్రం 'కాంతార చాప్టర్ -1బ్లాక్ బస్టర్ మూవీ'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఇప్పటికే కథానాయిక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేసింది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కులశేఖర పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టర్ చూస్తుంటే గుల్షన్ ఇందులో విలన్‌గా కనిపించబోతున్నట్లు- తెలుస్తుంది. ఒబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు- తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో విడుదల చేయనున్నారు.

## దురుంధర్ మూవీ షూట్‌లో
# ఫుడ్ పాయిజనింగ్




బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న ధురంధర్ మూవీ సెట్స్‌లో అపశృతి చోటుచేసుకుంది. కలుషిత ఆహారం తిని దాదాపు 120 మందికి పైగా సినీ కార్మికులు అస్వస్థత గురయ్యారు. దీంతో వీరిని ఆసుపత్రికి తరలించగా.. కార్మికులందరి ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు- అధికారులు చెప్పారు. ధురంధర్ మూవీ షూటింగ్ కోసం వీరందరూ లేహ్‌కి వచ్చినట్లు తెలుస్తుంది. ఇక ఈ ఘటన జరిగిన ప్రదేశం నుంచి ఆహార శ్యాంపిళ్లను విశ్లేషణ కోసం సేకరించారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు- ఆస్పత్రి డాక్టర్లు చెబుతున్నారు. రణ్‌వీర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ధురంధర్'. ఈ సినిమాకు నేషనల్ అవార్డు విన్నర్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. 'ఉరి: ది సర్జికల్ ÷-టస్ట్రైక్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్న రెండవ చిత్రం ఇది. ఈ చిత్రం 2025 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుండగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.

# కమల్, రజనీలతో లోకేశ్ మల్టీస్టారర్ మూవీ



కూలీ సినిమాతో సూపర్ హిట్‌ని అందుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- తెలుస్తుంది. ఇప్పటికే నటుడు కార్తీతో ఖైదీ 2 సినిమాను లైన్‌లో పెట్టిన లోకేష్.. ఈ సినిమా కంటే ముందే మరో బిగ్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించబోతున్నాడని సమాచారం. సూపర్ స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్‌లతో కలిసి కలిసి లోకేష్ ఒక భారీ మల్టీస్టారర్ చేయబోతున్నట్లు- కోలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇద్దరు వయసు మళ్లిన గ్యాంగ్‌స్టర్ల కథ అని తెలుస్తుంది. ఇద్దరు లెజెండరీ నటుల ఇమేజ్‌కు తగ్గట్టుగా లోకేష్ కనగరాజ్ ఈ కథను సిద్ధం చేశాడని.. ఈ కథకు ఇద్దరు హీరోలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక ఈ చిత్రాన్ని కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థ అయిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మించనుందని సమాచారం. దీనికి సంబంధించి త్వరలోనే ప్రకటన రాబోతుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787